RNI.No.TELTEL/2000/00272
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 || సంచిక :142 || హైదరాబాద్ || సోమవారం, జూన్ 30, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# ఘనంగా కొనసాగుతున్న గోల్కొండ బోనాల జాతర

హైదరాబాద్ :
తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల సందడి మొదలైంది. చారిత్రాత్మక గోల్కొండ కోటలో బోనాల సమర్పణ ప్రారంభమయ్యాయి. దీంతో ఆదివారం తెల్లవారుజామునుంచే భక్తులు గోల్కొండకు చేరుకుని ముక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ సందర్భంగా గోల్కొండ కోట పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. గోల్కొండ బోనాల జాతర ఘనంగా కొనసాగుతోంది. రెండో పూజ ఆదివారం కావడంతో గోల్కొండ కోటకు భక్తుల తాకిడి పెరిగింది. దీంతో గోల్కొండ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి.

భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు..

సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పోతురాజుల విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో గోల్కొండలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఈ నెల 26వ తేదీ గురువారం నుంచి ఆషాడ మాస బోనాల ఉత్సవాలు మొదలయ్యాయి. గోల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి తొలిబోనం సమర్పించడంతో బోనాల జాతర మొదలైంది. ప్రతి గురు, ఆదివారాల్లో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించనున్నారు. అమ్మవార్లకు 9 పూజలతో గోల్కొండ బోనాలు జరుగుతాయి. గోల్కొండ కోటలో నెలరోజుల పాటు బోనాల ఉత్సవాలు జరగనున్నాయి. గోల్కొండ కోటాలో మొదలైన బోనాలు జులై 24న తిరిగి గోల్కొండ కోటలో వేడుకలు ముగియనున్నాయి.

లష్కర్ బోనాల జాతరకు అంకురార్పణ..

కాగా తెలంగాణ ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే లష్కర్ బోనాల జాతరకు ఆదివారం అంకురార్పణ జరగనుంది. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ



బోనాల జాతరలో తొలి ఘట్టమైన అమ్మవారి ఘటం ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి, ఆలయ ఫ్యామిలీ ట్రస్టు చైర్మన్ సురిటి రామేశ్వర్, కామేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారి ఆభరణాలను అప్పగించడం ద్వారా ఘటం ఎదుర్కోలు ప్రారంభమవుతుందన్నారు. వచ్చే నెల 13వ తేదీన బోనాలు జరుగుతాయని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, పూజలు చేస్తారని వారు తెలిపారు. 14న ఉదయం 8.30 గంటలకు రంగం (భవిష్యవాణి) కార్యక్రమం జరుగుతుందని వివరించారు..

# జులై 4న రాష్ట్రానికి ఖర్గే రాక



హైదరాబాద్ : కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన వివిధ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వచ్చే నెల 4వ తేదీన హైదరాబాద్‌కు రానున్నారు. ఉదయం 11 గంటలకు పిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ (పిఏసి) సమావేశంలో ఖర్గే పాల్గొంటారు. అనంతరం పార్టీ రాష్ట్ర కమిటీతో సమావేశమవుతారు. సాయంత్రం ఎల్‌బి స్టేడియంలో పార్టీ గ్రామ స్థాయి నాయకుల సమ్మేళనంలో ప్రసంగిస్తారు. ఈ సమావేశాల్లో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జీ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి,
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్పోరేషన్ల చైర్మన్లు తదితర నాయకులు పాల్గొంటారు.

# హెచ్-1బీకి ప్రత్యామ్నాయం ఓ-1!

- అసాధారణ ప్రతిభావంతులకు జారీ చేస్తున్న అమెరికా సర్కార్
- లాటరీ లేని హెచ్-1బీ వీసాగా గుర్తింపుతో పెరిగిన ఆదరణ
- ఈ వీసా లభించిన వారిలో 3వ స్థానంలో భారతీయులు




న్యూఢిల్లీ జూన్ 29 : అమెరికా ప్రేమికులకు హెచ్-1బీ వీసాకు నమ్మకమైన ప్రత్యామ్నాయంగా ఓ-1 వీసా మారింది. ఎస్‌టీఈఎం, వ్యాపారం, కళలు, క్రీడలు వంటి రంగాల్లో అసాధారణ ప్రతిభావంతుల కోసం ఈ వీసాను అమెరికన్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది లాటరీ లేని హెచ్-1బీ వీసాగా పేరు పొందింది. దీనిపై భారతీయులు ఆసక్తి చూపిస్తున్నారు. టాప్ కంపెనీలు కూడా ఈ వీసా ద్వారా నిపుణులను ఉద్యోగులుగా నియమించుకొనేందుకు ముందుకొస్తున్నాయి.

ఈ ఓ-1 వీసా? అంటే ఏమిటి

దీనిని ఇమిగ్రేషన్ చట్టం, 1990 ప్రకారం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. గొప్ప పురస్కారాలు, స్కాలర్లీ పబ్లికేషన్స్, తమ రంగంలో ఒరిజినల్ కంట్రిబ్యూషన్స్ వంటి ఎనిమిది కఠినమైన ప్రమాణాలను నిర్దేశించింది. అభ్యర్థి వీటిలో కనీసం మూడింటిని సాధించి ఉండాలి. అయితే, చెప్పుకోదగ్గ ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవి ఏమిటంటే, వార్షిక లాటరీ కాని, పరిమితులు కాని లేవు. 93 శాతం అప్రూవల్ రేటు ఉంది. మూడేళ్ల వరకు చెల్లుబాటు ఉంది, గడువును పొడిగించుకునే అవకాశాలు అపరిమితం. అనిశ్చితిని అధిగమించొచ్చుహెచ్-1బీ వీసాకు విపరీతమైన తనిఖీలు, పరీక్షలు ఎదురవుతున్నాయి. అప్రూవల్ రేటు 37 శాతమే. అదే ఓ-1 వీసా ద్వారా అయితే అత్యధిక నైపుణ్యంగల ప్రతిభావంతులు వ్యవస్థాగత అనిశ్చితిని అధిగమించొచ్చు. అందుకే ఇది ఆకర్షణీయంగా మారింది. అమెరికన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ డేటా ప్రకారం.. 2020 ఆర్థిక సంవత్సరంలో 8,838 ఓ-1ఏ వీసాలు జారీ కాగా, 2023 ఆర్థిక సంవత్సరంలో 18,994 జారీ అయ్యాయి. వీటిని పొందినవారిలో బ్రిటన్, బ్రెజిల్ తర్వాతి స్థానంలో భారతీయులు ఉన్నారు. భారతీయులకు 1,418 ఓ-1ఏ వీసాలు వచ్చాయి. 2020 ఆర్థిక సంవత్సరంలో 487 ఓ-1ఏ వీసాలు భారతీయులకు లభించాయి, అంటే, 191 శాతం పెరుగుదల నమోదైంది. ఎస్‌టీఈఎం గ్రాడ్యుయేట్లు, ఏఐ రీసెర్చర్స్, ఎంటర్‌ప్రెన్యూవర్స్, కళాకారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకున్నారు.

టాప్ స్పాన్సర్స్‌లో టెస్లా, గూగుల్

ఓ-1 ట్యాలెంట్‌ను చురుగ్గా స్పాన్సర్ చేస్తున్న ప్రధాన అమెరికన్ సంస్థల్లో గూగుల్, టెస్లా, మెక్‌కిన్సే వంటివి ఉన్నాయి. అదేవిధంగా హార్వర్డ్, యేల్ వంటి విశ్వవిద్యాలయాలు భారతీయ ఫ్యాకల్టీని ఈ వీసాల ద్వారా నియమించుకుంటున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) బూమ్ వల్ల ఈ వీసాలకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఓ-1 వీసా దరఖాస్తుదారులు తమ పరిశోధనను ప్రచురించాలని, సమావేశాల్లో ప్రసంగించాలని, లేదా, పేటెంట్లను దాఖలు చేయాలని, ఇలా చేయడం వల్ల దరఖాస్తులకు ఆమోదం లభించే అవకాశాలు పెరుగుతాయని కంపెనీలు సలహా ఇస్తున్నాయి.

ఉదాహరణకు, 'ది క్యూరియస్ మావరిక్' అనే విద్యా సంస్థను స్థాపించిన సౌందర్య బాలసుబ్రమణి (28)కి ఓ-1ఏ వీసా వచ్చింది. దీనిని బట్టి సంప్రదాయ ఉపాధికి భిన్నంగా ఈ వీసా అందుబాటులో ఉన్నదనే విషయం తేటతెల్లమవుతున్నది.

సవాళ్లు, వ్యూహాలు

హెచ్-1బీ ఫీజు కన్నా 10 రెట్లు ఎక్కువగా అంటే 10,000 డాలర్ల నుంచి 30,000 డాలర్ల వరకు ఓ-1 వీసా పొందడానికి ఖర్చవుతుంది. అయినప్పటికీ ఈ వీసా కోసం అత్యధికంగా పెట్టుబడి పెడుతున్నారు. వీటికి పెరుగుతున్న డిమాండ్ వల్ల తమ క్లయింట్ రోస్టర్స్ 60 నుంచి 300కు పెరిగినట్లు జినీ గ్రీన్ కార్డ్ వంటి ఇమిగ్రేషన్ ఫర్మ్‌లు చెప్తున్నాయి. ముఖ్యంగా, హెచ్-1బీ లాటరీలో తిరస్కరణకు గురైన భారతీయులు ఓ-1 కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపాయి. ఓ-1ఏ వీసాలు ఏటా 10 శాతం చొప్పున పెరుగుతున్నాయి. కనీస జీతం, ఫార్మల్ డిగ్రీ వంటివేవీ అవసరం లేకపోవడం, అంతర్జాతీయ పురస్కారాలు లేదా మీడియా కవరేజ్ వంటివాటిని సాక్ష్యాలుగా అంగీకరించడం, అతి తక్కువగా 10 రోజుల్లోనే పిటిషన్లను ప్రాసెస్ చేయడం వంటి ఆకర్షణలు ఉత్తమ భారతీయ ప్రొఫెషనల్స్‌కు, అదేవిధంగా, కంపెనీలకు ఓ-1 వీసా ప్రయోజనకరంగా మారింది.

# కాంగ్రెస్ పార్టీ నుంచి రావి శ్రీనివాస్ 6 ఏళ్ల పాటు సస్పెన్షన్

అసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి రావి శ్రీనివాస్ గారిని కాంగ్రెస్ పార్టీ నుంచి ఆరేళ్ళ పాటు సస్పెన్షన్ చేసిన టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ..టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ఎంపీ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీ ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకుంది.కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ గారు రావి శ్రీనివాస్ చేసిన కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలపై ఇచ్చిన ఫిర్యాదు ను కమిటీ పరిశీలించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది...

# ఒడిశాలో పూరీ జగన్నాథ రథయాత్రలోఅపశ్రుతి

**గుండిచా ఆలయం వద్ద జరిగిన తోపులాటలో ముగ్గురు భక్తులు మృతి**

పూరీ జూన్ 29 : ఒడిశాలో పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకున్నది. గుండిచా ఆలయం వద్ద జరిగిన తోపులాటలో ముగ్గురు భక్తులు మృతి చెందారు. మరో 50 మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. జగన్నాథుడు, అతని తోబుట్టువులు బలభ్రుడు, సుభద్రా దేవితో కూడిన రథాలు ప్రధాన ఆలయానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుండీచా ఆలయానికి చేరుకున్నాయి. రథాలను లాగేందుకు, జగన్నాథుడిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 4.30 గంటల సమయంలో ఒక్కసారిగా తొక్కిసలాట చోటుచేసుకున్నది. దీంతో ముగ్గురు భక్తులు అక్కడికక్కడే మృతి చెందాచరు. వారిలో ప్రభాతి దాస్, బసంతి సాహూ అనే ఇద్దరు మహిళలు ఉండగా, ప్రేమ్‌కాంత్ మొహంతి అనే 70 ఏండ్ల వృద్ధుడు ఉన్నారు. వీరంతా ఒడిశాలోని ఖుర్దా జిల్లాకు చెందినవారని, పూరి రథయాత్రను తిలకించేందుకు వచ్చారని పోలీసులు తెలిపారు. గాయపడినవారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. కాగా, భక్తుల రద్దీకి తగిన విధంగా పోలీసులు ఏర్పాట్లు చేయలేదని స్థానిక మీడియా వెల్లడించింది.




# సంపాదకీయం

## తెలుగు భాషకు వెలుగు దివ్వె

ఆయన తెలుగు సాహిత్యంలో బహుముఖీన ప్రతిభా సంపన్నులు, వివిధ సాహితీ ప్రక్రియల్లో అందెవేసిన చేయి. ఆయన ఉత్తమ తెలుగు ఆచార్యులు, పరిశోధకులు, పర్యవేక్షకులు, పరిపాలనదక్షులు, నిఘంటుకారులు. సప్రమాణంగా, సాధికారికంగా, సోదాహరణంగా, నిర్దిష్టంగా, నిర్దుష్టంగా రచించడం ఆయన సొంతం, ప్రత్యేకత కూడా. ఆంధ్ర యూనివర్శిటీ, నాగార్జున విశ్వవిద్యాలయాల్లో తెలుగు ఆచార్యులుగానేకాక వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. అంతేకాక హైదరాబాదులో ఆవిర్భవించిన తెలుగు విజ్ఞాన పీఠం డైరెక్టరు (1985)గా, తెలుగు విశ్వవిద్యాలయం మొట్టమొదటి ఉపాధ్యక్షులు (1986–88)గా విశ్వవిద్యాలయానికి దిశానిర్దేశం చేశారు. ఆయనే పుట్టపర్తి సాయిబాబాచే తెలుగు పండితుడు అని ప్రశంసలు అందుకున్న ఆచార్య తూమాటి దొణప్ప.ఆచార్య దొణప్ప తెలుగు సాహితీ విజ్ఞాన గని. ఆయన బహుభాషా పండితులు– తెలుగు, ఇంగ్లీషు, కన్నడం, సంస్కృతం భాషల్లో నిష్ణాతులు. ఆయన కలంనుండి తెలుగు, ఇంగ్లీషు భాషల్లో రచనా స్రవంతి జాలువారింది. ఆయన సాహితీ ప్రస్థానం తరగతి గదిలోనూ, పత్రికా రంగంలోనూ, ఆకాశవాణి ప్రసంగాలుగానూ ముప్పేటలుగా సాగింది. ఆయన గ్రంథిక భాషావాది, ఆచరణశీలి కూడా. ఆయన రచనల్లో అరసున్న (c), బండిర అదే శకట రేఫం సాక్షాత్కరిస్తాయి. రచనా ప్రవాహంలో సాగిపోతాయి. అంతేకాక నామవాచకాలు, క్రియారూపాలు కూడా గ్రాంథికాన్నే తలపిస్తాయి. పరిశోధన కూడా కవితాత్మకంగా సాగిపోతుంది. ఎడనెడ వాక్యం ప్రాసాత్మకంగా కూడా సాగిపోతుంది. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన సాహితీ వేత్తలు ప్రతితరంలోనూ శతాధికంగానే ఉన్నారు. ఆయన శత జయంతి వేడుకలు జరిపి, ఆయన సేవలను స్మరించి, నివాళులు అర్పిస్తోంది తెలుగు సాహితీ జగత్తు. అందుకు మనమందరం సంతోషించాలి, గర్వించాలి. ఈ నేపథ్యంలోనే ఆచార్య తూమాటి దొణప్ప శత జయంతి వేడుకల ప్రారంభానికి హైదరాబాదు వేదిక అవుతోంది. ఆచార్య దొణప్ప శిష్యులు, ఆయన సహోద్యోగులు, ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో ఆచార్య తూమాటి దొణప్ప శత జయంతి కమిటి ఏర్పాటయింది. ఆయన శత జయంతి ఉత్సవాలు 'శత జయంతి కమిటి', తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్త సహకారంతో జులై ఒకటిన ప్రారంభమవుతాయి. ఆనాడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం (నాంపల్లి, హైదరాబాదు)లో సభ జరుగుతోంది. ఆచార్య తూమాటి దొణప్ప వ్యాస భారతి అనే సంపుటాన్ని ఆవిష్కరించడమవుతుంది. అందులో ఆయన రచించిన వ్యాసాలు 11 ఉన్నాయి. ఇందులో ఆయన అముద్రిత రచనలు చోటుచేసుకున్నాయి. ఈ విధంగా దొణప్పను స్మరించి, అక్షర నివాళులు అర్పించడమవుతుంది. ఆచార్య తూమాటి దొణప్ప శత జయంతి వేడుకులు సంవత్సరం పొడుగునా (జులై 2025 నుండి జులై 2026 వరకు) జరపాలని కమిటీ నిశ్చయించింది. అంటే 2025 జులై 1నాడు ప్రారంభించి, వచ్చే సంవత్సరం 2026 జులై 1 వరకు జరుగుతాయి. ఈ సంవత్సరమంతా ఆయనను గుర్తు చేసుకుంటూ, దేశంలోని విశ్వవిద్యాలయాల్లోని తెలుగు శాఖల్లో ఆయనపై సదస్సులు నిర్వహించడమవుతుంది. ఇప్పటికే సుమారు 11 విశ్వవిద్యాలయాలు ముందుకు వచ్చాయి. దొణప్ప సప్రమాణంగా, సాధికారికంగా, సోదాహరణంగా 8 పరిశోధన గ్రంథాలను ప్రచురించారు. అవి– 1. ఆంధ్ర సంస్థానములు–సాహిత్య పోషణము (1989), ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి పొందిన గ్రంథం, 2. భాషా చారిత్రక వ్యాసావళి, 3. తెలుగులో కొత్త వెలుగులు (1972), 4. జానపద కళాసంపద, 5. తెలుగు హరికథా సర్వస్వం, 6. తెలుగు వైకృత పదనిరూపణము, 7. ఆకాశ భారతి, 8. బాలల శబ్దరత్నాకరం. అంతేకాక 1. తెలుగు వ్యుత్పత్తి పదకోశం, 2. త్రివేణి, 3. మాండలిక వృత్తిపదకోశం, 4. అన్వేషణ పత్రిక (నాగార్జున విశ్వవిద్యాలయం), 5. మొదలైన గ్రంథాలకు సంపాదకులుగా వ్యవహరించారు. అయితే తెలుగు సాహితీ లోకానికి అందని సుమారు మూడు వేల పుటల లిఖితప్రతులు, టైపుప్రతులు ఉన్నాయని ఆయన కుమారుడు సుధాకర్ తెలిపారు. వాటిని సాకల్యంగా పరిశీలించి, పాఠక లోకానికి అందించాలనే దృఢ సంకల్పంతో ఉంది కమిటీ.ప్రస్తుతానికి ఆచార్య తూమాటి దొణప్ప– వ్యాసభారతి అనే సంపుటం వెలుగు చూస్తోంది. ఇంకా కొన్ని గ్రంథాలు ప్రచురణకు రూపు దిద్దుకుంటున్నాయి, ముస్తాబు అవుతున్నాయి. 'పూవు పుట్టగనే పరిమళిస్తుంది' అనే సూక్తి ఆయనకు అక్షరాలా వర్తిస్తుంది. ఆయన బాల్యం చదువు సంధ్యలతోపాటు ఆశు కవిత్వ గానం, నాటకాల్లో నటించడం, కథలు రాసి ప్రచురించడం అనే త్రివేణిలా భాసించింది. ఆయన జీవితం ప్రధానంగా రాకట్ల, వజ్రకరూరు, ఉరవకొండ, అనంతపురం, విశాఖపట్నం, పుణె, గుంటూరు, హైదరాబాదు అనే ఎనిమిది ప్రాంతాల్లో వెల్లివిరిసింది. తూమాటి దొణప్పను బాల్యంలో దొణ తిమ్మారాయ చౌదరి అని పిలిచారు. ఆ తరువాత తూమాటి దొణప్పగా స్థిరపడింది. అనంతపురం జిల్లా, రాకట్ల గ్రామంలో జులై 1, 1926లో జన్మించారు. తూమాటి సంజీవప్ప, తిమ్మక్క దంపతుల పది మంది సంతానంలో దొణప్ప ఎనిమిదో సంతానం. బాల్యంలోనే తాత గారైన తూమాటి భీమప్ప దగ్గర సంస్కృతం అభ్యసించారు. విద్యార్థి దశలోనే ఆశుకవిత్వం చెప్పారు. నాటకాల్లో నటించారు. సృజనాత్మక రచనలు వెలువరించారు. ఆయన రాకట్లలో ప్రాథమిక విద్య (1931 –38), వజ్రకరూరులో మాధ్యమిక విద్య (1939– 42) అభ్యసించారు, విద్యార్థిగా నాటకాల్లో పాత్రలు ధరించి, బహుమతులు కూడా స్వీకరించారు. ఉరవకొండలో మాధ్యమికోన్నత పాఠశాల విద్య (1943–48) ను గడించారు. 1946లో ఎస్.ఎస్.ఎల్.సి. ఉత్తీర్ణుడయ్యారు. ఎనిమిదవ తరగతిలో ఉండగానే కథలు రాసి పత్రికలలో ప్రచురించారు, అంతేకాక ఆశుకవిత్వం చెప్పడం ప్రారంభించారు. అనంతపురంలో దత్తమండల కళాశాలలో ఇంటర్మీడియెట్ (1946– 48) విద్యనభ్యసించారు. ఆ పిమ్మట విశాఖపట్నంలో 1949 , 1952 మధ్యలో బి.ఎ. ఆనర్స్, 1953లో ఎం.ఎ. ఆనర్సులో బంగారు పతకం పొందారు. అదే విశ్వవిద్యాలయంలో పరిశోధన చేసి, తెలుగులో వైకృత పదాలు అనే అంశంపై సిద్ధాంత గ్రంథం సమర్పించి, 1966లో పిహెచ్.డి. పట్టా పొందారు. దొణప్ప ఆంధ్ర యూనివర్శిటీ తెలుగు శాఖలో ఉపన్యాసకులుగా 1958లో చేరారు. అంతేకాక తెలుగు వ్యుత్పత్తి పదకోశంలో 1970 నుండి 76 వరకు పని చేశారు. ఆ పిమ్మట ఆయన గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయానికి మారారు.

అక్కడ తెలుగు శాఖాధిపతిగా, కళాశాల ప్రిన్సిపాల్ (1983– 85)గా, ఆ యూనివర్సిటీ రిజిస్ట్రారుగా పదవులు నిర్వహించారు. ఆ తర్వాత ఆయన ఉద్యోగ ప్రస్థానం హైదరాబాదుకు మారింది. అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 1985లో స్థాపించిన తెలుగు విజ్ఞాన పీఠానికి ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. ఆ పిమ్మట 1986 జనవరి 8వ తేదీన తెలుగు విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడిగా చేశారు. విశ్వవిద్యాలయ దిశానిర్దేశానికి కృషిచేశారు. ఆ తరువాత అధికార భాషా సంఘ అధ్యక్షులుగా పనిచేశారు. దొణప్పకు 1953 ఆగస్టు 29వ తేదీన గోవిందమ్మతో వివాహం జరిగింది. ఈ దంపతులకు ముగ్గురు సంతానం. సుధాకర్ అనే కుమారుడు, అనురాధ, సునీత అనే కుమార్తెలు. ఆచార్య దొణప్ప 6 సెప్టెంబరు 1996 తేదీన పరమపదించారు. తూమాటి మృదుస్వభావి, శాంతచిత్తులు, అయితే చాలా గంభీరంగా కనిపిస్తారు. ఆయన గంభీరంగా పాఠం చెప్పినా కానీ మధ్యలో సున్నితంగా చెణుకులు, విసుర్లు విసురుతుంటారు. ఆయన వద్ద చదివిన శిష్యులు ప్రశిష్యులు సమున్నత పదవులను కూడా అధిరోహించారు.

# గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా దాదాభాయి నౌరోజీ



దాదాభాయి నౌరోజీ కాంగ్రెస్ పార్టీకి వాస్తవానికి ప్రాతః స్మరణీయులు. ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఆయన ఒకరు. మూడు పర్యాయాలు జాతీయ కాంగ్రెస్ వార్షిక సభలకు అధ్యక్షత వహించిన నాయకులు. నౌరోజీ జీవిత చరిత్ర 19 వ శతాబ్దంలో భారతీయ జాతీయవాదుల పోరాటాలను స్పష్టంగా తెలుపు తుంది. భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించక ముందు నుంచే స్వాతంత్ర్యం కోసం గళమెత్తారు. నౌరోజీ, ఎ. ఓ. హ్యూమ్, దిన్షా ఎదుల్జీ వాచాతో కలిసి భారత జాతీయ కాంగ్రెస్ ను స్థాపించారు. 1892 నుండి 1895 వరకు ఇంగ్లాండ్ చట్టసభ అయిన యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్ లో కొనసాగారు. ఆయన ఆ పదవి పొందిన మొదటి ఆసియా వ్యక్తి. దాదాభాయ్ నౌరోజీ (సెప్టెంబర్ 4, 1825 జూన్ 30, 1917) పార్సీ మతానికి చెందిన విద్యావేత్త, మేధావి, పత్తి వ్యాపారి, తొలితరం రాజకీయ, సామాజిక నాయకులు, బ్రిటీష్ చట్టసభ సభ్యుడైన తొలి ఆసియా ఖండ వాసి అయిన దాదాభాయ్ నౌరోజీ 1825 సెప్టెంబరు 4 న, బొంబాయిలో నవసారిలో ఒక పార్శీ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి పలన్ జీదోరోజి జొరాష్ట్రియన్ మత పురోహి తులు. బరోడా మహారాజు మూడవ శాయాజీరావు గైక్వాడ్ సహాయంతో కళాశాల ఎలిఫెన్‌స్టోన్ ఇనిస్టిట్యూట్‌లో చదివారు. తరువాత అక్కడే ఆచార్య పదవిని పొందారు. మహిళలకు విద్యను ప్రోత్స హించ డానికి జరిగిన ప్రత్యేక తరగతులలో ఆయన బోధిం చారు. తన జొరాస్ట్రియన్ మతంలో సంస్కరణల కోసం ఆయన పాటు పడ్డారు. నౌరోజీ ఆలోచనలు, ఆర్థికశాస్త్రంపై ఆధారపడినవి.కామా & కో' అనే కంపెనీలో భాగస్వామి కావడానికి 1855 సంవత్సరంలో ఆయన లండన్ వెళ్లారు. ఆ కంపెనీ లివర్‌పూల్ లో బ్రిటన్‌లో స్థాపించబడిన మొదటి భారతీయ కంపెనీగా అవతరించింది. భారత స్థితి గతులను ఆంగ్లేయులకు విడమరిచి చెప్పారు. నౌరోజీ ఇంగ్లాండ్‌లో లిబరల్ పార్టీలో చేరారు. మూడేళ్లలో దాదా భాయ్ రాజీనామా చేసి, తన సొంత వ్యాపార సంస్థ 'దాదాభాయ్ నౌరోజీ %డ% కో.' ప్రాంభించారు. ఇంగ్లండ్‌లో భారతీయుడు స్థాపించిన తొలి వాణిజ్య సంస్థ అదే. 1865 నుండి 1866 వరకు, లండన్ విశ్వ విద్యాలయ కళాశాలలో గుజరాతీ భాషా ఉపాధ్యా యులుగా కూడా పనిచేశారు. 1865 లోనే, భారతీయ రాజకీయ, సామాజిక మరియు సాహిత్య సమస్యలు మరియు విషయాలను చర్చించి, ఇంగ్లాండ్ ఓటర్లకు అనుకూ లంగా మార్చడం ఉద్దేశ్యంతో దాదాభాయ్ నౌరోజీ 'లండన్ ఇండియన్ సొసైటీ'ని స్థాపించారు. ఆయన 'ఈస్ట్ ఇండియా అసోసియేషన్' ఏర్పాటులో కీలక పాత్ర పోషిం చారు. అది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ యొక్క ప్రధాన సంస్థ, స్థాపన ప్రధాన ఉద్దేశం బ్రిటిష్ వారి ముందు భారతీయుల శక్తిని బలోపేతం చేయడం. 1874 లో బరోడా ఇన్స్టిట్యూట్ యొక్క మున్షి పోస్ట్ బాధ్యతను స్వీకరిం చారు. 1875 లో, అతను బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుడు అయ్యా రు. నౌరోజీ 1886 లో మొదటిసారిగా బ్రిటిష్ పార్లమెంట్ పదవి కోసం పోటీ చేసి, ఓటమి పాలు కాగా, 1892 లో తన రెండవ ప్రయ త్నంలో విజయం సాధించి, హౌస్ ఆఫ్ కామన్స్‌కు ఎన్నికైనారు. బ్రిటిష్ పార్లమెంటులో ఎన్నికైన మొదటి ఆసియా వ్యక్తిగా 1892 నుండి 1895 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా యునైటెడ్ కింగ్?డమ్ హౌస్ ఆఫ్ కామన్స్ లో కొన సాగారు. బ్రిటిష్ పార్లమెంట్ లో భారత ఉప ఖండంలో వలస రాజ్యాల దోపిడీ సమస్యను మొదట లేవనెత్తారు. 1895 సంవత్స రానికి భారత వ్యయం పై రాయల్ కమిషన్ సభ్యులుగా కూడా నియమించ బడ్డారు.

బరోడా మహారాజు శయాజీ రావు గైక్వాడ్ కాలంలో సంస్థాన దివానుగా పని చేసారు. 1874 లో, ఆయన బరోడా ప్రధాన మంత్రి, 1885 నుండి 1888 వరకు ముంబై శాసన మండలి సభ్యుడయ్యారు. అలా ప్రజా జీవితంలో ప్రవేశించిన ఆయన "గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా" గా ప్రసిద్ధి గాంచారు. భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపకులు సురేంద్రనాథ్ బెనర్జీతో పాటు వ్యవస్థాపకుల్లో ఒకరు. 1886 లో నౌరోజీ దాని అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1893 లో లాహోరులో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశానికి రెండోసారి అధ్యక్షత వహించారు. 1906 లో జరిగిన కలకత్తా సమావేశానికి కూడా అధ్యక్షత వహించి మూడు సార్లు ఈ పదవి పొందిన తొలి నాయకులుగా అవతరించారు. దాదాబాయి నౌరోజీ పలు గ్రంథాలు రచించారు. ఆయన రాసిన పుస్తకం "పావర్టీ మరియు అన్బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా" అనే పుస్తకం భారతదేశం నుండి బ్రిటన్ తరలిస్తున్న నిధుల గురించి వివరించిన మొదటి పుస్తకం.

అలాగే పార్సీల మర్యాదలు మరియు ఆచారాలు, యూరోపియన్ మరియు ఆసియటిక్ జాతులు, భారత దేశానికి కావలసినవి మరియు సాధనాలు, భారత దేశంలో పేదరికం మరియు బ్రిటిష్ రహిత నియమం, పార్సీ మతం తదితర రచనలు చేశారు. ఆయన 30 జూన్ 1917 న మరణించారు. బ్రిటిష్ పార్లమెంటులో భారతీయుల కోసం వాదించిన, బ్రిటిష్ విధానాలను విమర్శించిన నిజమైన జాతీయ వాది దాదా భాయిని ప్రతి భారతీయుడు గుర్తెరగాల్సిన అవసరం ఉంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# కవితా కళానిధి బలిజేపల్లి

కాలం ఎదైనా, ప్రజల వినోదం కోసం అత్యధికంగా ఆదరింపబడిన కళ నాటకం. 20 వ దశ కారంభంలో ఒకరు నాటకీకరించిన కథనే స్వీకరించి పలువురు అనువదించ డం, అదే కథనే నాటకాలుగా రాయడం జరిగింది. నాటకాలలో పద్యాలకు, పాటలకు ప్రాదాన్యత అధికంగా ఇచ్చిన కాలమది. ఈవిధంగా పలు పలువురు రచయితలు అత్యధికంగా రాసి ప్రదర్శనలకు అవకాశం కల్పించిన నాటకం సత్య హరిశ్చంద్ర. అందునా బలిజేపల్లి లక్ష్మీకాంత కవి హరిశ్చంద్ర నాటకం మిగుల ప్రజాదరణ పొందింది. ఎందరో నాటక రచయితలకు సినిమా నిర్మాత దర్శకులకు స్ఫూర్తిని కలిగించిన లక్ష్మీకాంత కవి గురించి తెలియ పరిచే చిరు ప్రయత్నం ఇది. బలిజేపల్లి లక్ష్మీకాంతం లేదా లక్ష్మీకాంత కవి (డిసెంబరు 23, 1881 – జూన్ 30, 1953) స్వాతంత్ర్య సమరయోధులు, అవధాని, నాటక రచయిత, రంగస్థల, సినిమా నటులు. "తిరమై సంపదలెల్ల వెంటనొకరీతిన్"...'మాయామేయ జగంబె నిత్యమని, సంభావించి'... 'చతురంభోధి పరీత భూధరణీ రక్షాదక్ష' ... సాగిరావు ఏరికిన్ ఏసరికి యేపాటు విధించెనో... "దళమౌ పయ్యెదలో నడంగియు...లాంటి హరిశ్చంద్ర నాటకంలోని పద్యాల మాధుర్యాన్ని ఒకసారైనా ఆస్వాదించని తెలుగు నాటక అభిమానులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ఇవి అన్నీ బలిజేపల్లి లక్ష్మీకాంత కవి విరచిత 'సత్య హరిశ్చంద్రీయము' నాటకం లోనివే. భారతీయ భాషల్లో 'హరిశ్చంద్ర' నాటకానికి ఒక ప్రత్యేక స్థానముంది. మూకీ యుగంలో నాలుగు సార్లు, టాకీ యుగంలో ఇరవై సార్లు వెండితెర కెక్కిన ఒకే ఒక కథ ఇది. 1913లో చలనచిత్ర పితామహుడు దాదా సాహెబ్ ఫాల్కే 'రాజా హరిశ్చంద్ర' సినిమాను పూర్తిస్థాయి మూకీ చిత్రంగా మరాఠీలో నిర్మించిన తరవాత అదే కథను 'సత్యవాది రాజా హరిశ్చంద్ర' పేరుతో మరాఠీలోనే 1917లో లఘుచిత్రంగా నిర్మించారు. ఇదే మూల కథను 'సత్యవాది రాజా హరిశ్చంద్ర' పేరుతోనే రుస్తుంజీ ధోతీవాలా కూడా బెంగాలీ భాషలో నిర్మించాడు. తెలుగులో 1935లో ఒకసారి 1956లో మరొకసారి 1965లో చివరిసారి హరిశ్చంద్ర సినిమా వచ్చింది. ఇన్నిసార్లు ఇదే కథను సినిమాగా మలచడానికి కారణం... ఆ నాటికే ముందే ఆ నాటకం ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేయడమే. ఆ నాటక కర్త కవితా కళానిధి బలిజేపల్లి కావడం తెలుగు వాళ్లకు గర్వకారణం. ఆ నాటకంలోని పద్యాలు, సంభాషణలు నాడు వెలుగు వారి నోళ్లలో నిరంతరం నానుతునే ఉండేవి. 1935లో తెలుగు తొలిటాకీ చిత్రం 'భక్త ప్రహ్లాద' నిర్మించిన స్టార్ ఫిలిం కార్పొరేషన్ సంస్థ 'హరిశ్చంద్ర' సినిమాను తెలుగులో నిర్మించినప్పుడు బలిజేపల్లి నాటకాన్ని స్ఫూర్తిగా తీసుకోవడం గమనార్హం. ఆ చిత్రానికి మాటలు, పాటలు, పద్యాలు బలిజేపల్లి కవే సమకూర్చడం విశేషం. 1936లో అదే ఈస్ట్ ఇండియా కంపెనీ వారు సి. పుల్లయ్య దర్శకత్వంలో 'సతీ అనసూయ', 'ధృవ విజయము' జంట సినిమాలను నిర్మించారు. ఈ చిత్రాల నిర్మాణం కలకత్తాలోనే జరిగింది. ఈ చిత్రాలకు కథ, మాటలు, పాటలు, పద్యాలు రాసేందుకు బలిజేపల్లిని చిత్తజల్లు పుల్లయ్య కలకత్తాకు ఆహ్వానించారు. తెలుగులో వచ్చిన తొలిబాలల చిత్రం ధృవ విజయం కావడం విశేషం. 1938లో జయా ఫిలిమ్స్ సంస్థ చిత్రపు నరసింహారావు దర్శకత్వంలో తొలిచిత్రంగా 'కృష్ణ జరాసంధ' సినిమాను నిర్మించింది. వేలూరి శివరామశాస్త్రి రచించిన కథకు బలిజేపల్లి పాటలు, పద్యాలు సమకూర్చారు. 1939లో జగదీశ్ ఫిలిమ్స్, అధినేత వై.వి.రావు (యరగుడిపాటి వరదరావు) దర్శకత్వంలో 'మళ్ళీపెళ్లి' అనే సాంఘిక చిత్రాన్ని నిర్మించారు. ఆ చిత్రానికి మాటలు, పాటలు బలిజేపల్లి రాశారు. 1921–23 ప్రాంతాల్లో కాళ్ళకూరి నారాయణరావు వరకట్న పిశాచిని నిరసిస్తూ 'వరవిక్రయం' అనే నాటకాన్ని రచించారు. ఆ నాటకానికి బలిజేపల్లి మాటలతోబాటు అందుకు అవసరమైన పాటలు కూడా రచించి మంచి స్క్రిప్టును తయారు చేశారు. పుల్లయ్య కోరికమీద అందులో బలిజేపల్లి పిసినిగొట్టు భూస్వామి 'సింగరాజు లింగరాజు' పాత్రను పోషించారు.

1940లో బలిజేపల్లి ఎ.వి.ఎం వారు నిర్మించిన 'భూకైలాస్', న్యూటన్ స్టూడియో తరపున వై.వి.రావు నిర్మాణ దర్శకత్వంలో వచ్చిన 'విశ్వమోహిని' సినిమాలకు సంభాషణలు సమకూర్చారు. శ్రీజగదీశ్ సంస్థ బ్యానర్ మీద దర్శకనిర్మాత సమర్పించిన రెండవ చిత్రం 'విశ్వమోహిని'. ఈ చిత్రానికి మాటలు, పాటలు సమకూర్చింది బలిజేపల్లి లక్ష్మీకాంతం. 1942లో "జీవన్ముక్తి" చిత్రానికి మాటలు పాటలు సమకూర్చిన బలిజేపల్లి 'రాజగురు' పాత్రను పోషించారు. బుర్రకథను ఆధారం చేసుకొని బాలనాగమ్మ' చిత్రాన్ని నిర్మించగా, బలిజేపల్లి అద్భుతమైన కథను సమకూర్చి, దానికి సంభాషణలు, పాటలు రాశారు. ఇందులో బలిజేపల్లి నవభోజరాజు పాత్రను పోషించడం విశేషం. 1944లో శ్రీజగదీష్ ఫిలిమ్స్ వై.వి.రావు 'తహసిల్దార్' అనే చిత్రాన్ని నిర్మించగా బలిజేపల్లి 'సీతయ్య', 'పానకాలు' అనే రెండు పాత్రలను పోషించారు. బలిజేపల్లి రచించిన నవల 'బ్రహ్మరథం' ఆధారంగా 1947లో శ్రీవెంకట్రామా పిక్చర్స్ బ్యానర్ మీద మీర్జాపురం రాజావారు ప్రథమ కానుకగా చిత్రపు నారాయణమూర్తి దర్శకత్వంలో 'బ్రహ్మరథం' చిత్రాన్ని నిర్మించగా, చిత్రానికి కథ, మాటలు, పాటలు బలిజేపల్లి సమకూర్చారు. బలిజేపల్లి కథ, మాటలు, పాటలు సమకూర్చి నటించిన చివరి సినిమా 'రక్షరేఖ' (1949). ఆర్. పద్మనాభన్ నిర్మించి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అక్కినేని నాగేశ్వరరావు, భానుమతి, అంజలీదేవి, కస్తూరి శివరావు, వంగర వెంకటసుబ్బయ్య, కనకం, గంగారత్నం ముఖ్య తారాగణం. ఇందులో బలిజేపల్లి ప్రతాప మహారాజు పాత్రను పోషించారు. అక్కినేని ఆయన కొడుకు సుధాకరుడుగా నటించారు.

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా ఇటికంపాడులో 23 డిసెంబర్, 1881 సంవత్సరంలో నరసింహ శాస్త్రి, ఆదిలక్ష్మమ్మలకు జన్మించిన బలిజే పల్లి 30 జూన్,1953న కాళహస్తిలో పరమ పదించారు.

# అంతర్జాతీయ పార్లమెంటరీ దినోత్సవం ... ప్రజాస్వామ్య పరిరక్షణకు అంకితం

ప్రపంచ రాజకీయ చరిత్రలో ప్రజాస్వామ్యం అత్యంత విలువైన వ్యవస్థగా పరిగణించ బడుతోంది. ప్రజల ప్రాతినిధ్యంతో నిర్మితమయ్యే పాలన, వారి గొంతుకను వినిపించే వేదికగా పార్లమెంటులు రూపు దిద్దుకున్నాయి. ప్రజాస్వామ్య మూలాల పరిరక్షణ, పారదర్శక పాలన, బాధ్యతా యుతమైన వ్యవస్థ కోసం ప్రపంచ దేశాలు అనుసరిస్తున్న పార్లమెంటరీ విధానం ఓ సుదీర్ఘ ఆచార సంప్రదాయంగా రూపాంతరం చెందింది. ఈ వ్యవస్థకు గల ప్రాధాన్యతను గుర్తించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 30న అంతర్జాతీయ పార్లమెంటరీ దినోత్సవాన్ని జరుపు కుంటారు. ఈ సందర్భంగా పార్లమెంటుల ప్రాముఖ్యత, వాటి పాత్ర, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా చర్చలు, సమీక్షలు జరుగుతాయి. ఈ దినోత్సవానికి మూలాలుగా 1889లో స్థాపించబడిన ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ నిలిచింది. ప్రపంచం లోని వివిధ దేశాల శాసన సభల మధ్య సంబంధాలను మెరుగు పరచడానికి, చర్చా సంస్కృతిని ప్రోత్సహించేందుకు, ప్రజాస్వామ్య విలువలను వ్యాప్తి చేయడానికే ఈ సంఘం ఏర్పడింది. జెనీవాలో స్థాపితమైన ఈ యూనియన్ ప్రారంభంలో మిగతా దేశాల దృష్టిలో ఓ భావ పూర్వక ప్రయత్నంలా కనిపించినా, కాలక్రమేణా ఇది ఓ ప్రపంచ స్థాయి సంస్థగా ఎదిగింది. 2018లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఈ తేదీకి అధికారిక గుర్తింపు ఇస్తూ జూన్ 30ను అంతర్జాతీయ పార్లమెంటరీ దినంగా ప్రకటించింది. ఈ నిర్ణయం ద్వారా పార్లమెంటరీ వ్యవస్థల పాత్రకు, వాటి ప్రజాస్వామ్య బలోపేతానికి జరుగుతున్న కృషికి గౌరవం దక్కింది. పార్లమెంట్లు ప్రజల ఆకాంక్షలకు ప్రతినిధులుగా నిలిచే ప్రధాన వేదికలు. చట్టాలు రూపొందించడం, పాలకులను సమీక్షించడం, నిధుల వినియోగంపై పర్యవేక్షణ చేయడం వంటి కీలకమైన విధులను నిర్వర్తిస్తూ, పాలనా యంత్రాంగాన్ని ప్రజల పక్షాన నియంత్రించే సాధనంగా పార్లమెంటు వ్యవస్థ ఉంటుంది. ప్రతి దేశంలోనూ రాజకీయ భిన్నాభిప్రాయాలకు చోటిచ్చే ఒకే ఒక్క వేదికగా పార్లమెంటు వ్యవస్థ పనిచేస్తుంది. అందుకే ఇది ప్రజాస్వామ్యానికి ప్రాణ వాయువుగా నిలుస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాల్లో రెండు సభల వ్యవస్థ అమలులో ఉంది. ఉదాహరణకు భారత దేశంలో లోకసభ, రాజ్య సభలు సమిష్టిగా పార్లమెంటు వ్యవస్థగా పనిచేస్తాయి. అమెరికాలో హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్, సెనేట్ అనే రెండు సభలు ఉన్నాయి. మరోవైపు నార్వే, బాంగ్లాదేశ్ వంటి కొన్ని దేశాల్లో ఒకే సభతో కూడిన పార్లమెంటు వ్యవస్థ (యూని క్యామెరల్) అమలులో ఉంది. ఏ రూపంలో ఉన్నా, పార్లమెంటు వ్యవస్థలు ప్రజల గళంగా మారి, వారి హక్కులను, అవసరాలను, సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే వేదికలుగా పనిచేస్తున్నాయి. భారత దేశంలో పార్లమెంటు మూడు భాగాలతో నిర్మితమైంది రాష్ట్రపతి, లోకసభ, రాజ్యసభ. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా భారత దేశానికి ఉన్న గుర్తింపు ఈ పార్లమెంటు వ్యవస్థ వల్లే సాధ్యమైంది. నిత్యం నూతన చట్టాల రూపకల్పన, బడ్జెట్ ఆమోదం, పాలకులు చేపడుతున్న విధానాల సమీక్ష ఇవన్నీ పార్లమెంటు వేదికల పైనే జరుగు తున్నాయి. పార్లమెంటరీ చర్చలు, ప్రశ్నోత్తరాల ద్వారా ప్రజల గోడులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరుగుతోంది.

ఈ సందర్భంలో పార్లమెంటుల బాధ్యత మరింత పెరుగుతోంది. నేటి వేగవంతమైన ప్రపంచంలో వాతావరణ మార్పులు, ఆర్థిక అసమానతలు, వలసల సమస్యలు, సాంకేతిక విప్లవం, సామాజిక విభేదాలు వంటి ఎన్నో సవాళు దేశాలను ఎదుర్కొంటున్నాయి. ఈ సవాళ్లకు సమగ్రంగా స్పందించగల సామర్థ్యం ఉన్న ఏకైక ప్రజాస్వామ్య వేదిక పార్లమెంటే. ప్రజల అవసరాలను నేరుగా ప్రతిబింబించే శక్తి ఉన్న సంస్థ ఇది. చర్చ, సంప్రదింపుల ద్వారా సామరస్యాన్ని, శాసన ప్రక్రియల ద్వారా అభివృద్ధిని, పాలనా సమీక్షల ద్వారా సమర్థతను సాధించగల శక్తి పార్లమెంటులో దాగి ఉంది.

ఇప్పటి పరిస్థితుల్లో పార్లమెంటు వ్యవస్థలను మరింత పారదర్శకంగా, సమర్థ వంతంగా తీర్చిదిద్దడం అత్యవసరం. ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచే విధంగా సంస్కరణలు చేయాల్సిన అవసరం ఏర్పడింది. సమాచార హక్కు, డిజిటల్ పార్లమెంటు, ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ప్రజలకు పార్లమెంటు పనితీరును నేరుగా చూపించడం వంటివి సరికొత్త మార్గాలు. యువత, మహిళలు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య స్వరూపానికి మరింత విశాలత ఇవ్వవచ్చు. రాజకీయాల్లో పారదర్శకత, నైతికత, ప్రజాభిముఖత పెరగాలంటే పార్లమెంటు వ్యవస్థలు బాధ్యతాయుతంగా నడవాల్సిన అవసరం ఉంది.

జూన్ 30ను పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా పార్లమెంట్లు ఆత్మ విమర్శ చేసుకోవాలి. అవి నిజంగా ప్రజల మద్దతుతో పని చేస్తున్నాయా? వాటిలో ప్రజల గొంతుకలు వినిపిస్తున్నాయా? ప్రజాస్వామ్య విలువలు ప్రతిఫలిస్తున్నాయా? అనే ప్రశ్నల సమాధానాల కోసం కార్యాచరణలు రూపొందించాలి. ఈ దినోత్సవం కేవలం ఉత్సవంగా కాక, ప్రజాస్వామ్య పునరాలోచనకు అవకాశంగా మారాలి. ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియ కేవలం ఓటుతో ముగియ కూడదు. వారిని పట్టించుకునే స్థాయికి ప్రజల భాగస్వామ్యం చేరాలి. పార్లమెంటు వ్యవస్థలు ప్రజల హక్కుల పరిరక్షణకు గట్టి కవచాలు కావాలి. ప్రతీ పౌరుడి గొంతుక, ఆశయం, అభిప్రాయానికి అర్థవంతమైన ప్రాతినిధ్యాన్ని కల్పించడమే పార్లమెంటరీ వ్యవస్థల అసలైన లక్ష్యం. జూన్ 30 అంతర్జాతీయ పార్లమెంటరీ దినోత్సవం మనకు ఈ మార్గాన్ని గుర్తుచేస్తూ, దానిపై నడవాల్సిన కర్తవ్యం ఒప్పించే సందేశ దినంగా నిలుస్తోంది.

# గ్రహశకలాలతో భూగ్రహానికి ప్రమాదం పొంచి ఉందా !

ఐరాస గుర్తింపు పొందిన "ప్రపంచ లేదా అంతర్జాతీయ గ్రహశకలాల దినం (వరల్డ్ ఆస్టిరాయిడ్ డే)" సందర్భంగా సామాన్య ప్రజలకు గ్రహశకలాలు, ఉల్కల పట్ల కనీస అవగాహన కలిగించడం, వాటి అధ్యయనం ద్వారా భూగ్రహ ఏర్పాటు, అంతరిక్ష అన్వేషణల గూర్చి పూర్తిగా తమ లునుకోవడం జరుగుతున్నది. 29 జూన్ 1908 రోజున సైబేరియన్ అటవీ ప్రాంతంలో గ్రహశకలం పేలి పోయి దాని భాగాలు 2,000 ఘనపు కిమీల దూరం భూమిపై పడిపోవడం జరిగింది. ఈ సంఘటనకు గుర్తుగా ప్రతి ఏట 30 జూన్న ఈ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. 2014లో ప్రారంభమైన ఈ దినోత్సవం, 2016లో ఐరాస గుర్తింపును పొంది, 2025లో 10వ ప్రపంచ గ్రహశకలాల దినం జరుపుకుంటున్నాం. ప్రపంచ గ్రహశకలాల దినం వేదికగా విద్యాలయాల్లో గ్రహశకలాల పట్ల అవగాహన పెంచడం, సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలు నిర్వహించడం, రేపటి తరం దృష్టిని అంతరిక్ష శాస్త్రం వైపుకు మరల్చడం జరగాలి. గ్రహశకలాలు అంటే ఏమిటి !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

సూర్యుని చుట్టు తిరిగే లోహ సంఘటనల కలిగిన శిలలను గ్రహశకలాలు అని పిలుస్తాం. సాధారణంగా గ్రహశకలాలు కుజుడు, బృహస్పతి గ్రహాల మధ్య చేరి సూర్యుడి చుట్టు కక్ష్యలో తిరుగుతాయి. కొన్ని సందర్భాల్లో భూగ్రహాన్ని కూడా తాకి విస్ఫోటనం కలిగించగల గ్రహశకలాల పట్ల కనీస పరిజ్ఞానంతో పాటు భూగ్రహాన్ని తాకే అవకాశాలను ముందస్తుగా తెలుసుకోవడంతో పాటు నష్ట నివారణకు మార్గాలను వెతకడం జరగాలి. గ్రహాలతో పోల్చితే గ్రహశకలాలు చిన్నవిగా, అసాధారణ ఆకృతుల్లో వాతావరణానికి దూరంగా ఉంటాయి. గ్రహశకలాల వ్యాసార్థం కొన్ని మీటర్ల నుంచి వందల కిమీల వరకు ఉంటుంది. అంతరిక్షంలో లెక్కలేనన్ని గ్రహశకలాలు ఉన్నాయి. కొని గ్రహశకలాలు భూమికి దగ్గరగా ఉండడంతో (నియర్ ఎర్థ్ ఆబ్జెక్ట్స్) వాటి గమనాన్ని శ్రద్ధగా గుమనిస్తూ, భూమికి ఢీకొనే ప్రమాదాలను పసిగట్టాలి. సౌర మండలం ఏర్పడిన సందర్భంగా గ్రహాల నుండి విడిపోయి గ్రహశకలాలు, ఉల్కలు లాంటివి ఏర్పడి ఉంటాయని వివరించబడింది. రసాయన పదార్థాలను బట్టి గ్రహశకలాలను సి–టైప్, ఎస్–టైప్, ఎం–టైప్ అని వర్గీకరించారు. గ్రహశకలాల అధ్యయనంతో భూమికి జరిగే ప్రమాదాలను పసిగట్టడంతో పాటు వాటితో ప్రయోజనాలు ఏమైనా ఉన్నాయా అని పరిశోధనలు కొనసాగించడం జరుగుతున్నది. గ్రహశకలాలతో పోల్చితే చాలా తక్కువ పరిమాణంలో ఉంటూ, గ్రహశకలాల నుంచి విడిపోయిన శిలలను ఉల్కలు లేదా మెటీరాయిడ్స్ అని పిలుస్తాం. నేడు ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష భారీ ఆకారాల పట్ల లోతైన పరిశోధనలు కొనసాగాలి, మానవ సంక్షేమానికి అవి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలుసుకోవాలి.

## గద్వాలలో ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనియన్ సభ్యుల ముఖ్య సమావేశం



(గద్వాల జూన్ 29 వుదయం (ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ స్మృతి వనంలో ఆదివారం రోజు జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనియన్ ముఖ్య సమావేశ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరేష్ రెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బాలస్వామి గార్ల ఆదేనుసారం గా ఫ్లెక్సీ యూనియన్ అధర్వంలో జరిగిన జోగులాంబ గద్వాల జిల్లాలో ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనియన్ సభ్యులు ముఖ్య సమావేశం కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా యూనియన్ ఫ్లెక్సీ ప్రింటింగ్ ధరలపై తదితర సమస్యలపై అందరూ కలిసి చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## జూలై 2న ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో పురుషులకు కుట్టుకోతలేని నోస్కల్పెల్ వ్యాసెక్టమి ఆపరేషన్ శిబిరం...



నాగర్ కర్నూల్ జూన్ 29(వుదయం ప్రతినిధి)జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో జులై 2న బుధవారం నాడు ఉ దయం 11గంటలకు పురుషులకు ఎలాంటి కుట్టు కోత లేకుండా (నో స్కాల్పెల్ వాసెక్టమి) వ్యాసెక్టమి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రత్యేక చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్.రఘు ఆదివారం తెలిపారు. మహిళలకు గతంలో సిజేరియన్ ప్రసవాలు జరిగి ఇబ్బందులు ఉన్నవారి భర్త, ఫిట్స్ లేదా మూర్ఛ రోగం ఉన్న వారి యొక్క భర్త, కుటుంబ నియంత్రణలో భాగంగా భార్య ఆరోగ్యం దృష్ట్యా మగవారు వేసక్టమి ఆపరేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు.ఆపరేషన్ చేయించుకోదలచిన మగ వారు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ,సెల్ నెంబర్ తో హాజరుకావాలని వారికి ఎలాంటి కుట్టు కోత లేకుండా,సుశిక్షితులైన ప్రత్యేక వైద్య నిపుణుల వారిచే %చీూఎ% ఆపరేషన్ ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కేవలం 2 నుండి 5 నిమిషాలలో ఆపరేషన్ చేసి ఉచితంగా మందులు ఇచ్చి పంపనన్నట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి హెల్ప్ డెస్క్ ఇన్చార్జి టి.యాదగిరి నేరుగా లేదా సెల్ నెంబర్ 9014932408 లో సంప్రదించలని సూచించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి,జూన్ 29వ్రుదయం ప్రతినిధి): పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు చింత నెక్కొండ గ్రామ నివాసి దబ్బెట నరేష్ తల్లి అయినటువంటి కి,, శే దబ్బేట లక్ష్మి ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్నికల్పించినన్నారు.

వీరి వెంట పిఎసిఎస్ చైర్మెన్ యం మనోజ్ గౌడ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరావు , స్థానిక నాయకులు ధర్మోజు దేవేందర్ దుగ్యాల కోటేశ్వరరావు ,జీడి గట్టయ్య,జీడి ప్రసాద్, ధర్మోజు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పర్వతగిరిజూన్ 29వ్రుదయం (ప్రతినిధి): పర్వతగిరి మండలంలో ఈ మధ్య లో పెళ్లి జరిగిన మాజీ ఎంపీపీ లూనావత్ కమల- పంతులు కుమారుడు లక్ష్మణ్ దంపతులను వారి ఇంటి వద్ద వదువరులను ఆశీర్వదించి బట్టలు పంపిణి చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించినారు..వారి వెంట మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ కో.ఆప్షన్ షబ్బీర్ అలీ, మాజీ సర్పంచ్ గణేష్ పాల్గొన్నారు..

# ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకి 100 సంవత్సరాలు ఎలాంటి ఢోకా లేదు



(గద్వాల జూన్ 29 వుదయం ప్రతినిధి)ఆదివారం రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విలేకరుల సమావేశం నందు మాట్లాడుతూ....(శనివారం ) గద్వాల నియోజకవర్గంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర మత్స్యకార యువజన శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి జూరాల ప్రాజెక్టు ర్యాలంపాడు రిజర్వాయర్ ను సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా ఓ మాజీ శాసనసభ్యులు సీనియర్ నాయకులు మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు కూలిపోతాది. ఎక్కువ వాహనాలు రావడం వల్ల ప్రాజెక్టు కూలిపోతుందని ప్రజలకు భయాందోళన కల్పిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు ఆది సరైన పద్ధతి కాదు. జూరాల ప్రాజెక్టులో కొంత సమస్యలు ఉన్న మాట వాస్తవమే కానీ ప్రాజెక్టు కూలిపోయేంత పరిస్థితి (కాదు)లేదు. సమస్య లేకపోయినా కూడా ప్రజలకు తప్పుడు మాటలు చెప్పి ప్రజలకు భయాందోళన కల్పించడం సరైన పద్ధతి కాదని సూచించారు. ఏ ప్రభుత్వాలు వచ్చిన ప్రాజెక్టులను మరింత అభివృద్ధి చేయాలా ప్రాజెక్టుల్లో పూర్వ వైభోగం తీసుకురావడానికి కృషి చేయడం జరుగుతుంది కానీ ప్రాజెక్టులను నాశనం చేయాలని ప్రాజెక్టులను రిజర్వాయర్లను పోతేపోనీ అని ఎవరు కూడా అనుకోరు. గత ప్రభుత్వంలో కూడా ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేయడం జరిగింది ఇప్పుడు ఈ ప్రభుత్వంలో కూడా ప్రాజెక్టులో ఉన్న చిన్నచిన్న సమస్యలను మరమ్మతులను పరిష్కరించే విధంగా ప్రాజెక్టులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసే విధంగా సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది ఎప్పటికప్పుడు ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు ప్రాజెక్టు లోపలికి వెళ్లడానికి కూడా పరిస్థితి బాగాలేదని మాట్లాడడం సరైన పద్ధతి కాదు ఈ ఫోటోల ద్వారా చూడండి ప్రాజెక్టు లోపల అధికారులు లోపలికి వెళ్లి పరిశీలిస్తున్నారు. మీరు (జర్నలిస్టు) కూడా మాతో పాటు వస్తే ప్రాజెక్టు లోపలికికెళ్లి చూడవచ్చు. విలేకరులు రేపు ప్రాజెక్టు సందర్శనకు వెళ్లి లోపల ఎలాంటి సమస్యలు లేవని ప్రజలకు నిజనిజాలు చూపించే విధంగా మీడియా ద్వారా ప్రజలకు కూడా వాస్తవాలు చెప్పడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, రేపు (సోమవారం ) మీరు ( జర్నలిస్టు) ప్రాజెక్టు దగ్గరికి రండి మేము తీసుకువెళ్లి వాస్తవాలను చూపిస్తాము. అందువల్ల ఎవరైన ప్రజలను తప్పుదోవ పట్టించకుండా నిజనిజాలు తెలుసుకొని మాట్లాడాలని కోరారు. గద్వాల నియోజకవర్గంలో నేను ఏ పార్టీ అని విమర్శిస్తున్నారు వారికి నేను సూటిగా సమాధానం చెప్తున్నాను నేను అభివృద్ధి పార్టీ గద్వాల అభివృద్ధి కోసమే అధికార పార్టీకి మద్దతు తెలపడం జరిగింది. గద్వాల నియోజకవర్గంలోని ప్రజలు ,రైతాంగం, వ్యాపారస్తులు అభివృద్ధి చెందాలని గద్వాల నియోజకవర్గం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గల కన్నా ముందు ఉండాలని సదుద్దేశంతో అధికార పార్టీలో భాగస్వాములై మద్దతు తెలపడం జరిగిందని అని పేర్కొన్నారు. గతంలో గట్టు మండలం ఆసియా ఖండంలోనే అక్షరాస్యతలో వెనుకబడినది కానీ ప్రస్తుతం గట్టు మండలం 62 శాతం పెరగడం జరిగినది. అదేవిధంగా గద్వాల పట్టణంలో, ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం అదేవిధంగా అన్ని విధాలుగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం గద్వాల పట్టణంలో కూడా అభివృద్ధి చేసుకోవడం జరిగినది కొన్ని చిన్నచిన్న సమస్యల వల్ల కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి ఆలస్యం అవుతున్నాయి వాటిని కూడా వెంటనే పరిష్కరించి అభివృద్ధి చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.నా చివరి శ్వాస వరకు గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, జిల్లా సీనియర్ నాయకులు జి.వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్, నాయకులు గోవిందు, కురుమన్న ధర్మ నాయుడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం




నారాయణపేట టౌన్ జూన్ 29(వుయం ప్రతినిధి) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించి వారికి అండగా నిలబడిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం అన్నారు. ఆదివారం నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డ్ లో టిపిసిసి ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణికా రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి.సలీం ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు.వార్డ్ లో ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని,డా. బి. ఆర్ అంబేద్కర్,మహాత్మా గాంధీ,లతో పాటు దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహనీయులను కించ పరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను వార్డ్ లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ద్వారా ప్రజలకు వివరించారు.అదేవిధంగా వార్డ్ నూతన పార్టీ కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా పేదలను మహిళలను దృష్టిలో ఉంచుకొని వారికి అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ఏడాదిలోనే వేల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా విద్య వైద్యం పై ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులకు,ప్రజలకు విద్య,వైద్య సేవలను అందించడంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నారని ప్రజలకు వివరించారు. అట్టడుగు వర్గాలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించాలని ఉద్దేశంతో డా. బి. ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసర ఆరోపణ చేస్తున్నారన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికలు రావడంతో ప్రతిపక్ష పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ప్రజలు వారి తప్పుడు మాటలు నమ్మకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్టీకి అండగా ఉండాలని కోరారు. అనంతరం వార్డు కమిటీని ఎన్నుకున్నారు. వార్డ్ అధ్యక్షుడిగా సిద్ధం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా అవుట్ వీరేష్,లతోపాటు కార్యదర్శిగా గొల్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా సమీర్ షేక్,లను, అదేవిధంగా వార్డ్ మహిళ అధ్యక్షురాలుగా కుంటిమారి సుజాత, ఉపాధ్యక్షులుగా అవు టి.సిద్ధమ్మ, ప్రధాన కార్యదర్శిగా ప్రమీల, కార్యవర్గ సభ్యులుగా నసీం భాను, లక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు. ప్రజలకు పార్టీకి మధ్య వారిదిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలు ప్రభుత్వం అందజేసే పథకాలను ప్రజలకు అందించాలని కొత్తగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్వ. మనోజ్,దొడ్డి కార్తీక్,బోయ వెంకటప్ప, మని పవన్, హసనుద్దీన్,ఎరుకలి వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పై అవగాహన సదస్సు పాల్గొన్న నందిని విక్రమార్క మల్లు





మధిర జూన్ 28 (వుదయం ప్రతినిధి): మధిర క్యాంపు కార్యాలయంలో మధిర పట్టణంలో చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యుజిడి ప్రాజెక్టుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ అభివృద్ధి చెందిన పట్టణాలకు శుభ్రత, పారిశుద్ధ్యం మరియు సమగ్ర మౌలిక సదుపాయాలు కీలకం. మధిర పట్టణాన్ని ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుంది అని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఉద్దేశమని పేర్కొన్నారు. సదస్సులో మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం నిపుణులు పాల్గొని డ్రైనేజీ ప్రాజెక్టు రూపకల్పన,అమలు విధానాలు, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై వివరంగా వివరించారు.అవసరమైన సమయంలో ప్రజలు సహకరించి,ఈ ప్రాజెక్టును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,యువత,మహిళా సంఘాలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



వెల్దండ జూన్ 29 (వు దయం ప్రతినిధి) పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసా కల్పిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి పేర్కొన్నారు మండల పరిధిలోని దుబ్బ తండ కు చెందిన వడియావత్ మౌనిక అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరగా చికిత్స నిమిత్తం కాంగ్రెస్ నాయకులు శ్రీను నాయక్ సహకారంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేయించిన 26వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో శ్రీను నాయక్ కు అందజేశారు

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత

: సూరంశెట్టి కిషోర్ మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



మధిర జూన్ 29 (వుదయం ప్రతినిధి): ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే భారత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో మధిర మండలం లోని చిలుకూరు, మాటూరుపేట, మాటూరు గ్రామాల్లో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర విజయవంతంగా కొనసాగింది.ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు లు మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీజిని ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అంకితం ఇచ్చిన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాలు భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సంస్కృతిని పెంచి పోషిస్తూ సమాజాన్ని కులమతాలుగా వర్గీకరిస్తూ విష సంస్కృతిని పెంచి పోషిస్తున్న తరుణంలో ఇటువంటి వినాశనకరమైన విధానాలు అవలంబిస్తున్న నాయకులు ఈ దేశానికి అవసరం లేదని, రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకొని మన భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకే కాకుండా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ ఉద్యోగ నియామకాలు చేపట్టి కులమత తారతమ్యాలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థిక అభివృద్ధి పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తూ న్నారని అటువంటి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణరెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు చిరువేరు బుచ్చిరామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్ గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ, తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, ఎటికల కృష్ణారావు, న్యాయవాది నెల్లూరి రవి, సీనియర్ నాయకులు మాదాల రామారావు, నాగిరెడ్డి, మాదాల రాంబాబు, కోలా శంకర్రావు, ధనిశెట్టి భాస్కర్ పుట్టా పుల్లారావు, కోలా శ్రీను, విజయలక్ష్మి అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి జూన్ 29 (వుదయం ప్రతినిధి ): మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజీడీ గజేందర్ రెడ్డి, యువజన నాయకులు ఐత ప్రవీణ్, పాడిచర్ల రాకేష్, మైలారం గ్రామానికి చెందిన రాయపర్తి మాజీ ఎంపీపీ గుగులోత్ విజయ్ నామ నాయక్ ఈ రోజు బీఆర్ఎస్ పార్టీలోకి చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ ,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుక్కల భాస్కర్, బెల్లి పెద్దాపురం, చందు నాయక్, ఊళ్లేంగాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఉపకరణాల దరఖాస్తు గడువు జులై 5 వరకు పెంపు

(గద్వాల జులై 29 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లాలోని దివ్యాంగులకు ఉచితంగా అందించే ఉపకరణాల కోసం దరఖాస్తు దాఖలు చేసుకునేందుకు గడువు తేదీ జులై 5 వరకు పొడిగించినట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారిని సునంద ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు వ్యాపార వాహనాలు, వినికిడి పరికరాలు, వాకింగ్ స్టిక్స్, వీల్చైర్లు తదితర ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగ అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు జులై 5 వరకు దరఖాస్తు గడువు పెంచామని, అర్హులైనవారు టీజీఓబీఎంఎంఎస్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె ప్రకటనలో కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నారాయణపేట టౌన్ జూన్ 29(ప్రుదయం ప్రతినిధి) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. 1998-99 మార్కెట్ లైన్ పాఠశాల విద్యార్థులు నారాయణ పేట జిల్లా కేంద్రంలోని స్థానిక మార్కెట్ లైన్ పాఠశాల జరుపుకున్నారు. కార్యక్రమంలో స్థానిక పూర్వ విద్యార్థులు విద్యార్థిని లు పూర్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంతరం వారు మాట్లాడుతూ 10 వ.తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసిన మార్కెట్ లైన్ టీం ను వారు అభినందించారు. అనంతరం గత 26 సంవత్సరాల క్రితం చదువుకున్న వారందరూ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఇలాంటి సమ్మేళనం ప్రతి సంవత్సరం నిర్వహించుకోవాలని వారు మాట్లాడుకున్నారు. 26 సంవత్సరాల తర్వాత మార్కెట్ లైన్ పూర్వ విద్యార్థులు కలుసుకోవడంతో ఒక్కసారిగా కన్నీటి పర్యంతం అయ్యారు. అనంతరం ప్రతి విద్యార్థి మాట్లాడుతూ అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పూర్వ ఉపాద్యాయులు బస్వరాజు, వేణుగోపాల్, సుశీల ,దత్తురావు,మార్కెట్ లైన్ పూర్వ విద్యార్థులు పోషల్ సంతోష్,నర్సింగ్ రావు బుల్లెట్ సూరి,విష్ణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఐ టి డి ఏ పరిధిలో ఉంటున్న గిరిజన మహిళలు

**చిరుధాన్యాలతో బిస్కెట్లు తయారు చేస్తున్నారు..**

**ప్రతి ఒక్కరు నెలకు 20వేల రూపాయలు ఆదాయాన్ని అర్జిస్తున్న గిరిజన మహిళలు..**

భద్రాచలం నియోజకవర్గం జూన్ 29ప్రుదయం ప్రతినిధి): భద్రాచలం ఐటిఐ సహకారంతో గిరిజన మహిళలు మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎం ఎస్ ఎం ఈ పథకం ద్వారా యూనిట్స్ ను ఏర్పాటు చేసి గిరిజన మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారు. భద్రాచలం ఐ టి డి ఏ పరిధిలో ఉంటున్న గిరిజన మహిళలు ఒక యూనిట్ గా ఏర్పడి సహజ సిద్ధమైన చిరుధాన్యాలతో బిస్కెట్లు తయారు చేస్తున్నారు. రాగి,జొన్న, సామలు పంటి చిరుధాన్యాలతో బిస్కెట్లు తయారు చేస్తూ ఆర్థికంగా బలోపేతం అవుతున్నారు. వారి ఉత్పత్తులను భద్రాచలం పట్టణంలో ఉన్న చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు స్థానికంగా ఉన్న అన్ని దుకాణాలలో విక్రయించడంతోపాటు ఇతర ప్రాంతాలకు విదేశాలకు కూడా ఎగుమతులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతినెల గిరిజన మహిళలు ఒక్కొక్కరు 20వేల రూపాయలు ఆదాయాన్ని ఆశిస్తున్నారు. మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తూ స్వయం ఉపాధి పొందుతున్న ఆదివాసి గిరిజన మహిళలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ద్వారా ప్రశంసలు కురిపించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడిన భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్... ఈ నేపథ్యంలోనే భద్రాచలం ఐ టి డి ఏ పి ఓ రాహుల్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈరోజు చాలా మంచి రోజు అని మన్ కీ బాత్ కార్యక్రమంలో గౌరవ ప్రధాని మంత్రి నరేంద్ర మోది మన భద్రాచలం ఐటీడీఏ పరిధిలో నడుస్తున్న భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్ యొక్క ప్రొడక్ట్స్ గురించి మన్ కి బాత్ లో మాట్లాడడం చాలా సంతోషమని చెప్పడం జరిగింది. ఈ ఆదివాసి మహిళలు నలుగురు 2019లో సానిటరీ నాప్కిన్స్ ఐటిడిఏ ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా పెట్టించడం జరిగిందని, దానిని వారు సక్సెస్ఫుల్గా మన రాష్ట్ర మొత్తంలో ఉన్న స్కూల్స్ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ లలో శానిటరీ నాప్కిన్స్ సప్లై చేయడం జరిగిందని, దీనితోపాటు ఈ గిరిజన మహిళలు మరో అడుగు ముందుకు వేసి హైదరాబాదులో ఫుడ్ ప్రాజెక్ట్ తయారీ చేయడానికి ట్రైనింగ్ తీసుకొని వచ్చిన తర్వాత మిల్లెట్ బిస్కెట్లు తయారీ మొదలుపెట్టడం జరిగింది. దీనికి మంచి ఆదరణ లభించి ప్రతినెల 20 వేల రూపాయలు ఒక్కొక్కరు స్వయం ఉపాధి ద్వారా సంపాదించుకుంటున్నారని ఈ విషయాన్ని నేరుగా మన్ కి బాత్ లో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రశంసించడం చాలా సంతోషమని మీడియా ముఖంగా తెలియజేశారు.

# జూలై 5 న సిపిఐ మహాసభలు విజయవంతంగా చేయండి



మరికల్ మండల జూన్ 29ప్రుదయం ప్రతినిధి): కేంద్ర పరిధిలోని జిన్నారం గ్రామంలో ఆదివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 5 న మరికల్ మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో సిపిఐ మహాసభలు విజయవంతంగా చేయాలని ఆయన అన్నారు 78 సంవత్సరాలైనా ఇంకా పల్లెటూరులో అంటరానితనం పెత్తనం చెలాయిస్తున్నారని మరియు కులమత బేధాలు లేకుండా అందరు సమానమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో సూచించారని ఆయన అన్నారు ఈ సభకు సిపిఐరాష్ట్ర కార్యవర్గ బాల నరసింహ హాజరవుతారని ఆయన అన్నారు వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పాల్గొని సభను విజయవంతంగా చేయాలని ఆయన కోరారు అనంతరం జండా కార్యక్రమాలు ఉంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యవర్గ సభ్యులు వెంకటన్న మాసన్న జములన్న రాజు మన్నెమ్మ భాగ్యమ్మ రాఘవేందర్ రాము తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# చదువుల తల్లికి ఆర్థిక చేయూతనందించిన. భూక్యా సురేష్ నాయక్.



ఖమ్మం రూరల్ జూన్ 29ప్రుదయం ప్రతినిధి): ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ నివాసి అయినా పిట్టంపల్లి శ్రీ దివ్య లక్ష్మీ డాక్టర్ కావాలనే లక్ష్యం తో బాగా చదువుకుంది. అనుకున్నట్టుగానే తన లక్ష్య సాధనతో తను కలలు కన్న డాక్టర్ సీటును సంపాదించి హైదరాబాద్, ఘట్ కేసర్ లోని పనేనియా ఇన్స్టిట్యూట్ అఫ్ డెంటల్ సైన్స్ కాలేజీ లో దంత వైద్య విభాగంలో సీటు వచ్చింది. దంత వైద్య నిపుణురాలుగా విద్యానభ్యసిస్తున్న శ్రీ దివ్యకు తల్లి ఇటీవలే మరణించింది, తండ్రి రాపిడో నడుపుతూ కూతురిని ఎలాగైనా డాక్టర్ చేయాలనీ కష్టపడుతున్నారు. తనకు ఉన్న ఒక అన్న, శ్రీ దివ్య ట్యూషన్ చెబుతూ బి డీ ఎస్ సెకండ్ ఇయర్ వరకు కష్ట పడి చదువు చదివించారు. ప్రస్తుతం శ్రీ దివ్య మూడవ సంవత్సరం వైద్య విద్యకు ఖర్చులు బాగా అవటం వలన చదువు మానేసే పరిస్థితి వచ్చింది. ఈ విషయం తెలుసుకొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ నేనున్నాను అంటూ ముందుకు వచ్చి ఆమె చదువు పూర్తి అయ్యే వరకు తాను బాధ్యత తీసుకుంటాను అంటూ...ప్రతీ సంవత్సరం అయ్యే 80,000 వేల రూపాయలను తాను కాలేజీ కి కడతాను అని మాట ఇచ్చారు. చదువు తరువాత ఉండే ఇంటర్నషిప్ కోసం అయ్యే ఖర్చు కూడా తానే బరిస్తాను అని చెప్పారు. చెప్పటమే కాకుండా ఈ రోజు శ్రీ దివ్య కు తక్షణ సహాయం గా 40,000 వేల రూపాయలు నగదును మంత్రి పొంగులేటి క్యాంపు ఇంచార్జి శ్రీ తుంబురు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా ఆమెకు అందజేశారు.

అర్ధంతరంగా చదువు మానేసే వైద్య విద్యార్థికి ఆర్థిక భరోసా కల్పించిన భూక్యా సురేష్ నాయక్ ను కాంగ్రెస్ నాయకులు మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు. హరినాథ్ బాబు అభినందించారు. ఖమ్మం జిల్లాలో ఎవరికి ఏ సమస్య వచ్చిన నేనున్నాను అంటూ సహాయం అందించే గుణం ఉన్న సురేష్ నాయక్ కు పలువురు అభినందనలు తెలుపుతూన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, పి ర్ టీ యూ తెలంగాణ ఖమ్మం, భద్రాద్రి డిస్ట్రిక్ట్,ఇంచార్జి లు కొమ్మినేని. అనిల్ కుమార్,జావేద్,

చేతన ఫౌండేషన్ ముత్తినేని. సురేష్, సంగయ్య, శేషి రెడ్డి,నాగయ్య,అబ్దుల్, కృష్ణ, వెంకటేష్,వెంకటరమణనవీన్ మరియు మెఫీ మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్**

**ఇందిరమ్మ ఇల్లు రాజకీయ లబ్ధి కోసం కాకుండా అర్హులకు కేటాయించాలి**

**సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను**



పాలేరుజూన్ 29ప్రుదయం ప్రతినిధి): . తిరుమలాయపాలెం మండలం. జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్ట్ ) జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్ కార్మికులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక గజ్జల వెంకటయ్య భవనంలో పార్టీ సీనియర్ నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ కనీస వేతనం రూ 26000 ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, నెలకు కనీస పెన్షన్ రూ 9000 ఇవ్వాలని, కార్మిక వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని,

పెరుగుతున్న అధిక ధరలను నియంత్రించాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను ఆపివేయాలని, విద్యా వైద్యం ఫ్రీగా అందించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, కేంద్ర , రాష్ట్రా ప్రభుత్వాలల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, అటవీ హక్కుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని , తదితర 18 రకాల డిమాండ్స్ తో ఈ సమ్మె జరుగుతుంది అని ఈ సమ్మె జయప్రదానికి కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సమ్మె గ్రామీణ సమ్మెగా పిలుపునిస్తున్నట్లు, అన్ని గ్రామాల్లో సమ్మె విజయవంతం కావాలని ఆయన అన్నారు. ప్రతి కార్మికుడు కార్మికురాలు ఈ సమ్మె జయప్రదంలో కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని, ఇందులో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండకూడదని అన్నారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో ఆందోళన నిర్వహించి నిజమైన అర్హులకు ఇండ్లు వచ్చే విధంగా ఉద్యమిస్తామని ఆయన అన్నారు. ఈ మండల కమిటీ సమావేశంలో వేగినాటి మంగతాయారు, వశపొంగు వీరన్న, గురువులు, కోడి లింగయ్య, యశోద, లింగస్వామి, కొమ్ము నాగేశ్వరరావు, సైదులు, రాజశేఖర్, బాబు, ప్రసాద్, గాదె వరుణ్, ఉమేష్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# భారతదేశంలో భవిష్యత్తులో మాదిగల రాజకీయ పాత్ర కీలకం కావడం ఖాయం.

**వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మెస్పీ జాతీయ నాయకులు**



పాలేరు జూన్ 29ప్రుదయం ప్రతినిధి): భారతదేశంలో రానున్న కాలంలో మాదిగల రాజకీయ పాత్ర సామాజిక ఉద్యమాల విజయ సారథి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కీలకంగా నిలవటం ఖాయమని ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జ్ వంగూరు ఆనందరావు మాదిగ స్పష్టం చేసినారు వరంగల్ పట్టణ కేంద్రంలోని చింత మాదిగ బస్తీలో చింతబస్తీ మాదిగల మహాసభ మండల ఇంచార్జ్ గంగారపు మల్లన్న మాదిగ అధ్యక్షతన జరిగిన మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలు ఈ దేశంలో మహా శక్తివంతులని అదేవిధంగా మాదిగలను అంటరాని వాళ్ళగా మాట రానివాళ్ళుగా చిత్రీకరించిన ఈ భారతీయ కుల సమాజంలో అనేకమంది మహానుభావులు ఆనాటి జ్యోతిరావు పూలే సావిత్రి పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రావు అనేక పోరాటాలు చేసి సమాజంలోనే సమస్త వర్గాల ప్రజలకు విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాల్లో సరైన ప్రాతినిధ్యాన్ని కల్పించినటువంటి మహానుభావుల ఆశయ సాధనలో భాగంగానే ఈ రోజున మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు సాధించి ఆనాడు మాదిగ డప్పు కొట్టి , చెప్పుకుట్టి సమాజానికి ఎట్లా అయితే సేవ చేసి. నాడొ ఈనాడు ప్రధానంగా మందకృష్ణ మాదిగ రూపంలో ఈనాటి సమాజానికి అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించి సమాజానికి ఆ ఫలితాలు అందించిన ఘన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించిన అలుపెరగని పోరాటాలు నిర్వహించిన ఫలితంగానే అవి సాధ్యమైనా యని స్పష్టం చేసినారు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి జులై ఏడో తేదీ నాటికి 31 సంవత్సరాలు నిండితున్న శుభ సందర్భంలో ఒకపక్క ఎస్సీ వర్గీకరణ సాధనను సాధించుకొని మరోపక్క సాధించిన విజయాలకు సముచిత స్థానం కల్పిస్తూ భారతదేశంలోనే అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అవార్డును మందకృష్ణ మాదిగ గారికి కేంద్ర ప్రభుత్వంవర్తింపజేయటం ఈ 31 సంవత్సరాల విజయోత్సవ వేడుకలను కలగలుపు కొని జిల్లావ్యాప్తంగా ప్రతి పల్లెలో ప్రతి బస్తీలో మాదిగ దండోరా విజయ పతాకాలను ఈ విజయాలను మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించిన విజయ వీరులుగా దండోరా పతాకాలను సగౌరవంగా ఎగురవేయాలని ఆనందరావు మాదిగ పిలుపునిచ్చారు ఈ మహాసభలో ఎం ఎస్ పి వరంగల్ మండల ఇంచార్జ్ కల్లేపల్లి రమేష్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు శ్రేయోభిలాషులు ఉద్యమ తొలితరం మాదిగ ముద్దుబిడ్డలు యాదగిరి ప్రసాద్ మాదిగ లింగాల ఇమ్మానుయేల్ మాదిగ గద్దల రవికుమార్ మాదిగ కన్నెబోయిన ప్రమోద్ మాదిగ తాండ్ర కిరణ్ మాదిగ చింత శంకర్ మాదిగ చింతా రాజకుమార్ మాదిగ పోలేపాక రాజు మాదిగ పోలెపాక క్రాంతి కుమార్ మాదిగ దాట్ల ప్రశాంత్ మాదిగ పోలెపాక సంపత్ మాదిగ శ్రావణ్ మాదిగ సెలవేరు దేవా మారిగా చింత భవిత మాదిగ చింత అనిత మాదిగ చింత స్వర్ణ మాదిగ వైరుపాక సుజాత మాదిగ దౌడు కాంత మాదిగ చింత మల్లికాంబ మాదిగ దౌడు వజ్రమ్మ మాదిగ చింత చందన మాదిగ చింత సుభద్ర మాదిగ సబితా మాదిగ దౌడ్ సిరీ సమాధిగా పోలెపాక భాగ్యమ్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# నేడే మండల కేంద్రానికి మంత్రి పొంగులేటి రాక..



రాయపర్తి జూన్ 29 (ప్రుదయం ప్రతినిధి ) : మండల కేంద్రంలో నేడే డబల్ బెడ్ రూమ్ ప్రక్కన కోట్ల వ్యయంతో 20వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణ పనుల శంకుస్థాపనలకు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి , విచ్చేస్తున్న సందర్భంగా సభ ప్రాంగణాన్ని,సభ ఏర్పాట్లను పరిశీలి%శీ%చినఅధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మండల నాయకులు గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎండి ఉస్మాన్, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో నేడు పూరి జగన్నాథ్ రథయాత్ర



నారాయణపేట టౌన్ జూన్ 29(ప్రుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణంలో ఈ నెల 30 న సోమవారం హరే రామ హరే కృష్ణ మందిర్ ఆధ్వర్యంలో పూరీ జగన్నాథ రథయాత్ర ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆదిత్య నర్సింహ దాస్ స్వామి తెలిపారు. పట్టణంలో మొట్ట మొదటి సారిగా ఈ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 3 గంటలకు సరాఫ్ బజార్ లోని బాలాజీ మందిరం నుంచి రథయాత్ర ప్రారంభం అవుతుందని సెంటర్ చౌక్,వీర సావర్కర్ చౌరస్తా గుండా సత్యనారాయణ చౌరస్తా వరకు సాగుతుందని తెలిపారు. ఈ రథయాత్రలో ముఖ్య అతిథులుగా ఎంపి. డి కే. అరుణ,ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి,ముఖ్య వక్తగా వరదరాజ. దాస్ ప్రభుజీ పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా రథయాత్ర కరపత్రాన్ని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ, నర్సింహ దాస్, ఉమాకాంత్, శ్రీనివాస్ తదితరులు ఆవిష్కరించారు. పట్టణంలో మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్న జగన్నాథ రథయాత్ర లో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ప్రధాన కార్యదర్శి ఈవి శ్రీనివాసరావు ను సన్మానించిన హజ్ కమిటీ చైర్మన్



హనుమకొండ, జూన్ 29(ప్రుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, భువనగిరి ఇంచార్జ్ ఈ.వి. శ్రీనివాస్ రావు నియమితులైన సందర్భంగా ఆయనను తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ ఘులాం అఫ్జల్ బియాబానీ (జనాబ్ ఖుస్రూ పాషా) సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు బట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ అబూ భక్కర్ పాల్గొన్నారు

## మన్ కి బాత్ కార్యక్రమం...

### మండల బిజెపి నాయకులతో కలిసి వీక్షించిన మండల అధ్యక్షులు మల్యాల మారుతి



కోరుట్ల జూన్ 29 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనకి కార్యక్రమాన్ని మండల భారతీయ జనతా పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తల తో కలిసి వీక్షించిన మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి

## చలో నిజామాబాద్ బయలు దేరిన 22 వ వార్డు నాయకులు




కోరుట్ల జూన్ 29 (వుదయం ప్రతినిధి) నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం జాతీయ పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం రైతు సమ్మేళన సభకు విచ్చేస్తున్న కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా బహిరంగ సభకు కోరుట్ల పట్టణ 22వ వార్డు కౌన్సిలర్ మాడవేణి నరేష్ ఆధ్వర్యంలో బయలుదేరుతున్న వాహనాన్ని జండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాడవేణి నరేష్ తో పాటు బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్ బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు చిరుమళ్ళ ధనుంజయ్ భారతీయ జనతా యువమోర్చా పట్టణ అధ్యక్షులు కళాల సాయిచంద్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణప్రాసనకు రోజురోజుకు పెరుగుతున్న అపూర్వ స్పందన...

### స్వర్ణ ప్రాసన వల్ల అనేక ప్రయోజనాలు... స్వర్ణప్రాసన అమృతంలా పని చేస్తుంది... డాక్టర్ గంప లక్ష్మీ నరేష్

కోరుట్ల జూన్ 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల కోరుట్ల దేవా ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ లోనే కాకుండా ఇప్పుడు జగిత్యాలలో కూడా స్వర్ణపాసన సెంటర్ ను ప్రారంభించినట్లు డాక్టర్ గంప లక్ష్మీ నరేష్ తెలిపారు స్వర్ణపాసన శిబిరాన్ని ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున నిర్వహిస్తుంటారు



ఈ స్వర్ణ ప్రాసన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లలకు వినియోగిస్తున్నారు స్వర్ణప్రాసన యొక్క ప్రయోజనాలు మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్వను పెంచుతుందని రోగనిరోధక శక్తిని పెరుగుదలను పెంచుతుందని శారీర కణజాలాలను పునరుజ్జీవింప చేస్తుందని తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ నుండి రక్షణ కల్పిస్తుందని వెచ్చదనం జీర్ణక్రియ ఆకలిని ప్రోత్సహిస్తుందని ఇట్టి స్వర్ణ ప్రాసన శిబిరాన్ని శనివారం నిర్వహించగా స్థానిక పట్టణ పరిసర ప్రాంతాల నుండి సుమారు 200 మంది చిన్నారులు ఇట్టి స్వర్ణప్రాసన వినియోగించుకోవడం జరిగిందని తరచూ జలుబు దగ్గు బారిన పడటం జీర్ణక్రియ అస్వస్థలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణ ప్రాసన అమృతంలా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాసన చుక్కలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని కావున స్వర్ణ ప్రాసన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలియజేశారు ఇట్టి స్వర్ణ ప్రాసన వలన అనేక లాభాలు ఉన్నాయని గతంలో పూర్వీకులు దీనిని ఉపయోగించే వారిని ప్రస్తుతం డాక్టర్ ప్రభాకర్ ఆదేశాల మేరకు మళ్లీ ఇట్టి స్వర్ణ ప్రాసన కార్యక్రమాన్ని చేపట్టి చిన్నారులను ఆరోగ్యవంతులుగా చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు కావున కోరుట్ల జగిత్యాల పట్టణ ప్రజలే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకొవాలని మీ యొక్క పిల్లలకు తరచూ వచ్చే దగ్గు జలుబుల నుండి ఉపశయనం పొందడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు స్వర్ణప్రాసన వేయించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందిస్తారని ఆశిస్తున్నామన్నారు

## సోగ్రాభిని పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూన్ 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సోగ్రాభి కి గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరగగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి శోగ్రాభి ని పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు ఈ పరామర్శలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జేట్టి లింగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జలపతి రెడ్డి ఆకుల లింగారెడ్డి బెజ్జారపు శ్రీనివాస్ అబ్దుల్ ఆఫీస్ రంజిత్ సత్యనారాయణ పసుల కృష్ణ ప్రసాద్ విజయ్ మోబిన్ వాజిత్ ఆఫీసర్ అలీమ్ అప్రోచ్ మజీద్ రిజ్వాన్ సమీర్ ఆరిఫ్ నోమన్ కలీం ముదాసీర్ గాయస్ తదితరులు పాల్గొన్నారు

## ఊర చెరువు తూముకు షెట్టర్ బిగించండి సారు

బాన్సువాడ : కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామ ఊర చెరువు తూముకు షట్టర్ చెడిపోయి సంవత్సరం అయింది. గతంలో కూడా ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినచో వచ్చి తాడులతో కట్టినారు. ఇప్పుడు వర్షానికి చెరులోకి వచ్చిన నీరంతా వృధాగా పోతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే షట్టర్ బిగించాలని రైతులు కోరుకుంటున్నారు.

### రాథోడ్ సురేందర్ ను సత్కారించిన మాజీ జడ్పీటీసీ

ఎల్లారెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన రాథోడ్ సురేందర్ ను సదాశివనగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు సదాశివనగర్ సింగల్ విండో చైర్మన్ కమలాకర్ రావు సత్కరించారు. సదాశివనగర్ మండలం సజ్జ నాయక్ తండా కు చెందిన సురేందర్ గిరిజన అభివృద్ధికోసం అయన చేస్తున్న కృషి అభినందనీయం రాజేశ్వర్ అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం... తెలంగాణ జన సమితి...

### మెట్ పల్లిలో జరిగిన ఉమ్మడి జిల్లాల సమావేశం...

మెట్ పల్లి జూన్ 29 (వుదయం ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ జన సమితి పార్టీ పక్షాన పోటీ చేస్తామని ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాల ముఖ్య నాయకులు తేల్చి చెప్పారు. రాష్ట్ర పరిశీలకుల పర్య వేక్షణలో మెట్ పల్లి లోని కంతి మోహన్ రెడ్డి స్వగృహంలో గల పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల ముఖ్య నాయకులతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు పార్టీ పక్షాన ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ తో అలయన్స్ లో గానీ ఒంటరిగా గానీ పోటీ చేయడానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు తెలంగాణ రాష్ట్ర సాధన తో పాటు గత పదేండ్ల నిరంకుశ పాలనలో కూడా ఉద్యమ కారులుగా తెలంగాణ జన సమితి పార్టీ నేతలు కార్యకర్తలు చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేశారు గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేసిన తీరును వివరించారు ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాల్లో పోటీ చేసి తప్పకుండా గెలవబోయే స్థానాల వివరాలను రాష్ట్ర ఎన్నికల పరిశీలకులకు ఆయా జిల్లాల అధ్యక్షులు వివరించారు ఎంపిటిసి జడ్పీటిసి సర్పంచ్ మున్సిపల్ ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేయడమేనని నిర్ణయించారు స్థానికంగా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమయస్ఫూర్తితో పోరాటం చేస్తున్న పార్టీ నేతలను కార్యకర్తలను ఈ సందర్భంగా




అభినందించారు ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి పార్టీ ఎన్నికల సన్నాహక సబ్ కమిటీ నాయకులు కుంట్ల ధర్మార్జున్ గోపగాని శంకర్ రావు కంతి మోహన్ రెడ్డి నిజ్జన రమేష్ రాష్ట్ర నాయకులు ముక్కెర రాజు సర్దార్ వినోద్ కుమార్ జగిత్యాల సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు చుక్క గంగారెడ్డి బొజ్జ కనకయ్య ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ ఆరేపల్లి విజయ్ కుమార్ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు అరికెళ్ల స్రవంతి కరీంనగర్ జిల్లా కన్వీనర్ మోర గణేష్ కరీంనగర్ జిల్లా యువజన సమితి అధ్యక్షులు కర్రె సతీష్ యాదవ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్ నాయకులు కాట దశరథ రెడ్డి ఏశాల గంగారెడ్డి కంతి రమేష్ శనిగరపు అశోక్ వన్నెల శశి కుమార్ మ్యాన సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మహా న్యూస్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న

### మాదిగ జర్నలిస్ట్ ఫోరం నడికూడ మండల అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ చుక్క సతీష్

పరకాల జూన్ 29 (వుదయం ప్రతినిధి):ప్రజలకు-ప్రభుత్వాలకు ప్రతిపక్షాలకు మధ్య వారధిగా ఉంటూ, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే మీడియా కార్యాలయాలపై అమానుషంగా దాడి చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని, మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీనియర్ జర్నలిస్టు చుక్క సతీష్ తెలిపారు. మహా న్యూస్ కార్యాలయ పై జరిగిన దాడి సందర్భంగా ఆయన నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కష్టనష్టాలకోర్చి, వ్యయ ప్రయాసల కోర్చి, నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా చేస్తూ, ప్రజా సంక్షేమాలను గాలికి వదిలి దుష్ట రాజకీయాలు చేసే రాజకీయ నాయకుల బండారాలు బయట పెడుతూ, తమ జీవితం గురించి ఆలోచించకుండా ఎదుటివారి జీవితాలు బాగుండాలనే తపనతో 24 గంటలు పనిచేసే మీడియాపై గుండాల్లాగా దాడి చేయడం చాలా హేయమైన పిరికిపంద చర్య అని ఆయన



అభివర్ణించారు. మీడియాపై దాడి చేయడం చాలా హేయమైన చర్య అంటూ, ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛను హరించడమే, ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేసే వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని, లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. మహా న్యూస్ పై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే ప్రభుత్వం వారిని వదల వద్దని, వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాల్సిందేనని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. మీడియాపై గౌరవం ఉన్నవారు, ప్రజాస్వామ్యవాదులు, ప్రభుత్వ పెద్దలు తక్షణమే స్పందించి, పోలీస్ అధికారులు కూడా తక్షణమే స్పందించి దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.

# జులై ఏడున ఎమ్మార్పీఎస్ జెండాను ఘనంగా నిర్వహించాలి..

### మందకృష్ణ మాదిగ జన్మదిన ఘనంగా జరుపుకోవాలి. ఎమ్మార్పీఎస్ పర్వతగిరి మండల ఇంచార్జ్ గోలి సుధాకర్..





పర్వతగిరి, జూన్ 29(వుదయం ప్రతినిధి): వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సమావేశం నిర్వహించగా దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు పర్వతగిరి మండల ఇంచార్జ్ గోలి సుధాకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ.

.. ఈ దేశంలోనే వెనుకబడ్డ మాదిగ జాతిని సగర్వంగా తలెత్తుకొని నేను మాదిగ అని చెప్పుకునే విధంగా చేసిన ఎమ్మార్పీఎస్ జెండాను జులై 7వ తేదీన ఘనంగా నిర్వహించాలి. పీడిత వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదిన జరుపుకోవాలని పిలుపు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బొమ్మెర రాజు మాదిగ, జీడి గట్టయ్య మాదిగ, గబ్బెట చిరంజీవి మాదిగ, జీడి ప్రసాద్ మాదిగ, అనిల్ మాదిగ, గబ్బెట అశోక్ మాదిగ,
దెబ్బట కరుణాకర్ మాదిగ, గబ్బెట నవీన్ మాదిగ, బాష్పాక కరుణాకర్ మాదిగ, గబ్బెట నాగరాజు మాదిగ, తాళ్ల యాకయ్య జన్ను మోహన్ మాదిగ,ఇల్లందుల దూడలు మాదిగ, సంకినేని శ్రీనివాస్ మాదిగ, తాళ్ల చిన్న మాదిగ, గబ్బెట యాకోబు మాదిగ, సంకినేని నరేష్ మాదిగ, మేకరి రాజు మాదిగ, భాష్పాక శీను మాదిగ, దెబ్బేట ఏలియా మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# తండా బాట కార్యక్రమం లో భాగంగా గడప గడప కు బీఆర్ఎస్ పార్టీ




రాయపర్తి జూన్ 29 (వుదయం ప్రతినిధి ):మండలం అసలు కుంట తండా సూర్య తండా తండ గ్రామాలలో గ్రామంలో తండా బాట కార్యక్రమం లో భాగంగా గడప గడప కు బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు పలు బాధిత కుటుంబలు హలవత్ కిస్లీ, హలవత్ హేమ రామావత్ మున్నా హలవత్ బాస్ రామావత్ జెమిని సీత్య బాణ్య,సోని హలవత్ గంగ్య మునవత్ మంజుల మునవత్ వెంకమ్మ బానోత్ నంగ్రూ మాలోత్ బీజ్జా మునవత్ విజయ, సంతోష్ శాంతమ్మ దుర్గమ్మ మూడు జ్యోతి చక్రు ధరవత్ గోపి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబి పరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్,లి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూన మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, రామ్ చందర్, భాష బోయిన సుధాకర్, కుందూరు యాదగిరి రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, చందు లక్ష్మన్, ఉబ్బని మధు, ఐత జంపి, పిరని రాజు, గారే నరేష్,స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు మునవత్ నారాయణ, హలవత్ రమేష్లి, మాజీ సర్పంచ్ లిమూడు రవీందర్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల సమయంలో హామీ...

**6 నెలల్లో వల్లంపల్లి రోడ్డు వేయిస్తా..!**
**మంత్రి వాకిటి శ్రీహరి**

నారాయణపేట టౌన్ జూన్ 29(వుయం ప్రతినిధి) గడిచిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే ముందు ప్రస్తుత మక్తల్ ఎమ్మెల్యే, మంత్రి వాకిటి శ్రీ హరి వల్లంపల్లి రోడ్డును ఆరు నెలల లోపు వేయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చి నేడు ఆ హామీని మరిచిపోయినట్టు ఉన్నారని ఆ గ్రామ ప్రజలు అంటున్నారు. వల్లంపల్లి గ్రామంలో ఎన్నికల సమయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వాకిటి శ్రీహరి ఆ గ్రామ ప్రజలకు 6 నెలల లోపు రోడ్డు వేయిస్తానని హామీ ఇవ్వడంతో రోడ్డు వేస్తే రాకపోకలతో



పాటు గ్రామం అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతో ఊపిరి పీల్చుకున్న ఆ గ్రామస్తులు ఏకధాటిగా కాంగ్రెస్ కు ఓటు వేసి వాకిటి శ్రీహరిని ఎమ్మెల్యేగా గెలిచేందుకు కృషి చేశారని, ఆ గ్రామాన్ని ప్రస్తుతం మరిచిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు వేయాలని ఇచ్చిన హామీ మంత్రి పూర్తిచేయలేకపోతున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఎమ్మెల్యేగా గెలిచి 18 నెలలు అయ్యిందని ప్రస్తుతం మంత్రి అయినా కూడా నేటి వరకు ఆ రోడ్డు వైపు చూడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో చినుకు పడితే చాలు చిత్తడిగా రోడ్డు మారుతుందని గ్రామానికి చేరుకునే పరిస్థితులు లేవని ఇప్పటికైనా మంత్రి వల్లంపల్లి రోడ్డు వేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కోరుట్లలో బలమైన శక్తిగా అవతరించిన ఎంఐఎం...

## రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పై ఆకుపచ్చ జెండా ఎగరాలి...
## ఎంఐఎంలో చేరిన 250మంది యువకులు... సీనియర్ సిటీజన్స్...
## కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎంఐఎం నగర అధ్యక్షులు గులాం అహ్మద్ హుస్సేన్



కోరుట్ల జూన్ 29 (వుదయం ప్రతినిధి) రాబోయే స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మాణ పరంగా సంస్థాగతంగా కలిసికట్టుగా ఉండి రెట్టింపుగా బలోపేతం చేస్తే కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఆకుపచ్చ జెండా ఎగరడం ఖాయమని ఉమ్మడి ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్చార్జ్ కరీంనగర్ నగర అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్ ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం ఓ ఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో యువకులు సీనియర్ సిటిజన్స్ ప్రజలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు వారందరికీ ఎంఐఎం పార్టీ గులాం అహ్మద్ హుస్సేన్ పార్టీలో చేరిన యువకులకు పెద్దలకు ఎంఐఎం కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని కోరుట్లలో కనీసం 15స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటుతామని సూత్రప్రాయంగా చెప్పారు గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పని చేస్తామన్నారు ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు ఉమ్మడి జిల్లాలో మెట్ పల్లి రామగుండం పెద్దపల్లి జగిత్యాల గోదావరి ఖని సిరిసిల్ల హుజురాబాద్ కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ ల పరిధిలో తమ అధినేత ఆదేశాల మేరకు విస్తృతంగా ఎంఐఎంలో చేరికలు ఉంటాయన్నారు ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని దళిత అణగారిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు పార్లమెంట్ వేదికగా బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ దళిత పీడితుల పక్షాన పోరాడే నాయకుడన్నారు ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు కోరుట్ల ఎంఐఎం పట్టణ కమిటీ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు

ఈకార్యక్రమంలో కోరుట్ల ఎంఐఎం అధ్యక్షులు అబ్దుల్ రఫీ మాజీ కౌన్సిలర్ రేష్మ ఫర్జీన్, కార్యదర్శి వాజిద్ నాయకులు హాఫీజ్ ఖురేషీ రహీం అఖీల్ మెట్ పల్లి ఇమ్రాన్ పెద్దపల్లి రజియుద్దీన్ జగిత్యాల సురేష్ కరీం పార్టీలో చేరిన వారు ఎస్ఎంసి మాజీ చైర్మన్లు చాంద్ పాషా నాజీరా నిషాత్ మౌలాన సులేమాన్ ఖాస్మి తో పాటు 250మంది చేరారు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఈర్ష్య అసూయతో శ్రీధర్ బాబు పై విమర్శలు





జయశంకర్ భూపాలపల్లి జూన్ 29(వుదయం ప్రతినిధి) అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక ఈర్ష్య అసూయతో శ్రీధర్ బాబు పై విమర్శలు చేయడం సరికాదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చెల్లా తిరుపతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్ రావు,అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ పార్టీ మంథని ఇన్చార్జి పుట్ట మధు ఓర్చుకోలేకపోతున్నారని శ్రీధర్ బాబు పై కార్యకర్తలకు ఉన్న అభిమానాన్ని చూసి ఓర్వలేక మైండ్ గేమ్ ఆడే కార్యక్రమం పుట్ట మధు చేస్తున్నారని విమర్శించారు. మంథని నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిని చూసి తన ఉనికిని కోల్పోతున్నానేమో అనే ఆందోళనతో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కోట్ల రూపాయల నిధులు తెచ్చి మంథని ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారు మంథని ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తో మంథని ప్రజల హృదయాల్లో చిరకాలం నిలిచిపోయే స్థాయి శ్రీధర్ బాబుది అని అన్నారు. ఇటీవల మలహరి మండలం నుండి భూపాలపల్లి వరకు రోడ్డు మంజూరు చేయించారని ఇదే కాక మంథని ప్రాంతంలో పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారని రాబోవు రోజుల్లో కాటారం మహాదేవపూర్ మండలాల్లో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రయత్నాలు చేస్తున్నారని దీంతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పై కార్యకర్తలు అక్కసుతో ఉన్నారని పుట్ట మధు చెప్పడం సరికాదని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ను మంత్రి శ్రీధర్ బాబు కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన శ్రీధర్ బాబు చేసే అభివృద్ధిని అడ్డుకోలేరని ఇప్పటికే మంథని ప్రాంతం నుండి ఐదు సార్లు గెలిచి రాష్ట్ర మంత్రిగా అనేగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. ఇలాంటి అసత్యపు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాణి బాయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట సమ్మయ్య, ఆకుతోట సుధాకర్, అస్రార్, అయిత తిరుపతిరెడ్డి, నయుముద్దీన్, తన్నీరు రాఘవేంద్ర, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారిని పరిశీలించిన తెలుగుదేశం పార్టీ నాయకులు.......



కోదాడ టౌన్ జూన్ 29(వుదయం)కోదాడ నుండి హుజూర్నగర్ వెళ్లే ప్రధాన రహదారి బాలాజీ నగర్ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు పూర్తిగా డ్యామేజ్ అయ్యి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆదివారం తెలుగుదేశం పార్టీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు నాయకులతో కలిసి వెళ్లి రహదారిని పరిశీలించారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ రహదారిలో ముఖ్యంగా కూడలి వద్ద రోడ్డు నాణ్యత లేకపోవడంతో కోతకు గురై అస్తవ్యస్తంగా ఉండడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఆర్ అండ్ బి, సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తెదేపా పట్టణ అధ్యక్షులు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, గురవయ్య, కొల్లు సత్యనారాయణ,
సైదయ్య గౌడ్, నరసయ్య, గద్దే వెంకటేశ్వరరావు, మాదాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోట వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి : డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ.



మధిర జూన్ 29 (వుదయం ప్రతినిధి) షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో వసతి గృహ సంక్షేమ అధికారి గా పనిచేస్తూ, ఈ నెల 30వ తేదీన ఉద్యోగ పదవీ విరమణ చేయుచున్న రామన్నపాలెం బాలుర హాస్టల్ సంక్షేమ అధికారి కోట వెంకటేశ్వర్లు రిటైర్మెంట్ ఫంక్షన్ ఈరోజు మధిర లోని రెడ్డీ ఫంక్షన్ హాల్ లో,తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం,ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ మనం ఉద్యోగం లోకి వచ్చిన రోజే మన రిటైర్మెంట్ తేదీ కూడా నిర్ణయించబడుతుంది, ఈ మధ్యకాలంలో మనము ఏ విధమైన సేవలు అందించామో అదే మన చరిత్రగా ఉంటుంది. కోట వెంకటేశ్వర్లు ఏ స్థాయిలో ఉన్న విద్యార్థుల సంక్షేమం కొరకు నిరంతరం పాటు పడ్డారని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పేపర్స్ మొత్తం వారం రోజుల్లోగా పూర్తి చేసి వారికి అందిస్తామని, రిటైర్మెంట్ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని చెప్పారు. కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ, కోట వెంకటేశ్వర్లు నాలుగో తరగతి ఉద్యోగిగా మరియు వసతి గృహ సంక్షేమ అధికారిగా చాలా బాగా పనిచేశారని, పిల్లలను కన్న బిడ్డల్లా చూసుకున్నారని, వృత్తి ధర్మాన్ని తూచా తప్పకుండా పాటించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధిర సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు మహబూబాబాద్ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి, శివ భాస్కర్, టీఎన్జీవోస్ సత్తుపల్లి అధ్యక్షుడు సిహెచ్.కృష్ణ , హాస్టల్ వెల్ఫేర్ ఫోరం వైస్ ప్రెసిడెంట్ ఎస్.వెంకట్ రెడ్డి , జాయింట్ సెక్రెటరీ ఆర్.నాగరాజు, ఆఫీస్ సూపరింటెంట్ వెక్కిరాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అస్లాం ఖాన్, వసతి గృహ సంక్షేమ అధికారులు, శరత్ బాబు, అంజి బాబు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధారం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయశంకర్ భూపాలపల్లి జూన్ 29(వుదయం ప్రతినిధి) భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం బుద్ధారం గ్రామంలో ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవనాలకు అవసరమైన స్థలాలను ఈడబ్ల్యూఐడీసీ డీఈ రామకృష్ణ, ఏఈ జీవన్ కుమార్, గ్రామ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. అదేవిధంగా, పాఠశాల ప్రహరీ గోడ పునరుద్ధరణ పనులు, పాఠశాల ప్రాంగణంలో ఓపెన్ జిమ్, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు విద్యార్థులకు ఇతర మౌలిక వసతుల కల్పనల కొరకు అధికారులతో చర్చించారు. ఇట్టి అన్ని పనులకు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. త్వరలోనే ఇట్టి అన్ని పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు. బుద్ధారం గ్రామ బస్టాండు సెంటర్లో కొడవటంచ వెళ్లే దారిలో కొత్తగా నిర్మించనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆర్చి పనులకు సంబంధించి అధికారులతో చర్చించారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు

# కలయిక వాకర్స్ ఆధ్వర్యంలో లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి ఆషాడ బోనాల కార్యక్రమం విజయవంతం





మధిర జూన్ 29 (వుదయం ప్రతినిధి)మధిర కలయిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారికి క్లబ్ సభ్యులందరూ కలసి ఆషాడ బోనాలు మేకపోతుని తీసుకొని అమ్మవారి దేవాలయం చుట్టూ డప్పులతో ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకొని అమ్మవారి ఆశీస్సులుతీసుకున్నారు. దేవాలయం నుండి క్లబ్ సభ్యులందరూ వైపిఆర్ గార్డెన్ కు చేరుకొని అల్పాహారం తీసుకున్నారు. క్లబ్ సభ్యులందరూ ఆనందాన్ని పంచుకొని సరదాగా గడిపారు. కలయిక వాకర్స్ సభ్యులు అందరూ కలిసి విందు చేసిన తర్వాత డప్పులు వాయించుతూ కేరింతల గొడుతూ ఆనంద పరవశంతో చిందులు వేశారు. ఈ కార్యక్రమానికి సహకరించి సక్సెస్ చేసినందుకు క్లబ్ ప్రధాన కార్యదర్శి పరాంకుశం శ్రీనివాసరావుని, కన్నెదార చంద్రశేఖర రావు గారిని, కటికల వెంకట కృష్ణారెడ్డిని, మైలవరపు వీరభద్రంని, అప్పన లక్ష్మీనారాయణ దంపతులను కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుళ్ళ బాల కోటేశ్వరరావు మరియు క్లబ్ సభ్యులందరు కలసి సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ సభ్యులందరూ భారీగా హాజరై విజయవంతం చేసినందుకు క్లబ్ సభ్యులందరికి అధ్యక్షులు ఇరుకుళ్ళబాలకోటేశ్వరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కి,, శే దబ్బేట లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్నాయకులు..



పర్వతగిరి,జూన్ 29(వుదయం ప్రతినిధి): పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు చింత నెక్కొండ నివాసి దబ్బెట నరేష్ తల్లి కి,, శే దబ్బేట లక్ష్మి ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించగా వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చెసి మనోధైర్యాన్ని కల్పించిన మాజీ ఎంపీటీసీ సుహాసిని వాసు,
ఏబీ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య వీరన్న నాయక్. తౌడోజు రమేష్ రమేష్,ఘటిక మల్లయ్య వీరి వెంట గ్రామ పార్టీ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీడి ప్రసాద్, బొమ్మెర రాజు, దెబ్బేట నరసయ్య,బాష్పాక కర్ణాకర్ , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూరి జగన్నాథ రథయాత్ర ఉత్సవంలో అపశృతి..

పూరి: ఒడిశాలోని పూరిలో జరిగిన వార్షిక రథయాత్ర ఉత్సవంలో అపశృతి చోటుచేసుకుంది. ఈ రథయాత్ర ఉత్సవం సందర్భంగా 500 మందికి పైగా భక్తులు గాయపడగా, పలవురి పరిస్థితి విషమంగా ఉంది. నగరంలో జగన్నాథ రథాన్ని లాగడానికి పెద్ద ఎత్తున జనం తరలిరావడంతో ఈ సంఘటన జరిగినట్లు సమాచారం. ఈ రథయాత్ర సందర్భంగా కొంతమంది స్పృహ కోల్పోయినట్లు వచ్చిన వార్తలపై ఒడిశా మంత్రి ముఖేష్ మహాలింగ్ స్పందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. "అధిక తేమ కారణంగా, ఒకరు లేదా ఇద్దరు భక్తులు కుప్పకూలిపోయారు. రెస్క్యూ బృందాలు వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆలయ ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. గాయపడిన వారికి వెంటనే ప్రాథమిక చికిత్స అందించారు. అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించా. ఆసుపత్రిని కూడా సందర్శిస్తాను" అని పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

-ఏఎస్ డబ్ల్యూఓ రవీందర్



లక్షెట్టిపేట, జూన్ 29 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ ఉద్యోగులకు ఉ ద్యోగ విరమణ సహజమని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో నిర్వహించిన ఉద్యోగి పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే క్రమంలో ప్రతి ఉద్యోగి ఎంతో కష్టపడి పనిచేయాల్సి ఉంటుందన్నారు. అంకిత భావంతో సుమారు 35 ఏండ్లు సర్వీస్ ను పూర్తి చేసుకోవడంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురుకోవాల్సి ఉంటుందన్నారు. హాస్టల్ విద్యార్థులకు బోనగిరి సుక్కమ్మ అందించిన సేవలు మరువలేనివన్నారు. అంతకుముందు ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం ముఖ్యంగా వసతి గృహ విధుల నిర్వహణ కత్తిమీద సాము అని వివరించారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించే క్రమంలో వంట మనిషి బాధ్యత ఎంతో ముఖ్యమైనదని వివరించారు. అనంతరం సుక్కమ్మ – లింగయ్య దంపతులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారులు రాజు, రాజ గోపాల్, శ్రీనివాస్, కిషోర్,ప్రశాంత్, కుమార్, సునీత రాణి, సద్గుణ, గోపాల్, వసతి గృహ సిబ్బంది జానీ,రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన పథకం.

### నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఉపాధి అవకాశాల కల్పన.

### ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు.



పరకాల జూన్ 29 (వుదయం ప్రతినిధి): దీన్ దయాల్ ఉ పాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన పథకంలో భాగంగా పరకాల మండల పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ ఉపాధి మేళా నిర్వహించడం జరుగుతుందని పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు.

పరకాల మండల పరిధిలోని గ్రామాలకు సంబంధించిన నిరుద్యోగ యువతీ యువకులు జూలై 1వ తేదీ ఉదయం 10 గంటలకు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు మరియు రేషన్ కార్డు ఆధార్ కార్డు తీసుకొని హాజరు కావలసినదిగా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందులో ఎంపికైన వారికి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డి డి యు జి కే వై పథకం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఈజీ ఎం ఎం శాఖ సంయుక్తంగా శ్రీ టెక్నాలజీ వరంగల్ ఆధ్వర్యంలో వేర్ హౌస్ అసోసియేటెడ్ కోర్సుతోపాటు కంప్యూటర్ ట్రైనింగ్ అండ్ స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ పర్సనల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇవ్వబడునని శిక్షణ కాలంలో ఉ చిత భోజనము మరియు వసతి యూనిఫామ్ 3000 రూపాయల స్కాలర్షిప్ , నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరియు రాష్ట్ర ప్రభుత్వం ఈజీ ఎం ఎం సర్టిఫికెట్ ఇవ్వబడునని తెలిపారు . శిక్షణ అనంతరం ప్రముఖ కార్పొరేట్ కంపెనీల యందు ఉద్యోగ అవకాశం కల్పించబడుని పూర్తి వివరాల కోసం ఈ నెంబర్ లలో కూడా సంప్రదించాలని తెలిపారు
9849131050, 9642141539 పరకాల మండల పరిధిలోని నిరుద్యోగ యువత ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా యంపీడీఓ పెద్ది ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.


## ఐదవ శక్తి పీఠం అయినా అల్లంపూర్ జోగులాంబ అమ్మవారికి బోనాలు సమర్పించిన భక్తులు..



(అలంపూర్ జూన్ 29 వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లాలోని వెలసినఐదవ శక్తిపీఠం అయినా అలంపూరు జోగులాంబ అమ్మవారికి హైదరాబాద్ మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు సుమారు 500 మంది భక్తులు వచ్చారు. ఈ సందర్భంగా వారు ఆదివారం జోగులాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఒక వెండి బోనం,50 బోనాలతో సుమారు 500 మంది మహిళలు పాల్గొన్నారు. అలంపూర్ పట్టణంలోని పురవీధుల గుండా వివిధ రూపాలలో డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ సాగారు...

## నేడు శాంతి దివాస్ దీక్ష ను జయప్రదం చేయండి..

### తెలంగాణ ఉద్యమకారుల వరంగల్ ఉమ్మడి జిల్లా మీడియా కన్వీనర్ ఆరేపల్లి మోహన్..



పర్వతగిరి,జూన్ 29(వుదయం ప్రతినిధి): పర్వతగిరి మండలం లో ఉద్యమకారుల వరంగల్ ఉమ్మడి జిల్లా మీడియా కన్వీనర్ మాట్లాడుతూ నేడు జూన్ 30 సోమవారం హనుమకొండ ఏకశిలా పార్కు నందు జరిగే శాంతి దివాస్ దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యమకారులకు పిలుపునిచ్చారు అరేపల్లి మోహన్ మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారులను గుర్తించి నందు 250 గజాల ఇంటి స్థలాన్ని పెన్షన్లు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

## అక్రమంగా మట్టి రవాణా పట్టించుకోని అదికారులు..



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ పట్టణంలో బతుకమ్మ చేరువు నుండి అక్రమంగా మట్టి రవాణా జోరుగా సాగుతుంది అదికారుల నుండి ఎలాంటి పరిమీషన్ లేకుండా వందల ట్రాక్టర్లు తో మట్టి రవాణా చేస్తున్నారు.. పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో మట్టి దందా జరుగుతున్న ఎవరూ పట్టించుకోకపోవడం గమనార్హం.. డోర్నకల్ పట్టణానికి చెందిన అధికార పార్టీ నాయకుడు మట్టి దందాకు పాల్పడుతున్నారు. అదికారులు అతని మీద చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.. అలాగే పలువురు డోర్నకల్ లో ప్రభుత్వ భూములు చెరువులు కుంటలు చెరువు శిఖం భూములు రియల్ ఎస్టేట్ కాపాడు కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి పోలీస్ స్టేషన్ ఎమ్మార్వో ఆఫీస్ ఎంపీడీవో ఆఫీస్ మున్సిపాలిటీ ఆఫీస్ పైరవలు చేస్తూ చలామణి అవుతున్నారు వీరిపై వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారు

## లక్షెట్టిపేటలో జర్నలిస్టుల నిరసన



లక్షెట్టిపేట, జూన్ 29 (వుదయం ప్రతినిధి): హైదరాబాద్ లోని మహాన్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని లక్షెట్టిపేటలో జర్నలిస్టులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.అంబేద్కర్ చౌక్ నుంచి పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ తీసి దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. మహా న్యూస్ కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. సమాజం కోసం పనిచేసే మీడియాపై దాడి చేయడం చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. జర్నలిస్టులు, మీడియా కార్యాలయాలపై దాడులు నిత్యకృత్యంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతరం దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చింత అభినయ్, పాత్రికేయులు రాజేశ్వర్,కుమార్,రమేష్, వై శ్రీనివాస్, పి.సత్యనారాయణ,ఎన్ సంతోష్, వి.రాజు,ఎర్రం. తిరుపతి,మనోజ్,అహ్మద్,బుర్ర శ్రీనివాస్, సోక్ రెడ్డిస్, మహేందర్, అనిల్, షారుక్, వినీత్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల దీక్షకు మద్దతునివ్వండి

జయశంకర్ భూపాలపల్లి జూన్ 29(వుదయం ప్రతినిధి) తెలంగాణ ఉద్యమకారుల దీక్షకు మద్దతు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అయుబుద్దిన్, దేవేందర్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేపట్టిన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ సోమవారం జూన్ 3వ తేది ఉదయం 10 గంటలకు మహాదేవపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో, వివేకానంద స్వామి విగ్రహానికి సమీపంలో శాంతియుతంగా కొనసాగే దీక్షలలో తెలంగాణ ఉద్యమకారులు పాల్గొనవలసిందిగా కోరుతున్నాం అని అన్నారు. దీక్షలకు అన్ని పార్టీల రాజకీయ నాయకులు, యువజన సంఘాల నాయకులు, ప్రముఖులు, విద్యావేత్తలు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు.

## మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షుడు.



ఖానాపురం జూన్ 29(వుదయం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జాటోత్ రమేష్ నానమ్మ జాటోత్ మంగమ్మ(95) అనారోగ్యంతో శనివారం మృతి చెందగా మృతదేహాన్ని ఆదివారం ఉదయం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బందారపు శ్రీనివాస్ గౌడ్, సొసైటీ పర్సన్ నెంబర్ సొంటి లక్ష్మణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుస అశోక్ యాదవ్, జాటోత్ సదర్ లాల్, జాటోత్ బాలునాయక్, పోతరాజు కట్టయ్య, జేరిపోతుల కుమారస్వామి, శీలం బిక్షపతి, నాలం ఉపేందర్, జంపయ్య, ఫకీరా, జాటోత్ రామన్న, బోడ చందు తదితరులు పాల్గొన్నారు.

## వాహన లైసెన్సుల అవినీతితో ప్రమాదాల్లో ప్రజలు



పెద్దపల్లి జిల్లా జూన్, 29, (వుదయం) ప్రతినిధి:తెలంగాణలో వాహన లైసెన్సుల జారీ ప్రక్రియ బ్రోకర్ల చేతుల్లోకి వెళ్లిపోయినట్టు ఆరోపణలు వెలువడుతున్నాయి. ఆర్టీఓ కార్యాలయాల్లో పరీక్షలు లేకుండా డబ్బు చెల్లించి లైసెన్సులు తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. దీంతో అనర్హులు వాహనాలు నడుపుతూ రోడ్లపై ప్రమాదాలకు కారణమవుతున్నారు.బ్రోకర్ల ఆధిపత్యంరెండు మూడు వేల నుంచి ఐదువేల రూపాయలు వరకు చెల్లిస్తే, సరైన పరీక్షలు లేకుండానే లైసెన్సులు వచ్చేస్తున్నాయి. బ్రోకర్ల ఆధ్వర్యంలో ఇది ఓ వ్యాపారంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రమాదాలకు కారణంనైపుణ్యం లేని డ్రైవర్లు రోడ్లపైకి రావడంతో ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ పెరుగుతోంది.ప్రభుత్వ చర్యలు ఎక్కడ?బ్రోకర్ల వ్యవస్థపై ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం, మీడియా కూడా పట్టించుకోవడం లేదన్న అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. డ్రైవింగ్ లైసెన్సుల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని కోరుతున్నారు.సూచనలు మార్గం ఇదేఆర్టీఓ కార్యాలయాల్లో బ్రోకర్ల ప్రాబల్యాన్ని పూర్తిగా తొలగించాలి.లైసెన్సుల ప్రక్రియను డిజిటలైజ్ చేసి, ప్రతి దశలో పర్యవేక్షణ ఉండాలి.నైపుణ్య పరీక్షలు గట్టి చేయాలి.అక్రమాలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.అవినీతి వల్ల ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడకూడదన్నదే ప్రజల విజ్ఞప్తి. ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## అర్ధరాత్రి పోలీస్ విధులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



గద్వాల్ జూన్ 29 (వుదయం ప్రతినిధి) రాత్రి వేళల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించే పెట్రోలింగ్ , బ్లూ కోల్ట్స్, బీట్ డ్యూటీ లను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు నిన్నా అర్ధ రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా గద్వాల్ పట్టణం లోని వై ఎస్ ఆర్ చౌక్, న్యూ బస్ స్టాండ్, కృష్ణ వేణి చౌక్ ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు చేసి పెట్రోలింగ్, బీట్, బ్లూ కోల్ట్స్ డ్యూటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా విధులలో ఉన్న అధికారులతో, సిబ్బంది తో ఎస్పీ మాట్లాడుతూ అర్ధ రాత్రి రోడ్లమీదకు వారిని తనిఖీలు చెయ్యాలని, అనుమానాస్పద వ్యక్తులను ఫ్రింగర్ ప్రింట్ ద్వారా పాపిలన్ డివైస్ లో చెక్ చెయ్యాలని అన్నారు. ప్రతి వాహనదారుడిని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చెయ్యాలని, వాహనాలను తనిఖీ చెయ్యాలని ఆదేశించారు. లాడ్జీలలో తనిఖీలు చేపట్టి కొత్తగా ఉండే వారి వివరాలు పరిశీలించాలని, బీట్ సిబ్బంది కాలనీలలో విస్తృతంగా తిరగాలని, ప్రాపర్టీ నేరాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎస్పీ వెంట డీఎస్పీ సీఐ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలకు 40 బెంచీలు అందజేత





పెద్దపల్లి జిల్లా జూన్ 29(వుదయం ప్రతినిధి): శ్రీరాంపూర్ ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకి 40 బెంచీలను విసాఖ చారిటబుల్ ట్రస్ట్ అందజేసింది. ఈ మేరకు ఆదివారం స్కూల్ తరగతి గదుల్లో బెంచీలను ఏర్పాటు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం, పిల్లలు నేలపై కూర్చునే పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, విషయం అధికారులకు లేఖ ద్వారా తెలియజేశారు. దానికి స్పందనగా బెంచీలు పంపించారు.ఇది గతంలో శ్రీరాంపూర్ ఎస్సీ కాలనీ పాఠశాలలో పనిచేసిన సమయంలో కూడా అదే ట్రస్ట్ నుంచి 30 బెంచీలు, ఎన్టీపీసీ రామగుండం నుంచి రూ.40 వేల విలువైన డెస్క్ బెంచీలు తెప్పించిన అనుభవాన్ని ఆయన గుర్తుచేశారు.ఈసందర్భంగా విశాఖ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు, అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అందరి సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు.

## రేచినిలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



బెల్లంపల్లి,జూన్ 29 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలం రేచినీలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లికి డప్పు చప్పుళ్ల, నడుమ బోనాలు శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండా అమ్మవారి ఆలయానికి చేరుకొని మొక్కులు సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏటా పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ గా వస్తుందని అన్నారు. అలాగే ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రమేష్, బీమయ్యా, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ గౌడ్, వెంకగౌడ్, మధు, శివ శ్రీను,తిరుపతి మల్లేశం, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జులై 1నుండి పాలెం డిగ్రీ కళాశాలలో ఎప్ సెట్ ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ దృవపత్రాల పరిశీలన

### కౌన్సిలింగ్ చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు



నాగర్ కర్నూల్ జూన్ 29(వుదయం ప్రతినిధి) జులై 1 నుండి 4 వరకు జిల్లాలోని బిజినపల్లి మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(ఎ)లో ఎప్ సెట్– 2025 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ధృవపత్రాల పరిశీల ప్రారంభమవుతుందని ఆ కళాశాల ప్రిన్సిపల్, కౌన్సిలింగ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఎప్ సెట్– 2025 ప్రవేశ పరీక్ష రాసి అర్హత సాధించిన విద్యార్థులు ఆన్లైన్ లో స్లాట్ బుక్ చేసుకుని ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాలని తెలిపారు. ఈ దృపత్రాల పరిశీలనకు హాజరయ్యే విద్యార్థులు ఎప్ సెట్ 2025 ర్యాంక్ కార్డు, ఆధార్ కార్డు, ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హతల సర్టిఫికెట్, ఎస్ ఎస్ సి మార్కుల మెమో,4 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు బోనఫైడ్ సర్టిఫికెట్లు, టిసి, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కులం ధ్రువీకరణ పత్రం, స్థానిక ధ్రువీకరణ పత్రం అన్నీ రెండు జతల జిరాక్స్ పత్రాలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తమ వెంట తీసుకురావాలని తెలిపారు.

ఈ దృవపత్రాల పరిశీలన జులై 4 వరకు కొనసాగుతుందని అన్నారు.

## వర్ధన్నపేటలో సిఐటియూ విస్తృత స్థాయి సమావేశం..

### జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి... –జిల్లా సిఐటియు అధ్యక్షులు మొహమ్మద్ బషీర్...



పర్వతగిరి, జూన్ 29(వుదయం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిగండించాలని పెట్టుబడ్డిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే విధంగా తీసుకొచ్చిన లేబర్ కోల్డ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సమ్మెనే విజయవంతం చేయాలని సిఐటియు వరంగల్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ బషీర్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున వర్ధన్నపేట భారతి కళా సమితి ఆవరణలో సిఐటియు పర్వతగిరి వర్ధన్నపేట రాయపర్తి మండలాల వివిధ రంగాలకు చెందిన కార్మికులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు, జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ బషీర్ హైమద్, జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మల సాంబయ్యలు మాట్లాడారు. కార్మిక వర్గం ఎన్నో సంవత్సరాలకు ఉంది సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తెచ్చిన కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించి వాటిని రద్దు పరచాలని అన్ని కార్మిక సంఘాలు అన్ని ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చిందని వారు తెలిపారు వివిధ రంగాలకు చెందిన కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు, గోపి ,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రేణుక చైతన్య, అన్నపూర్ణ ,భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం నాయకులు, సుంకరి బిక్షపతి, అక్బర్ దుస్స రంజిత్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్, ప్రాజెక్టు అధ్యక్షులు, కరిమిళ్ల పద్మ, జిల్లా స్వరూప, రేణుక, భారతి,అరుణ,రజిత, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చైతన్య, వర్ధన్నపేట మండల సభ్యులు అన్నపూర్ణ , మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఓర్సు మల్లమ్మ సేన పెల్లి రజిత కాంతమ్మ పలు సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

## అయిజ మండల మదాసి/మదారి కురువ కన్వీనర్ గా కె.పి.రాజేష్





అలంపూర్ జూన్ 29 (వుదయం ప్రతినిధి) జోగులంబ గద్వాల జిల్లా అయిజ మండలం కేంద్రంలో అదివారం నాడు మదాసి/మదారి కురువ సంఘం సమావేశం జిల్లా కమిటీ అద్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప్పల్ క్యాంప్ కు చెందిన కె.పి.రాజేశ్ ను మండల కన్వీనర్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ మన కుల పత్రాలు రెవెన్యూ అధికారులు ఇవ్వనందున ఆర్థికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, సామాజిక పరంగా ఎంతో నష్టపోయామని తెలిపారు. త్వరలో మండల కమిటీ ఏర్పాటు చేసుకొని కులాపత్రాల కొరకు నిరంతరం పోరాడుదామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ జాతీయ ఎస్సీ కమిషన్ ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసి మెమో నెంబర్ 1268 ప్రకారం [redacted] చేస్తున్నారు. కానీ ప్రతి సారి ఈ ప్రక్రియను ఎమ్మార్పిఎస్ నాయకులు అడ్డుకోవడం జరుగుతుంది. మా హక్కులను అడ్డుకోవడం సముచితమైన పని కాదు. మీరు ఎస్సి బి లో వున్నారు మేము ఎస్సి సి కేటగిరీలో ఉన్నాము. మాకు ఎవరితో ఎటువంటి శత్రుత్వం లేదు. మీరు ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు మా విషయంలో ఎటువంటి అభ్యంతరాలు తెలుపుతున్నారో వాటిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నిజంగా న్యాయమైన విషయాల కోసం పోరాటం చేస్తుంటే ఈ అంశంపై బహిరంగంగా మాట్లాడడానికి, చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ తిక్కయ్య, వైస్ ప్రెసిడెంట్ రామాపురం తిక్కయ్య, ఉపాధ్యక్షుడు తనగల మధు,జాయింట్ సెక్రటరీ రాజోలి మల్లికార్జున్, కోశాధికారి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి రవిప్రకాష్, [redacted]లజులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షునిగా గాండ్ల సమ్మయ్య ఎన్నిక.



రామకృష్ణాపూర్/జూన్ 29(వుదయం ప్రతినిధి) క్యాతనపల్లి మున్సిపాలిటీ లో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక బీమా గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీని ప్రకటించారు నిర్వాహకులు.

అధ్యక్షులుగా గాండ్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా అలుగుల సత్తయ్య, కోశాధికారిగా మేకల సురేందర్ నియమితులయ్యారు. గౌరవ అధ్యక్షులుగా రామిడి కుమార్, ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి సుధాకర్, ఆత్మకూరి మహేందర్, పానుగంటి సత్తయ్య, అసరవెల్లి సత్యనారాయణ, ముఖ్య సలహాదారుడుగా పల్లె రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంఘంలో ఎలాంటి సమస్యలు ఉన్న సంబంధిత బాధ్యులకు తెలియ జేస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిధిలోని మున్నూరు కాపు కుల బంధువులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలి డిజిటల్ హైవే

జాతీయ రహదారుల రూపు మారుతోంది. వాహనదారులు రయ్ రయ్‌మని దూసుకెళ్లేలా సువిశాలమైన రోడ్లు అందుబాటులోకి వచ్చాయి. ముమ్ముందు ఇవి స్మార్ట్‌రూపు సంతరించుకోబోతున్నాయి. తాజాగా దిల్లీ-గురుగ్రామ్‌ను కలిపే ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఏఐ సాయంతో పనిచేసే అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అందుబాటులోకి తెచ్చారు. దీన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ ఏటీఎంఎస్ రూపుదిద్దుకుంది. ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ దీన్ని అభివృద్ధి చేసింది. దీన్ని అమలు చేసే బాధ్యత ఎన్‌హెచ్‌ఏఐ చూస్తుంది. ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేతో పాటు ఎన్‌హెచ్-48పై 28 కిలోమీటర్ల మేర అత్యాధునిక నిఘా వ్యవస్థను జోడించారు. మొత్తంగా 56.46 కిలోమీటర్ల మేర రహదారిపై ఈ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. తద్వారా దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత స్మార్ట్ ట్రాఫిక్ సిస్టమ్ కలిగిన డిజిటల్ హైవేగా ఈ రహదారి గుర్తింపు పొందింది. ట్రాఫిక్ మానిటరింగ్, ప్రమాదాల గుర్తింపు ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం.



**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే..**

ఈ రహదారిపై సీటు బెల్టు ధరించకుండా ప్రయాణిస్తే అత్యాధునిక కెమెరాలు టక్కున పట్టేస్తాయి. ట్రిపుల్ రైడింగ్, పరిమితికి మించిన వేగం వంటి 14 రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలను ఈ ఏటీఎంఎస్ వ్యవస్థ పసిగడుతుంది.

ఈ అత్యాధునిక వ్యవస్థకు NIC ఇ-చలాన్ పోర్టల్ కూడా అనుసంధానమై ఉంటుంది. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత పోలీసు అధికారులకు ఆ సమాచారం చేరవేస్తుంది.

రోడ్డు భద్రతపై ఎన్‌హెచ్‌ఏఐ అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. ఏటీఎంఎస్ ద్వారా రోడ్డు వినియోగం, రహదారి భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.

ఈ రహదారిపై ఒక్కో కిలోమీటర్‌కి ఒకటి చొప్పున మొత్తం 110 హై రిజల్యూషన్ పీటీజడ్ కెమెరాలను అమర్చారు. ఇవి 24 గంటలూ రహదారిపై నిఘా ఉంచుతాయి.

ఏటీఎంఎస్ అనేది ఐదు రకాల వ్యవస్థలు ఉంటాయి. ట్రాఫిక్ మానిటరింగ్, ప్రమాదాల వీడియోల చిత్రీకరణ, వాహన వేగం, వివిధ సందేశాలతో కూడిన సైన్ బోర్డులు, సెంట్రల్ కంట్రోల్ రూమ్ వంటివి ఇందులో ఇమిడి ఉంటాయి.

ఇందులోని కమాండ్ సెంటర్ అనేది డిజిటల్ బ్రెయిన్‌గా వ్యవహరిస్తుంది. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే స్థానిక, జాతీయ రహదారి సిబ్బందికి సమాచారం అందిస్తుంది. దట్టమైన పొగమంచు ఏర్పడడం, రహదారిపై అడ్డంకులు ఏర్పడినప్పుడు, రహదారులపైకి జంతువుల ప్రవేశించినప్పుడు సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేస్తుంది.

ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై అమలు చేసిన ఈ ఆటోమేటెడ్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై అమలు చేయాలని కేంద్రం యోచిస్తోంది. అదే జరిగితే మన జాతీయ రహదారులు మరింత ఆధునికతను సంతరించుకోనున్నాయి.

# బయో ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటు ఇక మరింత ఈజీ

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో బయో ఎనర్జీ విస్తరణకు మరింత ఊతమిచ్చేలా వేగంగా చర్యలు చేపడుతున్నారు. కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ శనివారం దీనికి సంబంధించి సవరించిన మార్గదర్శకాలను ప్రకటించింది. మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పనితీరు ఆధారిత పర్యావరణ వ్యవస్థను సృష్టించడమే లక్ష్యంగా కొత్త సవరణలను తీసుకొచ్చారు. జాతీయ బయోఎనర్జీ కార్యక్రమం కింద వ్యర్థాల నుండి శక్తి ని ఉత్పత్తి చేసే కార్యక్రమానికి ఇవి ఎంతో సహకరిస్తాయి. కొత్తగా తెచ్చిన సవరణలు వల్ల ఉపయోగం ఏంటంటే, ఈ ఫ్లాంట్స్ పెట్టాలనుకునే వాళ్లకి ఫ్రేమ్‌వర్క్ ప్రక్రియ సులభతరమవుతుంది. ఈ ప్రాజెక్టులు పెట్టడానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని వేగంగా అందిస్తారు. ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలకు, ముఖ్యంగా సూక్ష్మ, చిన్న ఇంకా మధ్య తరహా సంస్థలకు ఫ్రెండ్లీ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ క్రియేట్ చేయడమే దీని ప్రధాన లక్ష్యం.



అంతేకాక, ఈ సవరించిన మార్గదర్శకాలు, ప్లాంట్ల ఏర్పాటుకు డాక్యుమెంటేషన్ వర్క్‌ని బాగా తగ్గిస్థాయి. తద్వారా ప్లాంట్ల ఏర్పాటుకు అనుమతులు త్వరితగతిన వస్తాయి. కంప్రెస్డ్ బయోగ్యాస్ బయోగ్యాస్, విద్యుత్ ఉత్పత్తిని మెరుగుపరచడానికి ఈ సవరణలు వీలు కల్పిస్తాయి. తద్వారా 2070 నాటికి నికర-సున్నా ఉద్గారాలను సాధించాలనే భారతదేశ లక్ష్యం చేరుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. బయో ఎనర్జీ అనేది జీవ సంబంధమైన (బయోమాస్) పదార్థాల నుండి ఉత్పత్తి అయ్యే శక్తి. ఇది పునరుత్పాదక శక్తి వనరు, ఇది మొక్కలు, చెట్లు, వ్యవసాయ వ్యర్థాలు, జంతు వ్యర్థాలు, ఇంకా ఇతర సేంద్రీయ పదార్థాల నుండి తయారవుతుంది. ఆయా పదార్థాలను దహనం, లేదా ఇతర ప్రక్రియల ద్వారా శక్తిగా మార్చవచ్చు.

**బయో ఎనర్జీ రకాలు:**

బయోఫ్యూయల్స్: బయోఎథనాల్, బయోడీజిల్ వంటివి, ఇవి రవాణా కోసం ఉపయోగించబడతాయి.

బయోగ్యాస్: సేంద్రీయ వ్యర్థాల నుండి ఉత్పత్తి అయ్యే మీథేన్ వాయువు, వంట ఇంకా విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడుతుంది.

బయోమాస్ ఎనర్జీ: చెక్క, వ్యవసాయ అవశేషాలు, లేదా ఇతర సేంద్రీయ పదార్థాలను దహనం చేసి వేడి లేదా విద్యుత్ ఉత్పత్తి చేయడం.

ప్రయోజనాలు:

పునరుత్పాదకం మరియు పర్యావరణ అనుకూలమైనది.

ఫాసిల్ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

వ్యర్థాలను ఉపయోగించడం ద్వారా వ్యర్థ నిర్వహణకు సహాయపడుతుంది.

**ఉదాహరణలు:**

చెరకు నుండి బయోఎథనాల్ తయారీ.

గోబర్ గ్యాస్ ప్లాంట్ల ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తి.

# 20 ఏళ్ల తర్వాత థాక్రే బద్రర్స్ రీయూనియన్.. దేనికి సంకేతం?

మహారాష్ట్ర రాజకీయాల్లో త్వరలో కీలక పరిణామం చోటు చేసుకోబోతోందా?. రాజకీయంగా తీవ్ర విభేదాలతో రెండు దశాబ్దాలపాటు దూరంగా ఉన్న సోదరులు ఉద్దవ్ థాక్రే, రాజ్ థాక్రే.. ఒకే వేదికను పంచుకోబోతుండడమే ఇందుకకారణం. ఈ బ్రదర్స్ రీయూనియన్‌పై ఇప్పుడు మరాఠానాట ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) కింద త్రిభాషా సూత్రం అమలులో భాగంగా.. పాఠశాలల్లో హిందీని తప్పనిసరి చేయడాన్ని నిరసిస్తూ విపక్షాలు జులై 5వ తేదీన నిరసనకు పిలుపు ఇచ్చాయి. ఈ కార్యక్రమానికి శివసేన ఉద్దవ్ థాక్రే వర్గం(యూబీటీ), మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్‌ఎస్) అధినేతలు మద్దతు ఇవ్వబోతున్నారు. ఈ విషయాన్ని 'ఎక్స్' పోస్టులో శివసేన (యూబీటీ)ఎంపీ, ప్రతినిధి సంజయ్ రౌత్ తెలియజేశారు. తొలుత ఈ రెండు పార్టీలు ఈ అంశంపై వేర్వేరుగా నిరసనలను చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆ తరువాత ఇద్దరు నేతలు మరాఠీల ప్రయోజనం కోసం వేర్వేరు నిరసనలు నిర్వహించడం సముచితం కాదని గ్రహించి, నిరసన ప్రదర్శనలను సంయుక్తంగా నిర్వహించాలని ప్రతిపాదించారు. మహారాష్ట్ర సర్కారు మరాఠీ , ఇంగ్లీష్-మీడియం పాఠశాలల్లో ఒకటి నుండి ఐదు తరగతుల వరకు హిందీని తప్పనిసరి మూడవ భాషగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దీనిపై పలు వర్గాల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శివసేన వ్యవస్థాపకుడు బాల్ థాక్రే సోదరుడు శ్రీకాంత్ థాక్రే తనయుడే రాజ్ థాక్రే. శ్రీకాంత్ థాక్రే రాజకీయాల్లో క్రియాశీలకంగా లేనప్పటికీ.. ఆయన తనయుడు రాజ్ థాక్రే.. బాల్ థాక్రే వారపత్రిక మార్మిక్లో కార్టూనిస్ట్‌గా పనిచేశాడు. అక్కడి నుంచే ఆయన రాజకీయ ప్రస్థానానికి పునాది పడింది. అయితే.. 90వ దశకంలో శివసేనలో రాజ్ థాక్రేకు మంచి ప్రజాదరణ ఉండేది. పార్టీ శ్రేణులు, బాల్ థాక్రే అభిమానులు రాజ్‌నే వారసుడిగా భావించేవారు. కానీ 2003లో బాల్ థాక్రే తన కుమారుడు ఉద్ధవ్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించాడు. దీంతో రాజ్ అసంతృప్తికి లోనయ్యారు. తదనంతర పరిణామాలతో.. 2006లో శివసేనను విడిచిపెట్టి మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అనే కొత్త పార్టీ స్థాపించారు. అప్పటి నుంచి ఈ సోదరుల మధ్య రాజకీయంగా తీవ్ర విభేదాలు కొనసాగాయి. దాదాపు 20 ఏళ్ల విరామం తర్వాత వీరిద్దరూ ఒకే సమస్యపై రాజకీయ వేదికను పంచుకోవాలనుకోవడం.. మహారాష్ట్ర రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా భావిస్తున్నారు. ఇది తాత్కాలిక ఐక్యతా? లేక శివసేన పునఃఏకీకరణకు సంకేతమా?.. బీజేపీ రాజకీయంపై ఇది ఎలాంటి ప్రభావం చూపించబోతోందో?.. అంటూ మహారాష్ట్రలో జోరుగా చర్చ నడుస్తోంది.



# ఎయిరిండియా ప్రమాదం: డీఎన్‌ఏ పరీక్షలు పూర్తి.. మృతుల సంఖ్య 260

ఇంటర్నెట్ డెస్క్: అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి సంబంధించి మృతదేహాల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. డీఎన్‌ఏ పరీక్షల ద్వారా ఆఖరి మృతదేహాన్ని గుర్తించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్యను 260గా తేల్చారు. విమానంలోని 241 మంది సహా మొత్తం 270 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తొలుత అంచనా వేసినప్పటికీ.. చివరకు 260గా నిర్ధరించారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ తీసుకున్న కాసేపటికే ఓ వైద్యకళాశాల వసతిగృహంపై కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో విమానంలో ఒకరు మినహా మిగతా 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఘటనాస్థలంలో ఉన్న పలువురూ మృతి చెందారు. శరీరాలు గుర్తుపట్టరాని విధంగా మారడంతో.. అధికారులు డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించారు. దాదాపు రెండు వారాల తర్వాత ఈ ప్రక్రియ కొలిక్కి వచ్చింది. "విమాన ప్రమాదానికి సంబంధించి ఆఖరి మృతదేహానికి డీఎన్‌ఏ మ్యాచింగ్ పూర్తయ్యింది. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించాం" అని అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.రాకేశ్ జోషి తెలిపారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 260కి చేరినట్లు వెల్లడించారు. అందరి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు. గాయాలపాలైన మరో ముగ్గురు ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఎయిరిండియా ప్రమాదం.. దర్యాప్తు అధికారికి 'ఎక్స్' కేటగిరీ భద్రత వాస్తవానికి ఈ నెల 23 నాటికే 259 మంది మృతదేహాలను అధికారులు గుర్తించారు. 241 మంది విమాన ప్రయాణికుల మృతదేహాల్లో ఒకదాన్ని డీఎన్‌ఏ మ్యాచింగ్ కోసం పెండింగ్‌లో ఉంచారు. శుక్రవారం ఆఖరి మృతదేహం గుర్తింపును నిర్ధరించినట్లు తెలిపారు. 260 మంది మృతుల్లో 200 మంది భారతీయులు, 52 మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగల్ జాతీయులు, ఒకరు కెనడియన్ ఉన్నట్లు చెప్పారు. "విమాన ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టరాని విధంగా మారాయి. ఎక్కువ సంఖ్యలో మృతులను గుర్తించాల్సి రావడంతో.. డీఎన్‌ఏ పరీక్షల ప్రక్రియ సంక్లిష్టంగా మారింది. ఇటువంటి సందర్భాల్లో మృతుల డీఎన్‌ఏను వారి కుటుంబ సభ్యుల నమూనాలతో సరిపోల్చేందుకు నెలల సమయం పడుతుంది. కానీ, ఈ కేసులో దాదాపు రెండు వారాల్లోనే పూర్తయ్యింది" అని ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది.



## ఐఎస్‌ఎస్ నుంచి శుభాంశు.. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్‌ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా ఖ్యాతి పొందిన శుభాంశు శుక్లాతో ప్రధాని నరేంద్ర మోదీ ముచ్చటించారు. శనివారం, జూన్ 28) ఐఎస్‌ఎస్‌లో ఉన్న శుభాంశు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ విషయాన్ని ప్రధానమంత్రి కార్యాలయం 'ఎక్స్' లో పోస్ట్ చేసింది. శుభాంశు శుక్లాకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారని, అక్కడ మిషన్ విజయవంతం కావాలని, భవిష్యత్‌లో శుభాంశు శుక్లా మరిన్ని విజయాలు సాధించాలని ప్రధాని మోదీ ఆకాంక్షించినట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు శుభాంశుతో మోదీ మాట్లాడుతున్న ఫోటోను షేర్ చేసింది పీఎం కార్యాలయం. కాగా, భారత కాలమానం ప్రకారం బుధవారం(జూన్ 25) మధ్యాహ్నం 12 గంటలు దాటి ఒక నిమిషం. అమెరికాలో ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్. పదేపదే వాయిదాల అనంతరం, యాగ్జియం-4 మిషన్ వాణిజ్య మిషన్‌ను వెంట తీసుకుని స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. కాసేపటికే యాగ్జియం-4 క్యాప్సూల్ రాకెట్ నుంచి విడివడింది. మొత్తమ్మీద 10 నిమిషాల్లోనే భూమికి 200 కి.మీ. ఎగువ కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. మిషన్ పైలట్‌గా 140 కోట్ల పై చిలుకు భారతీయుల ఆకాంక్షలను మోసుకుంటూ మన వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్‌గా శుభాంశు శుక్లా సగర్వంగా రోదసిలోకి ప్రవేశించారు. ఫలితంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా శుభాంశు చరిత్ర సృష్టించారు. అయితే 14 రోజుల పాటు ఇక్కడ పరిశోధనలు చేయనుంది శుభాంశు బృందం.

## రా చీఫ్‌గా పరాగ్ జైన్




న్యూఢిల్లీ: రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ కొత్త చీఫ్‌గా పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమితులయ్యారు. ఆయన రెండేళ్ల పాటు పదవీకాలంలో కొనసాగుతారు. ప్రస్తుత 'రా' చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30వ తేదీతో ముగియనుంది. దీంతో జూలై 1న పరాగ్ జైన్ కొత్త చీఫ్‌గా బాధ్యతలు చేపడతారు. పస్తుతం ఆయన ఏవియేషన్ రీసెర్చ్ సెంటర్ అధిపతిగా సేవలందిస్తున్నారు. ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో జైన్ కీలక పాత్ర పోషించారు. పాకిస్థాన్ మిలటరీ కదలికలు, ఉగ్ర స్థావరాలు వంటి కీలక ఇంటెలిజెన్స్ సమాచారం సేకరణలో ఆయన సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించారు.

**పరాగ్ జైన్ ఎవరు?**

పంజాబ్ క్యాడర్ 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన పరాగ్ జైన్‌కు వ్యూహాత్మక ఇంటెలిజెన్స్ వర్క్, ఫీల్డ్ ఎక్స్‌పీరియన్స్‌లో విశేషానుభవం ఉంది. ప్రస్తుతం 'రా'లో ఆయన రెండవ మోస్ట్ సీనియర్‌గా ఉన్నారు. 'రా'లో 15 ఏళ్లుగా అంకిత సేవలందిస్తూ.. భారతదేశ కౌంటర్ టెర్రరిజం ఆర్కిటెక్చర్‌గా కీలక భూమిక పోషిస్తున్నారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్‌లో సైతం పరాగ్ తన వంతు పాత్రను సమర్థవంతంగా నిర్వహించారు. దీనికి ముందు చండీగఢ్‌లో సీనియర్ సూపరింటెండెంట్‌గా కూడా పని చేశారు. గ్లోబల్ ఇంటెలిజెన్స్ అనుభవం కూడా జైన్‌కు విశేషంగా ఉంది. కెనడాలోని అట్టావాలో ర్యాడికల్ సిక్కు వేర్పాటువాద నెట్‌వర్క్‌ను ట్రాక్ చేయడంలోనూ కీలక పాత్ర పోషించారు. శ్రీలంకలోనూ దౌత్య ప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది.

## 'మేం కూడా స్నేహితులమే.. మరి మీరు తమిళం నేర్చుకోండి'



**చెన్నై:** హిందీ భాష అనేది ఎవరికీ శత్రువు కాదని, ఆ భాషను స్నేహపూర్వకంగా దక్షిణాది రాష్ట్రాలు చూడాలన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు డీఎంకే ఎంపీ కనిమొళి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. తాము హిందీ నేర్చుకోవడం సంగతిని కాసేపు పక్కన పెట్టి, ఉత్తరాది వారు తమిళం నేర్చుకుంటే బాగుంటుందని కనిమొళి స్పష్టం చేశారు. అలాగైనా తమిళ భాష జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చినట్లు అవుతుందని ఆమె పేర్కొన్నారు. 'మేం(తమిళులం) కూడా ఎవరికీ శత్రువులం కాదు.. మేం కూడా స్నేహితులమే. మా భాష కూడా అంతా నేర్చుకోవచ్చు. ప్రత్యేకంగా నార్త్ ఇండియన్స్ తమిళం నేర్చుకంటే బాగుంటుంది' అని అమిత్ షా పేరును ప్రస్తావించకుండానే తనదైన శైలిలో పేర్కొన్నారు. అంతకుముందు అమిత్ షా మాట్లాడుతూ.. హిందీ భాషను దేశంలోని ప్రతీ ఒక్కరు నేర్చుకోవాలన్నారు. హిందీని ఎవరూ శత్రువుగా భావించొద్దని, అది ఏ భాషకు శత్రువు కూడా కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురాబోతున్న 'త్రిభాషా పాలసీ'లో హిందీని తప్పనిసరి చేయడానికి చూడటాన్ని కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇందులో తమిళనాడుతో పాటు పలు రాష్ట్రాలు హిందీ భాషను తమ రాష్ట్రాల్లో రుద్దడాన్ని ఒప్పుకోవడం లేదు. ఈ క్రమంలోనే తమిళనాడు సీఎం స్టాలిన్ సైతం దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తమకు తమిళం ఉండగా హిందీ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ రాజకీయ దురుద్దేశాలతోనే హిందీని తమిళనాడులో పాతాలని చూస్తున్నారని ఇప్పటికే ఎన్నోసార్లు ధ్వజమెత్తారు. ఇప్పుడు అదే పార్టీకి చెందిన ఎంపీ కనిమొళి సైతం హిందీ భాషను తమ రాష్ట్రంలోకి తీసుకు రావడాన్ని ఖండించారు.

## బిజినెస్

# అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ బ్రాండ్‌గా అదానీ గ్రూప్

### విదేశీ మారకం నిల్వల్లో పతనం



భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో మరోమారు తగ్గుదల చోటు చేసుకుంది. జూన్ 20తో ముగిసిన వారంలో 1.02 బిలియన్ డాలర్లు తగ్గి 697.93 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలిపింది. ఇది ఇంతక్రితం వారం నమోదైన 698.95 బిలియన్లతో పోల్చితే తగ్గుదలను సూచిస్తుందని పేర్కొంది. ఈ తగ్గుదల విదేశీ కరెన్సీ ఆస్తుల (ఎఫ్‌సిఎ), బంగారం నిల్వలలో మార్పుల కారణంగా చోటు చేసుకుందని ఆర్బీఐ నివేదిక వెల్లడించింది. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ కరెన్సీ ఆస్తులు 0.89 బిలియన్లు తగ్గి 618.22 బిలియన్లకు చేరుకున్నాయి. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో స్వల్ప హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గుదలకు కారణం. అదే సమయంలో బంగారం నిల్వలు 0.11 బిలియన్లు తగ్గి 54.76 బిలియన్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్) 0.02 బిలియన్లు తగ్గి 18.14 బిలియన్లకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో భారతదేశ నిల్వలు స్వల్పంగా తగ్గి 4.81 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి."ఫారెక్స్ నిల్వలలో ఈ తగ్గుదల సాధారణ మార్కెట్ హెచ్చుతగ్గుల కారణంగా సంభవించింది. ఇది ఆర్థిక స్థిరత్వంపై పెద్ద ప్రభావం చూపదు." అని ఆర్బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా తెలిపారు. భారతదేశ ఫారెక్స్ నిల్వలు ఇప్పటికీ దేశ దిగుమతులను సుమారు 14 నెలల పాటు భరించగల స్థాయిలో ఉన్నాయన్నారు. గత కొన్ని నెలలుగా ఫారెక్స్ నిల్వలలో స్వల్ప హెచ్చుతగ్గులు సాధారణమయ్యాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### భెల్‌కు అదానీ పవర్ భారీ ఆర్డర్




ప్రభుత్వ రంగంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్)కు అదానీ పవర్ లిమిటెడ్ నుంచి భారీ ఆర్డర్ దక్కింది. రూ.6,500 కోట్ల విలువైన ఆర్డర్‌ను పొందింది. అదానీ పవర్‌కు చెందిన రారుపూర్, మిర్జాపూర్‌లోని థర్మల్ పవర్ ప్లాంట్‌ల కోసం 800 మెగావాట్ సామర్థ్యం గల రెండు సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ యూనిట్‌లను భెల్ తయారు, సరఫరా, నిర్మాణం చేసి ఇవ్వనుంది. ఈ ప్రాజెక్టులు అదానీ పవర్ శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచడంతో పాటు, దేశంలో విద్యుత్ డిమాండ్‌ను తీర్చనుందని ఆ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఈ ఆర్డర్ ఒప్పందంలో బాయిలర్లు, టర్బైన్లు, జనరేటర్లు, సంబంధిత ఇతర పరికరాల సరఫరాతో పాటు, వాటి స్థాపన, నిర్వహణ సేవలు కూడా ఉన్నాయి. ఈ ఒప్పందం భెల్‌కు ఆర్థికంగా బలమైన అవకాశంగా మారనుంది. ఇది కంపెనీ ఆదాయాన్ని పెంచడంతో పాటు తన మార్కెట్ స్థానాన్ని బలోపేతం చేస్తుంది. అదానీ పవర్‌తో ఈ భాగస్వామ్యం భెల్ సాంకేతిక నైపుణ్యం, నమ్మకమైన సేవలను మరోసారి రుజువు చేస్తుందని ఆ కంపెనీ అధికారులు పేర్కొన్నారు. ఈ ఆర్డర్ దేశీయ విద్యుత్ రంగంలో స్వదేశీ తయారీని ప్రోత్సహించే లక్ష్యాలకు అనుగుణంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఇంధన భద్రతను మెరుగుపరచడంతో పాటు, స్థానిక ఉపాధి అవకాశాలను కూడా సృష్టించే అవకాశం ఉందన్నారు.

ఈ సంవత్సరం అదానీ బ్రాండ్ విలువ పెరుగుదల 2023లో నివేదించబడిన మొత్తం బ్రాండ్ వాల్యుయేషన్ కంటే ఎక్కువగా ఉంది. దీని వలన అదానీ గ్రూప్ గత సంవత్సరం 16వ స్థానం నుండి 13వ స్థానానికి చేరుకుంది. అదానీ భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రాండ్‌గా అవతరించింది. దీని బ్రాండ్ విలువ 82 శాతం పెరిగింది. లండన్‌కు చెందిన బ్రాండ్ ఫైనాన్స్ మోస్ట్ వాల్యూయబుల్ ఇండియన్ బ్రాండ్స్ 2025 నివేదిక ప్రకారం, గ్రూప్ వృద్ధికి దాని దూకుడు, సమగ్ర మౌలిక సదుపాయాల దృష్టి, గ్రీన్ ఎనర్జీ ఆశయాలలో పెరుగుదల, కీలకమైన వాటాదారులలో బ్రాండ్ ఈక్విటీ పెరుగుదల కారణమని పేర్కొంది. అదానీ బ్రాండ్ విలువ 2024లో వి3.55 బిలియన్ల నుండి వి6.46 బిలియన్లకు పెరిగింది. ఇది వి 2.91 బిలియన్ల పెరుగుదలను సూచిస్తుంది. ఈ వృద్ధి సమూహం వ్యూహాత్మక స్పష్టత, బలం, స్థిరత్వం పట్ల నిబద్ధతకు నిదర్శనమని నివేదిక పేర్కొంది. నివేదిక ప్రకారం, ఈ సంవత్సరం అదానీ బ్రాండ్ విలువ పెరుగుదల 2023లో నివేదించబడిన మొత్తం బ్రాండ్ వాల్యుయేషన్ కంటే ఎక్కువగా ఉంది. దీని వలన అదానీ గ్రూప్ గత సంవత్సరం 16వ స్థానం నుండి 13వ స్థానానికి చేరుకుంది. ఆ కంపెనీ రికార్డు స్థాయిలో ఆదాయాలు, అపారమైన వృద్ధి, చారిత్రాత్మక లాభాలను సాధించింది. టాటా గ్రూప్ మరోసారి భారతదేశ బ్రాండింగ్ ప్రపంచంలో ఆధిపత్యం చెలాయించింది. బ్రాండ్ వాల్యుయేషన్ కన్సల్టెన్సీ బ్రాండ్ ఫైనాన్స్ తాజా ఇండియా 100 నివేదిక 2025 ప్రకారం, టాటా గ్రూప్ భారతదేశంలో అత్యంత విలువైన బ్రాండ్‌గా అవతరించింది. ఈ సంవత్సరం దాని బ్రాండ్ విలువ 10% పెరిగింది. అలాగే దేశంలో వి30 బిలియన్ల మార్కును దాటిన మొదటి బ్రాండ్‌గా నిలిచింది. దేశ




ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండటం, 6-7% జీడీపీ వృద్ధి రేటు అంచనా కారణంగా భారతీయ కంపెనీలు తమ బ్రాండ్ విలువను పెంచుకోవడానికి అద్భుతమైన అవకాశాన్ని పొందవచ్చని ఈ నివేదిక పేర్కొంది. పెరుగుతున్న దేశీయ డిమాండ్, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం, మూలధన పెట్టుబడుల సహాయంతో, ప్రపంచ అనిశ్చితులు ఉన్నప్పటికీ కంపెనీలు వేగంగా ముందుకు సాగుతున్నాయి. లార్సెన్ అండ్ టూబ్రో గ్రూప్ (బ్రాండ్ విలువ 3 శాతం పెరిగి 7.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది) హైటెక్ తయారీపై పెరిగిన ప్రాధాన్యతతో పాటు పునరుత్పాదక, సెమీకండక్టర్లలోకి వై తొమ్మిదవ అత్యంత విలువైన భారతీయ బ్రాండ్‌గా నిలిచింది. 10వ స్థానంలో మహీంద్రా గ్రూప్ (బ్రాండ్ విలువ 9 శాతం పెరిగి 7.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది) టెక్, ఇంజనీరింగ్ ఆవిష్కరణలతో బలమైన ఊపును కొనసాగించింది. ఇంతలో తాజ్ హోటల్స్ భారతదేశంలో బలమైన బ్రాండ్‌గా అవతరించింది. ఈ సంవత్సరం ఆసియన్ పెయింట్స్ కూడా తన బ్రాండ్‌ను కొనసాగించింది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా బలమైన పెయింట్స్, బ్రాండ్‌గా తన హోదాను నిలుపుకుంది. అమూల్ కూడా తన బ్రాండ్‌ను కొనసాగించినట్లు నివేదిక పేర్కొంది.

# ఈక్విటీ స్కీమ్స్‌లో ఆ రెండే టాప్.. మూడు నెలలుగా రాబడి వరద

భారతదేశంలో పెట్టుబడిదారుల ఆలోచనలు మారుతున్నాయి. ముఖ్యంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. తమ పెట్టుబడిని రిస్క్ చేసి మరీ మంచి లాభాలు రావాలని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లెక్సీ-క్యాప్, మల్టీ-క్యాప్ ఫండ్స్ అనేవి రెండు ప్రసిద్ధ ఈక్విటీ ఆధారిత పథకాలు పెట్టుబడిదారులకు మంచి లాభాలు ఇచ్చారు. ఈ రెండూ ఏఎంఎఫ్ఐ విడుదల చేసిన డేటా ప్రకారం గత మూడు నెలల్లో గణనీయమైన నికర రాబడిని సాధించాయి. ఏఎంఎఫ్ఐ మే 2025 డేటా ప్రకారం మల్టీ-క్యాప్ ఫండ్స్ నికర ఇన్‌ఫ్లో రూ. 2,999.29 కోట్లుగా ఉండగా, ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్స్ రూ. 3,841.32 కోట్లుగా వచ్చాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లు భారతీయ పెట్టుబడిదారులలో ఆదరణ పొందుతూనే ఉన్నందున, ఫ్లెక్సీ-క్యాప్, మల్టీ-క్యాప్ ఫండ్ల మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం అనేది పెట్టుబడి నిర్ణయాలకు చాలా ముఖ్యం. మల్టీ-క్యాప్ ఫండ్లు సెబీ నిర్దేశించిన నిర్మాణాన్ని అనుసరిస్తాయి. అంటే లార్జ్, మిడ్,



స్మాల్-క్యాప్ స్టాక్‌లకు కనీసం 25 శాతం కేటాయింపుతో పొదుపు చేస్తాయి. ఈ నియమం కంపెనీ పరిమాణాలలో క్రమశిక్షణ కలిగిన వైవిధ్యతను నిర్ధారిస్తుంది. మార్కెట్ సర్కిల్స్‌లో పనితీరును సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అయితే ఈ నిర్మాణం మార్కెట్ మార్పులకు ప్రతిస్పందించడంలో ఫండ్ మేనేజర్‌కు ప్రాముఖ్యతను కూడా పరిమితం చేస్తుంది. ఇది అస్థిర దశలలో రిస్క్-రివార్డ్ తీవ్రతను పెంచుతుంది. 65 శాతం ఆస్తులు ఈక్విటీల్లో పెట్టుబడి పెట్టబడినంత వరకు ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్లు పూర్తి సౌలభ్యాన్ని అందిస్తాయి. ఫండ్ మేనేజర్లు మార్కెట్ పరిస్థితుల ఆధారంగా కేటాయింపులను సర్దుబాటు చేయవచ్చు . తిరోగమనాల సమయంలో లార్జ్-క్యాప్‌లపై పూర్తిగా దృష్టి పెట్టడం లేదా ర్యాలీల సమయంలో మిడ్-స్మాల్-క్యాప్‌లపై దృష్టి పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ క్యాప్స్ కంటే రంగాలు తరచుగా ముఖ్యమైనవిగా ఉంటాయి. ముఖ్యంగా స్వల్ప నుంచి మధ్యకాలిక వ్యాపారులకు నగదు అనేది చాలా కీలకంగా ఉంటుంది. అయితే రాబడికి సమయంతో పాటు కేటాయింపుకు సంబంధించిన ప్రాముఖ్యత ఉంటుంది. నియమాల ఆధారిత విధానంతో స్థిరమైన, సమతుల్య వైవిధ్యాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు మల్టీ-క్యాప్ ఫండ్లు అనువైనవని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ ట్రెండ్‌ల ఆధారంగా డైనమిక్ కేటాయింపును కోరుకునే వారికి ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్లు మరింత అనుకూలంగా ఉంటాయని వివరిస్తున్నారు.

## స్పోర్ట్స్

# గంభీర్‌కు అన్నీ ఇచ్చారు.. అతనిప్పుడు విజయాలు ఇవ్వాలి!

మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. గంభీర్ నాయకత్వంలో జట్టు బలపడుతుందని భావించినప్పటికీ, ఇంగ్లాండ్‌తో టెస్ట్ ఓటమి ఆ సందేహాలను రేకెత్తించిందని అన్నారు. ఈ ఓటమి గంభీర్‌పై ఒత్తిడిని పెంచుతుందని చోప్రా అభిప్రాయపడ్డారు. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ, గంభీర్ కోచ్‌గా వచ్చిన తర్వాత టీమిండియా శక్తివంతం అవుతుందని ఆశించారని, వైట్-బాల్ క్రికెట్‌లో మంచి ఫలితాలు వచ్చినప్పటికీ, టెస్ట్ క్రికెట్‌లో జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిందని చోప్రా తెలిపారు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో ఓటముల తర్వాత, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలో హెడింగ్లీలో ఇంగ్లాండ్‌తో ఐదు వికెట్ల తేడాతో ఓడిపోవడంతో సిరీస్ దారుణంగా ప్రారంభమైంది. గంభీర్ తన వ్యూహాలతో ఫలితాలు సాధించాలని, లేకపోతే ఒత్తిడి పెరుగుతుందని చోప్రా హెచ్చరించారు. ఆస్ట్రేలియా సిరీస్ ఓటమి తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్లు టెస్ట్ కెరీర్‌ను ముగించారు. గిల్ నేతృత్వంలో కొత్త జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో చెడు అనుభవంతో మొదలైంది. గిల్ కొత్తగా కెప్టెన్ అయినందున అతన్ని నిందించలేమని, కానీ గంభీర్‌పై ప్రశ్నలు తప్పవని చోప్రా అన్నారు. "భారత క్రికెట్ బాగుంటే



అందరూ గర్విస్తారు, చెడితే విమర్శలు తప్పవు. గిల్ కొత్త కెప్టెన్ కాబట్టి అతనిపై ఓపికగా ఉంటాను, కానీ గంభీర్‌పై ప్రశ్నలు ఉంటాయి" అని చోప్రా పేర్కొన్నారు. గౌతమ్ గంభీర్ భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్‌గా ఉన్న సమయంలో, భారత జట్టు చివరి తొమ్మిది టెస్ట్ మ్యాచ్‌లలో కేవలం బంగ్లాదేశ్‌తో జరిగిన ఒక టెస్ట్ సిరీస్‌ను మాత్రమే గెలిచింది. న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో 3-0 తేడాతో వైట్‌వాష్ అయింది, ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని 3-1 తేడాతో కోల్పోయిందన్నారు. గంభీర్‌పై భారీ ఒత్తిడి ఉందని, టెస్ట్ క్రికెట్‌లో అతని పనితీరు సరిగా లేదని అన్నారు. "గౌతమ్ గంభీర్‌పై చాలా ఒత్తిడి ఉంది. టెస్ట్ క్రికెట్‌లో అతని రికార్డును చూస్తే, అతను ఎక్కువ మ్యాచ్‌లు గెలవలేదు. బంగ్లాదేశ్‌పై రెండు మ్యాచ్‌లు, ఆస్ట్రేలియాపై ఒక మ్యాచ్ మాత్రమే గెలిచాడని తెలిపాడు. కానీ న్యూజిలాండ్‌తో మూడు, ఆస్ట్రేలియాతో మూడు, ఇంగ్లాండ్‌తో ఒక మ్యాచ్‌లను తాము కోల్పోయామని తెలిపాడు. గంభీర్‌కు బీసీసీఐ నుండి అడిగిన ప్రతి విషయం అందించబడిందని, కాబట్టి సాకులు చెప్పేందుకు అతనికి ఎటువంటి అవకాశం లేదన్నారు. ఫలితాలు అందించాల్సిన సమయం ఆసన్నమైందని చోప్రా అన్నారు. "వైట్-బాల్ క్రికెట్‌లో అతని పనితీరు బాగుంది. జట్టు బాగా ఆడుతోంది. కానీ టెస్ట్ క్రికెట్‌లో జట్టు ప్రదర్శనపై చాలా ప్రశ్నలు ఉన్నాయన్నారు. ఇంగ్లాండ్ సిరీస్‌పై చాలా ఒత్తిడి ఉందని. ఒకవేళ ఈ సిరీస్ బాగా జరగకపోతే, ప్రశ్నలు తలెత్తుతాయని పేర్కొన్నారు. భారత క్రికెట్ బాగా ఆడాలని కోరుకుంటున్నాను," అని చోప్రా అన్నారు.

### ఆ విండీస్ స్టార్ క్రికెటర్‌పై సంచలన ఆరోపణలు



వెస్టిండీస్ క్రికెట్ జట్టులో ఒక వార్త పెను తుఫాను సృష్టించింది. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ ఆడుతున్న కరేబియన్ క్రికెట్ జట్టు ఆటగాడిపై సంచలన ఆరోపణలు వెల్లువెత్తాయి. ఓ మైనర్ తో సహా 11 మంది మహిళలపై అత్యాచారానికి ఒడిగట్టాడంటూ ఓ విండీస్ స్టార్ క్రికెటర్ పై కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం వెస్టిండీస్, ఆస్ట్రేలియా జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగుతోంది. అయితే ఈ సిరీస్ మధ్యలోనే వెస్టిండీస్ క్రికెట్‌లో ఒక వార్త తుఫాన్ సృష్టించింది. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లో బిజీగా ఉన్న వెస్టిండీస్ క్రికెట్ జట్టుకు చెందిన ఒక ఆటగాడిపై అత్యాచారం ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. కరేబియన్ మీడియాలో వచ్చిన నివేదికల ప్రకారం, 11 మంది మహిళలు వెస్టిండీస్ క్రికెటర్‌పై అత్యాచారం ఆరోపణలు చేశారు. వారిలో ఒకరు మైనర్ బాలిక అని సమాచారం. అయితే ఈ ఆరోపణల తర్వాత , వెస్టిండీస్ క్రికెట్ బోర్డు ఆ ఆటగాడిని రక్షించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోందని కూడా వార్తలు వస్తున్నాయి. కరేబియన్ దేశమైన గయానాలోని 'కిటెర్' వార్తా వెబ్‌సైట్ ఇటీవల విడుదల చేసిన నివేదికలో ఈ ఆరోపణలు వచ్చాయి. దీని ప్రకారం 11 మంది మహిళలు గయానీస్ క్రికెటర్‌పై అత్యాచారం, లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. ఆ ఆటగాడు ప్రస్తుతం వెస్టిండీస్ క్రికెట్ సిరీస్ లో కూడా ఉన్నాడని ఈ నివేదిక పేర్కొంది. ఇది మాత్రమే కాదు, వెస్టిండీస్ బోర్డు ఈ ఆటగాడి గుర్తింపును వెల్లడించకుండా కేసును కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తోందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంలో, కరేబియన్ ఛానల్ 'స్పోర్ట్స్ మాక్స్ టీవీ' వెస్టిండీస్ క్రికెట్ బోర్డు చైర్మన్ కిషోర్ షిలోహ్ చెప్పినట్లు ఉటంకిస్తూ, 'ఆయనకు ఈ సంఘటనలు, ఆరోపణల చుట్టూ ఉన్న పరిస్థితుల గురించి తెలియదు. బోర్డు ఈ విషయంపై వ్యాఖ్యానించదు' అని పేర్కొంది. ఈ ఆరోపణలతో పాటు, ఇదే కేసులో గత రెండు సంవత్సరాలుగా ఒక బాధితురాలు న్యాయం కోరుతున్నట్లు కూడా వెలుగులోకి వచ్చింది. స్పోర్ట్స్ మాక్స్ టీవీ నివేదికలో, న్యాయవాది నిగెల్ హ్యూ మాట్లాడుతూ, రెండేళ్ల క్రితం ఒక మహిళ ఈ విషయం గురించి తనను సంప్రదించిందని పేర్కొన్నారు. నిందితుడైన క్రికెటర్ గత సంవత్సరం (2024) ఆస్ట్రేలియాలో పర్యటించిన వెస్టిండీస్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. గబ్బాలో జట్టు చారిత్రాత్మక టెస్ట్ విజయంలో కూడా భాగమయ్యాడని సదరు న్యాయవాది తెలిపారు.

### ఇంగ్లాండ్‌తో రెండో టెస్ట్.. బుమ్రాతో పాటు మరో ప్లేయర్ కూడా ఔట్!




భారత్ ఇంగ్లాండ్ రెండవ టెస్టు మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ ఆడకపోవచ్చని వార్తలు వస్తున్నాయి. బుమ్రా లేకపోతే, మహ్మద్ సిరాజ్ బౌలింగ్ ఎటాక్ ను నడిపించవచ్చు. అర్షదీప్ సింగ్ లేదా ఆకాశ్ దీప్ వారి స్థానంలో ఆడే అవకాశం ఉంది. భారత్, ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ కోసం ఇరుదేశాల క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జూలై 2 నుంచి రెండో టెస్ట్ షురూ కానుంది. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా.. ఇప్పటికే తొలి టెస్ట్ విజయంతో ఇంగ్లాండ్ జట్టు 0-1 ఆధిక్యంలో ఉంది. దీంతో ఎలాగైనా రెండో టెస్ట్ గెలిచి.. సిరీస్‌ను 1-1తో సమం చేసి.. మూడో టెస్ట్‌కు సిద్ధం అవ్వాలని యంగ్ టీమిండియా భావిస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి సీనియర్ల రిటైర్మెంట్ తర్వాత టీమిండియా ఆడుతున్న సిరీస్ కావడంతో అందరి ఫోకస్ ఈ సిరీస్‌పై ఉంది. కాగా, ఎంతో కీలకమైన రెండో టెస్టుకు టీమిండియా ప్రధాన బౌలర్ జస్ప్రీత్ బుమ్రా దూరం అయినట్లు వార్తలు వస్తున్నాయి. బుమ్రాతో పాటు మరో ప్లేయర్ కూడా రెండో టెస్ట్ ఆడకపోవచ్చని తాజా సమాచారం. ఆ ప్లేయర్ ఎవరంటే.. ప్రసిధ్ కృష్ణ. ఈ యంగ్ పేసర్ కూడా రెండో టెస్ట్‌కు దూరం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. తొలి టెస్టులో ఐదు వికెట్లు సాధించిన ప్రసిద్.. పరుగులు భారీగా సమర్పించుకున్నాడు. అతని ఎకానమీ 6 కంటే ఎక్కువగా ఉంది. అందుకే.. అతన్ని పక్కనపెట్టి అతని స్థానంలో అర్షదీప్ సింగ్ లేదా ఆకాశ్ దీప్‌ను రెండో టెస్ట్ కోసం ప్లేయింగ్ ఎలెవెన్‌లోకి తీసుకునే అవకాశం ఉంది. బుమ్రాతో పాటు ప్రసిద్ కూడా ఆడకుంటే.. అర్షదీప్, ఆకాశ్ దీప్ ఇద్దరూ రెండో టెస్ట్ బరిలోకి దిగే ఛాన్స్. ఇక రెండో టెస్ట్ కోసం టీమిండియా నిర్వహిస్తున్న ప్రాక్టీస్ సెషన్స్ బుమ్రాతో పాటు ప్రసిద్ సైతం హాజరు కాలేదు. దీంతో అతను రెండో టెస్ట్ ఆడటం లేదనే విషయం కన్ఫామ్ చేసుకోవచ్చని క్రికెట్ నిపుణులు అంటున్నారు. బుమ్రా లేకపోతే.. టీమిండియా బౌలింగ్ ఎటాక్‌కు మొహమ్మద్ సిరాజ్ నాయకత్వం వహించనున్నారు. కానీ, తొలి టెస్ట్‌లో సిరాజ్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. కానీ, అతని ఎకానమీ బాగుంది. అయితే సిరాజ్ ఒక్కసారి వికెట్లు తీయడం మొదలుపెడితే, పిచ్ అతనికి అనుకూలంగా ఉంటే.. అతన్ని ఆపడం ఇంగ్లాండ్ వల్ల కాదు. మ్యాచ్‌ను వన్‌సైడ్ చేసే బౌలర్ సిరాజ్.

# చక్కని ఆరోగ్యం

## మెంతులతో ఉపయోగాలెన్నో..!



ఆయుర్వేదం శతాబ్దాలుగా వైద్య ప్రపంచంలో ఒక భాగం. సహజ ఔషధ వ్యవస్థ ఆయుర్వేదంలో, మూలికలు మరియు సుగంధ ద్రవ్యాలలో ఔషధం కనిపిస్తుంది. సుగంధ ద్రవ్యాలు ఆరోగ్యానికి ప్రయోజనాలు అందిస్తాయి. మెంతులు మానవ ఆరోగ్యానికి మంచి మసాలా అని చెప్పవచ్చు. మేథి అని కూడా పిలువబడే ఇది, వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి ఔషధంలో భాగమైంది. మెంతులు ఆహారంలో తీసుకోవడం కంటే నానబెట్టి తాగితే శరీరానికి చాలా మంచిది. ప్రతిరోజు ఉదయం లేవగానే నానబెట్టిన మెంతులు నీరు తాగితే ఏ ప్రయోజనాలు ఉంటాయో తెలుసుకుందాం. ఆమ్లత్వం ఒక సాధారణ సమస్య, ఇది ఎవరికైనా రావచ్చు. దీని సాధారణ లక్షణాలు గుండెల్లో మంట, ఛాతి లేదా గొంతులో జలదరింపు వంటి సమస్యలు ఉంటాయి. ఈ నానబెట్టి నీరు తాగితే ఇవి దూరమవుతాయి.

డయాబెటిస్ అనేది ఒక సాధారణ జీవనశైలి వ్యాధి. ఈ వ్యాధి శరీరాన్ని ఇన్సులిన్ వాడకుండా నిరోధిస్తుంది. ఈ నానబెట్టిన మెంతులు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి నియంత్రించబడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇవే జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మరియు కార్బోహైడ్రేట్లు, చక్కెరను గ్రహించడంలో సహాయం చేస్తాయి. శరీరం చక్కెరను ఎలా గ్రహిస్తుందో అలాగే ఇన్సులిన్ విడుదలని పెంచుతుంది. కాలేయంలోని ఎల్.డి.ఎల్ గ్రహకాల సంఖ్య పెంచే శక్తి మెంతులు కలిగి ఉంటాయి. ఇది కణాలలో చెడు కొవ్వుల పరిమాణాన్ని తగ్గించి వాటిని రక్తప్రవాహంలో నుండి బయటకు పంపుతుంది. ఇది కొవ్వు ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను నియంత్రిస్తుంది. మొత్తానికి శరీరంలో పేరుకుపోయిన కొవ్వును తగ్గిస్తుంది. అలాగే మెంతులలో విటమిన్ కె, విటమిన్ సీ ఉన్నట్లు నిపుణులు తెలిపారు. ఈ విటమిన్ వల్ల అందమైన చర్మం చీకటి వలయాలు, మచ్చలు లేకుండా చేస్తుంది. ఇది తయారు చేయడం చాలా సులభం. దీని తయారీకి ఒక టేబుల్ స్పూన్ మెంతులు విత్తనాలను ఒక గ్లాస్ మంచి నీటిలో రాత్రి కూడా నానబెట్టాలి. తర్వాత నీటిని వడకట్టి మరుసటి రోజు ఉదయం తాగాలి.

## రోజాంతా యాక్టివ్‌గా ఉండటానికి వీటిని తినండి...

ఇక రోజు వారి పనిలో బాగా బిజీ అయ్యి ఏది పడితే అది తింటూ ఎనర్జీ లెవెల్స్ బాగా ఉండే ఆహారం పై మీరు శ్రద్ధ పెట్టకపోతే ఇప్పుడైనా శ్రద్ధ పెట్టడం మీ ఆరోగ్యానికి మంచిది. ఇక అలాగే బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కూడా మీరు రోజు గమనిస్తూ ఉండాలి. అందుకే రోజంతా బాగా యాక్టివ్ గా ఉండటానికి ఇవి తినండి. స్టీల్ కట్ ఓట్స్ రోజంతా చాలా యాక్టివ్ గా ఉండటానికి చాలా మంచివి. ఇక వీటిలో గ్లైసిమిక్ ఇండెక్స్ అనేది చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి వీటిని కనుక మీరు రోజు తీసుకుంటే ఎక్కువ సేపు కడుపుని నిండుగా ఉంచుతుంది. ఇంకా రోజంతా ఎనర్జీని కూడా ఇది బాగా ఇస్తుంది. కాబట్టి రెగ్యులర్‌గా వీటిని మీరు మీ డైట్‌లో తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. ఇక దాంతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు మీరు పొందవచ్చు. అరటి పండు కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది ఎంత మేలు చేస్తుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక అరటి పండులో వుండే నేచురల్ షుగర్స్ అంటే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఒంట్లో ఎనర్జీని బాగా బూస్ట్ చేస్తాయి. ఇక అదే విధంగా అరటి పండులో పొటాషియం ఇంకా అలాగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇంకా మెగ్నీషియం కూడా దీనిలో చాలా ఎక్కువగా ఉంటుంది. ఇక దీనిని హ్యాపీ ఫుడ్ అని కూడా అంటారు. ఇక రోజు అరటి పండును తీసుకోవడం వల్ల కూడా మీకు మీ ఆరోగ్యానికి మంచి మేలు కలుగుతుంది.

అందుకే రోజు తినే డైట్‌లో తప్పకుండా అరటి పండుని తీసుకోవడం చాలా మంచిది. ఇక మొలకలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివి. మొలకలని జర్మినేషన్ ప్రాసెస్‌లో వీటిని చేసి తీసుకుంటాం కాబట్టి ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇక దీనిలో షుగర్ అనేది అస్సలు ఉండనే ఉండదు. కాబట్టి వీటిని తీసుకోవడం వల్ల ఎక్కువ సేపు మీకు కడుపు నిండుగా ఉండి చాలా ఎనర్జిటిక్ గా వుంటారు. ఇక అలానే వీటిలో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్స్ కూడా ఉంటాయి. ఇక అదే విధంగా ఐరన్ కూడా దీనిలో బాగా ఉంటుంది. కాబట్టి వీటి వలన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది.

## పేరు పెట్టేందుకు వేలం పాట



ఐపీఎల్ నుంచి చీటి పాట వరకు ఎన్నో ఆక్షన్స్ చూసి ఉంటారు. కానీ అమెరికాకు చెందిన ఓ అక్వేరియం మాత్రం మూడు షార్క్ చేపలకు పేరు పెట్టేందుకు వేలం పాట నిర్వహించనుంది. సీ రీసెర్చ్ ఫౌండేషన్‌లో భాగమైన మిస్టిక్ అక్వేరియం ఈ నిర్ణయం తీసుకోగా, ఆగస్టు 19న వేలం జరగనుంది. కెనడాలో ఉన్న బెలుగా జాతికి చెందిన మూడు తిమింగాలను(కేలా, జూనో, నటాషా %--% స్టేజ్ నేమ్స్) న్యూయార్క్‌లోని 'మిస్టిక్ అక్వేరియం'నికి తీసుకురావడానికి సీ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రయత్నిస్తోంది. అయితే వీటిని అమెరికాకు తీసుకురావడానికి అయ్యే ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చును సేకరించడం కోసం ఈ వేలం నిర్వహించనున్నారు. ఈ వేలం ద్వారా కనీసం 4 మిలియన్ డాలర్లు సేకరించాలని అక్వేరియం నిర్వాహకులు భావిస్తున్నారు. వేలంలో బోటు, వింటేజ్ కారుతో పాటు, పాతకాలపు వివిధ వస్తువులు కూడా ఉన్నాయి. ఇక మిస్టిక్ అక్వేరియం 'బెలుగా' జాతి తిమింగాలుకు కేరాఫ్ కాగా, వీటి సంరక్షణ కోసం సంవత్సరానికి 5 మిలియన్ డాలర్లు ఖర్చుచేస్తున్నారు నిర్వాహకులు. అంతేకాకుండా ఆహారం, పశువైద్య సంరక్షణ, ఆవాసాలు, పరిశోధనలను నిర్వహించడానికి దాదాపు 250,000 డాలర్లు ఏటా వెచ్చిస్తున్నారు. ఒంటారియాలోని మెరైన్‌లాండ్ నుంచి తిమింగలాలు రవాణా చేయడానికి ఫౌండేషన్ గత నెలలో మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. వీటికోసం సి - 130 కార్గో విమానం ప్రత్యేక విమానం కేటాయించడంతో పాటు, అందులో కస్టమ్-మేడ్ స్ట్రెచర్లు, ప్రత్యేక ట్యాంకులను అందుబాటులో ఉంచారు. 'గతంలోనూ ఇతర జంతువులకు పేరు పెట్టాం, ప్రస్తుతం మూడు తిమింగలాను స్టేజ్ పేర్లతో పిలుస్తున్నాం. ఈ సారి వీటికి పేర్లు పెట్టే చాన్స్‌ను ప్రజలకు ఇస్తున్నాం. ఈ అవకాశం గురించి ప్రజలు చాలా సంతోషిస్తున్నారు. ఈ చర్య నిజంగా జంతువులను సమాజంలో భాగం చేస్తుంది. కొత్త జంతువులను స్వాగతించడంలో భాగం కావడం సంతోషకరం' అని సీ రీసెర్చ్ ఫౌండేషన్ అధ్యక్షుడు, సీఈవో స్టీఫెన్ కోన్ అన్నాడు.

## కొండగట్టు శ్రీఆంజనేయస్వామి సన్నిధిలో వింత ఆచారం




కొండగట్టు శ్రీఆంజనేయస్వామి ఆలయం తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. రోజూ వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. కోరిన కోర్కెలు తీరడంతో మొక్కులు చెల్లించుకుంటారు. ఈసందర్భంగా ఆలయానికి పెద్దమొత్తంలో ఆదాయం సమకూరుతోంది. ఇలా వచ్చే నిధులను భక్తుల సౌకర్యాలు, వసతుల కల్పనకు వెచ్చించాల్సి న ఆలయ యంత్రాంగం.. వీఐపీలు, వీవీఐపీల సందర్శనల సందర్భంగా మొహమాటానికి వెళ్తోంది. ఆలయ నిబంధనల మేరకు శాలువాలతో ప్రముఖులను సత్కరించడం ఆనవాయితీ. కానీ, వారితో వచ్చే చిన్నాచితకా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులను సైతం సన్మానిస్తోంది. ఇందుకోసం లెక్కకు మించి శాలువాలను వృథా చేస్తోంది.

ఏటా వందమందికిపైగా వీఐపీల రాక.. కొండగట్టులోని శ్రీ ఆంజనేయస్వామి దర్శనం కోసం ఏటా 100 మందికిపైగానే వీఐపీలు తరలివస్తుంటారు. వారు స్వామివారిని దర్శించుకుని వెళ్లంటారు. ఈసమయంలో ఆలయ అధికారులు ప్రముఖులను శాలువాలు, కండువాలతో సన్మానిస్తున్నారు. అయితే, స్వామివారి దర్శనం కోసం వచ్చే ప్రముఖులు ఒకరిద్దరు ఉంటే.. వారివెంట చిన్నాచితకా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఒక్కోసారి అధికారులూ లెక్కకు మించి ఉంటున్నారు. కొందరి పర్యటనలో 25 మంది - 30 మంది వరకు ఉంటే.. మరికొందరి వెంట ఆ సంఖ్య రెట్టింపుకన్నా అధికంగానే ఉంటోంది. కరోనా సమయంలోనూ ఒకరిద్దరు రావాల్సి ఉండగా, పదుల సంఖ్యలో హాజరవడం విస్మయం కలిగించింది. ప్రముఖులు పూజలో కూర్చుండగానే వారి అనుయాయులూ అనుసరిస్తున్నారు. ఎంతైనా ప్రముఖులతోనే వచ్చారు కదా, వారిని కూడా సత్కరించకుంటే వీఐపీలు ఏమనుకుంటారోనని మొహమాటానికి గురవుతున్నారు అధికారులు. దీంతో ప్రముఖుల వెంట వచ్చిన అనధికారులను సైతం శాలువాలు, కండువాలతో సన్మానిస్తున్నారు. అంజన్న దర్శనం కోసం క్యూలైన్లలో వెళ్తున్న భక్తులు తాగునీటి సౌకర్యంలేక తపిస్తున్నారు. అనధికారులకు వెచ్చిస్తున్న సొమ్ముతో క్యూలైన్లలో తాగునీటి సౌకర్యం కల్పిస్తే సమస్య పరిష్కారమవుతుందని కొందరు అధికారులు భావిస్తున్నా.. ఆ దిశగా చర్యలు తీసుకునే నాథుడే లేకపోవడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత, బ్రాండ్‌ను బట్టి ఒక్కో శాలువా రూ. 25-200 వరకు ధర ఉంటుంది. అయితే, కేవలం ప్రముఖులనే సన్మానిస్తే అంజన్న ఆలయంపై ఏటా సుమారు రూ.లక్ష వరకే ఉంటుందని అంచనా. కానీ, అనధికారులనూ సన్మానిస్తుండడంతో శాలువాలు, కండువాలు అధికంగా వినియోగించాల్సి వస్తోంది. తద్వారా అంజన్నపై ఏటా రూ.3లక్షల వరకు భారం పడుతోంది. ఇదంతా భక్తుల ద్వారా ఆలయానికి సమకూరిన సొమ్మే. దీనిని ఇష్టం వచ్చిన వారికి వెచ్చించడం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

## బొజ్జ కరగాలంటే..?

ఎక్కువ సేపు కూర్చుంటే... పొట్ట ముందుకు సాగి కొవ్వుతో ఉబ్బిపోతుంది. నడుం చుట్టూకొవ్వు పేరుకుంటుంది. ఈ ఆరు చిట్కాలు పాటించి కొవ్వు కరిగించుకోమని డాక్టర్లు చెబుతున్నారు. షుగర్ ఉన్న ఆహారాలు తింటే బరువు పెరుగుతారు. అందులోని ఫ్రక్టోజ్ పొట్టలో కొవ్వు తయారయ్యేలా చేస్తుంది. లివర్ కూడా దెబ్బతింటుంది. కాబట్టి... వీలైనంతవరకు పంచదారను తగ్గించేయండి. పంచదార ఉండే డ్రింగ్స్, చాక్లెట్లు, ఐస్‌క్రీమ్లు, టెట్రా జ్యూస్, బిస్కెట్లు, కేకులు, డెసెర్టుల వంటివి తగ్గించేయండి. ప్రోటీన్ అనేది వేడిగా ఉంటుంది. ప్రోటీన్ ఉండే ఏ పదార్థం తిన్నా బాడీలో వేడి పెరుగుతుంది. దాంతో కొవ్వు ఐస్‌క్రీమ్‌లా కరుగుతుంది. కాబట్టి ప్రోటీన్ ఉండే పప్పులు, బద్దలు, బాదం వంటివి తీసుకోండి. అయితే ప్రోటీన్‌తో జాగ్రత్తగా ఉండాలి. మరీ ఎక్కువైతే వేడి చేసి గొంతులో గరగర వచ్చి ఆ తర్వాత జలుబు, దగ్గు వంటివి మొదలవుతాయి. కాబట్టి బ్యాలెన్స్‌డ్‌గా ప్రోటీన్ తీసుకోవాలి. ఏమీ చెయ్యకుండా బరువు తగ్గడం సాధ్యం కాదు. కాబట్టి వీలైనన్ని పనులు చెయ్యండి. ఇందుకోసం పార్కులకో, జిమ్ములకో వెళ్లక్కర్లేదు. ఇంట్లోనే చెయ్యాల్సిన పనులు చాలా ఉంటాయి. బూజు దులుపుకోవచ్చు, టీవీలు, ఫ్రిజ్‌లను తుడవొచ్చు, మొక్కలు, గార్డెన్ పని చెయ్యవచ్చు, నీళ్లు పట్టొచ్చు, బట్టలు ఉతుక్కోవచ్చు, గదులు క్లీన్ చేసుకోవచ్చు, కారు తుడుచుకోవచ్చు,... ఇలా మన ఇంట్లో పనులు మనం చేసుకుంటే సరిపోతుంది... పైగా ఇలా చేస్తే చాలా త్వరగా కొవ్వు కరిగిపోతుందని డాక్టర్లు చెబుతున్నారు. ఇలా చేస్తూనే... పిండి పదార్థాలు తక్కువగా తీసుకుంటే మంచిదంటున్నారు. ఫైబర్ అంటే పీచు పదార్థం. జామకాయల లాంటి వాటిలో ఉంటుంది. మనం తినే ఆకు కూరలు, కూరగాయల్లో ఉంటుంది. ఇది బాగా తింటే కొవ్వు కరిగేలా చేస్తుంది. ఫైబర్ వల్ల చాలా ఉపయోగాలున్నాయి. పొట్టలో అంతా క్లీన్ చేయడంలో ఇది బాగా పనిచేస్తుంది. కాబట్టి ఫైబర్ బాగా లభించే ఆహారం ఎక్కువ తినాలి.నడవడం, స్విమ్మింగ్ చెయ్యడం, వేగంగా నడవడం వంటివి కూడా పొట్టను తగ్గిస్తాయి. వీలు చూసుకొని రోజూ ఉదయం లేదా సాయంత్రం వేళ ఓ గంట నడిచేలా ప్లాన్ వేసుకోండి. వీలైతే రన్నింగ్ కూడా చెయ్యండి. ఒకేసారి కొవ్వు కరిగిపోవాలని అనుకోవద్దు. అలా ఎప్పుడూ జరగదు. నెమ్మదిగానే కరుగుతుంది. అలాగే కరగనివ్వాలి. అదే ఆరోగ్యానికి మంచిది కూడా. నీరు తాగాలి అనే విషయం మనకు గుర్తుండదు. పనుల్లో పడి మర్చిపోతాం. డాక్టర్లేమో అదే విషయాన్ని పదే పదే చెబుతారు. పని చేసే చోట ఓ బాటిల్లో నీరు ఉంచుకొని కనీసం రెండు గంటలకు ఓసారైనా తాగుతూ ఉండాలి. అలా ప్రతి 25 కేజీల బరువుకూ లీటర్ నీరు తాగాలి. సపోజ్ మీరు 50 కేజీల బరువు ఉంటే... రోజూ 2 లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలి. మీరు 75 కేజీల బరువు ఉంటే కనీసం 3 లీటర్ల నీరు రోజుకు అవసరం. ఇవన్నీ సింపుల్ టిప్పే... జాగ్రత్తగా ఫాలో అయితే కచ్చితంగా కొవ్వు కరిగిపోతుందని డాక్టర్లు చెబుతున్నారు.

## కొవిడ్‌ను కనిపెట్టే గ్రాఫీన్ టెస్ట్



విస్తృతంగా విజృంభించే కొవిడ్ కట్టడి కోసం, సత్వర ఫలితాన్ని అందించే కరోనా పరీక్షలు అవసరం. అందుకోసం ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు, ప్రయోగాలు జరుగుతూ ఉన్నాయి. తాజాగా గ్రాఫీన్‌తో కరోనా వైరస్‌ను గుర్తించే వినూత్న ప్రయోగ ఫలితం ఒకటి వెలుగులోకి వచ్చింది. యూనివర్శిటీ ఆఫ్ ఇల్లినాయిస్, షికాగోకు చెందిన పరిశోధకులు సార్స్ సిఒవి - 2 వైరస్‌ను గుర్తించే గ్రాఫీన్‌ను కనుగొన్నారు. తమ ప్రయోగాల్లో పోస్టల్ స్టాంప్‌లో వెయ్యో వంతు పలుచగా ఉండే గ్రాఫీన్ షీట్లను యాంటీబాడీలతో కలిపి రూపొందించారు. ఇవి కరోనా వైరస్ స్పైక్ ప్రొటీన్‌ను కనిపెట్టగలుగుతాయి. ఈ షీట్లను కరోనా సోకిన, సోకని వ్యక్తుల లాలాజలంతో కలిపి పరీక్షించారు. కరోనా సోకిన వ్యక్తి లాలాజలం తగిలినప్పుడు ఈ గ్రాఫీన్ షీట్లలో అటామిక్ లెవల్ వైబ్రేషన్స్ పెరుగుతున్నట్టు వీరి దృష్టికి వచ్చింది. వైబ్రేషన్స్‌లో చోటుచేసుకున్న మార్పులను కొలవడం కోసం పరిశోధకులు రామన్ స్పెక్ట్రోమీటర్‌ను ఉపయోగించారు. ఇలా గ్రాఫీన్ షీట్ల సహాయంతో కరోనా వైరస్‌ను కేవలం ఐదు నిమిషాల్లోనే కనిపెట్టవచ్చని పరిశోధకులు అంటున్నారు. ఈ పరిశోధన వివరాలు అమెరికన్ కెమికల్ సొసైటీ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. కొవిడ్‌కు శాశ్వత అడ్డుకట్ట వేయాలంటే, కొవిడ్, ఇతరత్రా కొవిడ్ వేరియెంట్లను సత్వరం గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి తాజా పరిశోధన కొవిడ్ అడ్డుకట్టకు తోడ్పడవచ్చు.

## పక్షులు ఎలా, ఎందుకు పొదుగుతాయి?




కోళ్ళు మొదలగు తదితర పక్షులన్నీ వాటి గుడ్ల మీద కూర్చోవడం మనకు తెలుసు. అలా గుడ్ల మీద కూర్చుని వాటికి వెచ్చదనాన్ని కల్పించడాన్నే పొదగడం అంటారు. పక్షులు పొదగడం అంటే గుడ్డులో ఉండే పిండం సజీవంగా ఉండి అది పిల్ల రూపంలో బయటకు రావాలంటే దానికి తేమ, వెచ్చదనం, ఆహారం, గాలి అవసరం. తల్లి నుంచి గుడ్లకు వెచ్చదనంతో బాటు రక్షణ కూడా లభిస్తుంది. గుడ్డు పెంకుమీద కంటికి కనిపించనంత సూక్ష్మ రంధ్రాలు ఉంటాయి. ఈ సూక్ష్మ రంధ్రాల ద్వారా గుడ్డు లోపలి పిండం గాలి పీల్చుకోగలుగుతుంది. ఇక గుడ్డులోని తెల్లసొన తేమను, పచ్చసొన ద్వారా ఆహారాన్ని గ్రహించిన పిండం నిర్ణీత సమయం తరువాత గుడ్డుపైన ఉండే పెంకును పగుల గొట్టుకుని మెల్లగా పిల్ల బయటకు వస్తుందన్నమాట. కోడి గుడ్డు పిల్లగా పరివర్తనం చెందడానికి కనీసం 21 రోజులు పడుతుంది.

## యోగా మానసిక దృడత్వానికి ఓ అద్భుత ప్రక్రియ..!

యోగా మాన జీవన గమానికి ఓ శక్తి లాంటిది. వయసుతో సంబంధం లేకుండా యోగా చేస్తుంటారు. యోగా ఆసనాల వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. శారీరక దృఢత్వంతో పాటుగా యోగా వల్ల శరీరంలో జరిగే జీవ క్రియలను సరి చేస్తుంది. మన మీద మనకు నియంత్రణ రావాలంటే.. మన శరీరం మనం చెప్పినట్టు నడుచుకోవాలంటే మనసు యోగా మీద పెట్టాల్సిందే. యోగా వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. యోగా ఆసనాల వల్ల మనిషి యొక్క లోపల, బయట అవరోధాలను నిర్మూలించగలుగుతాడు. యోగా మానసిక శక్తిని ఇస్తుంది. ఒకప్పుడు పెద్ద వాళ్లు ఇళ్లలో యోగా చేసి తమ పిల్లలకి మనవళ్లకి, మనవరాళ్ల చేత చేపించే వారు కాని ఇప్పుడు అలాంటిది ఏమి లేకుండాపోతుంది. ఒకప్పుడు ఆరు బయట అరుగు మీద స్కూల్ కు వెళ్తూ అమ్మమ్మ, తాతయ్యలకు ముద్దు పెట్టి మరి స్కూళ్లకు వెళ్లే వారు కాని ఇప్పుడు వారొక చోట చదువులు మరొక చోట అయ్యే సరికి అమ్మమ్మ, తాతయ్యలు ఇంటికి వచ్చి వెళ్లే గెస్టుల్లా మారిపోయారు.

వారే రావడం కుదరని ఈ టైం లో వారు పిల్లలకు మిగతా విషయాలను నేర్పించడం ఎలా సాధ్యమవుతుంది. ఆరోజుల్లో ప్రతి ఒక్కరు యోగా చేసే వారు. వాళ్లకి తెలిసిన యోగాని తమ పిల్లలకు, మనవలు, మనవరాళ్లకు నేర్పించాలని అనుకోవడం లేదు. యోగా అనేది జీవ ప్రక్రియను సరిగా ఉంచేందుకు ఉపయోగపడే ఓ అద్భుతమైన క్రియ.



యోగా ఆసనాల వల్ల శారీరక, మానసిక దృడత్వాన్ని పొందుతారు. క్రమం తప్పకుండా యోగా చేస్తే మనకు తెలియకుండానే మన మార్పుని గమనించవచ్చు. యోగా వల్ల మనుషులకు ఉన్న రోగాలు నయమవడమే కాకుండా ముందస్తు చర్యగా శరీరానికి కావాల్సిన రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. యోగా చేస్తే మనలోని మార్పులను మనమే గమనించవచ్చు. ప్రతి విషయాన్ని.. ఆలోచించే తీరు అన్ని యోగా వల్ల మారుతాయి.

## టెన్షన్ తగ్గాలంటే ఇలా చేయండి..?



కరోనా మహమ్మారి వచ్చాక చాలామందికి మానసిక ప్రశాంతత లేకుండా పోయిందని చెప్పవచ్చు. మహమ్మారి టెన్షన్ కి తోడుగా ఉద్యోగ సమస్యలు, డబ్బు, వ్యాపార సమస్యలు, కుటుంబ సమస్యలు చాలా మందిని బాధిస్తున్నాయి. దీంతో ఒక్క రోజు కూడా బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. స్వచ్ఛమైన గాలి అందడం లేదు. దీంతో మానవుల్లో కోపం, చిరాకు, ఇతర ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి. వీటిని తగ్గించుకోకపోతే నేరాలకు దారితీస్తాయి. వీటి నుండి బయటపడాలంటే సహజమైన ఎక్సర్సైజులు, యోగా చేయాలి. దీనివల్ల ఒత్తిడి పెంచే హార్మోన్ల విడుదలను తగ్గిస్తాయి. ఎక్సర్సైజ్ చేయడం వల్ల ఎన్ఫోర్పిను హార్మోన్ విడుదలై మెదడుకు ఎక్కువ మొత్తంలో ఆక్సిజన్ ఉన్న రక్తాన్ని చేరవేస్తుంది. అలాగే మెదడులో గమ్మ - అమైనోబ్యూటీరిక్ యాసిడ్ ను ఎక్కువగా ఉత్పత్తి చేసి ఒత్తిడి నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది. ఆవేశం, ఆత్రుత వంటివి ఎప్పటికైనా ప్రమాదకరమే.. మనపై మనకు కంట్రోల్ ఉండాలి. ఆసనాలు వేయడం వల్ల మనలో కోపం, ఉద్రేకం తగ్గిస్తాయి. నిద్ర బాగా పట్టేలా చేసి, పాజిటివ్ ఆలోచనలను పెంచటానికి తోడ్పడతాయి. దీంతో ఒత్తిడి సమయంలో టెన్షన్ పెంచుకోకుండా నిలకడతో ఉండగలుగుతారు. ఊపిరి ఎలా పీల్చులో, శరీరానికి ఆక్సిజన్ ఎక్కువ ఎలా పంపాలో ప్రాణాయామం ఆసనం ద్వారా తెలుస్తుంది. దీనివల్ల రక్తనాళాల్లో ఆక్సిజన్ లెవెల్ పెరుగుతుంది. ఆస్తమా లక్షణాలను తగ్గిస్తాయి. దీంతో మానసికంగా ఫిట్ అవుతారు. బ్రిడ్జి ఫోజ్.. దీన్ని సేతు బంధాసనం అంటారు. ఈ ఆసనం మానవ శరీరంలో రక్తప్రసరణను వేగవంతం చేస్తుంది. ఈ మనలోని ఆత్రుత, మదనపడేతత్వాన్ని అదుపులో ఉంచుతుంది. కాళ్లు, వెనక భాగం మరింత చక్కగా సాగి నిద్ర బాగా పట్టేలా చేస్తుంది. ఒంటే ఆసనం.. ఈ ఆసనం వేసినప్పుడు మనలో ముఖ్యంగా ఒత్తిడి తగ్గిపోతుంది. ఒక్కసారిగా శరీరంలో రక్త ప్రసరణ వ్యవస్థ చురుగ్గా తయారవుతుంది. మెదడుకు ఆక్సిజన్ సప్లై పెరుగుతుంది. దీనివల్ల మనసు ఆహ్లాదంగా తయారై ప్రశాంతంగా ఉంటాం. బాణాసనం.. ఈ ఆసనం అనేది మన నాడీ వ్యవస్థను కాపాడుతుంది. దీంతోపాటు సోషరసం క్రమబద్ధీకరించినట్లు అవుతుంది. ఈ ఆసనం వేయడం వల్ల నాడీ వ్యవస్థపై ఒత్తిడి తగ్గి ప్రశాంతంగా ఉంటుంది.



# సినిమా



## నిహారిక సినిమా నాయిక..



2024లో విడుదలై విమర్శకుల ప్రశంసలతోపాటు బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అయిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. యూత్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించిన ఈ చిత్రం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అందించిన గద్దర్ అవార్డ్స్‌లో జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డుని సొంతం చేసుకుంది. అలాగే చిత్ర దర్శకుడు యదు వంశీకి ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా కూడా అవార్డ్ వచ్చిన విషయం తెలిసిందే. తొలి ప్రయత్నంలోనే అందరినీ మెప్పించిన ఈ సక్సెస్‌ఫుల్ బ్యానర్‌లో ఇప్పుడు రెండో సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందనున్న రెండో సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. 'మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్' చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సోలో హీరోగా ఆయన నటిస్తున్న తొలి సినిమా ఇదే. గతంలో నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. ఈ చిత్రంలో సంగీత్ శోభన్ సరసన హీరోయిన్‌గా నయన్ సారిక నటిస్తుంది. 'ఆరు, క' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన ఆమె పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ నిర్మించిన జీ5 'హలో వరల్డ్', సోనీ లివ్ 'బెంచ్ లైఫ్' వంటి వెబ్ సిరీస్‌లతో తెలుగుకి పరిచయం అయ్యారు. ఇంకా ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శీను, సుఖ్వీందర్ సింగ్, అరుణ భిక్షు తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. నిహారిక కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రానికి మానస శర్మ కథ అందించగా, మహేష్ ఉప్పల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు.

## మహేష్ బాబు సినిమాలో బిగ్ బాస్ బ్యూటీ !

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో సినిమాలో చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమా భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో మహేష్ బాబు డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడు. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే ఈ సినిమాలో మరికొంతమంది స్టార్ హీరోలు కూడా నటిస్తున్నారు. ఈ సినిమాను పాన్ వరల్డ్ మూవీగా తెరకెక్కిస్తున్నాడు రాజమౌళి. ఇదిలా ఉంటే ఇప్పుడు మహేష్ బాబుకు సంబంధించిన వార్త ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. మహేష్ బాబు సినిమాలో బిగ్ బాస్ బ్యూటీ నటించింది. ఆమె ఎవరో తెలుసా.? బిగ్ బాస్ హౌస్ లో తన ఆటతో ఆకట్టుకుంది హాట్ బ్యూటీ అశ్విని. బిగ్ బాస్ హౌస్ లో తన ఆటతో పాటు గ్లామర్ పరంగాను ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అశ్విని. ఇక ఈ ముద్దుగుమ్మ బిగ్ బాస్ హౌస్ లోకి రాక ముందు ఎక్కువ మందికి తెలియదు. ఆమె పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించింది. సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలోనూ అశ్విని నటించింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఆ సినిమా మరేదో కాదు. సరిలేరు నీకెవ్వరు. మహేష్ బాబు హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో హీరోయిన్ గా రష్మిక నటించింది. అయితే రష్మిక అక్క పాత్రలో అశ్విని నటించింది. రష్మిక పెద్దక్క పాత్రలో హరితేజ నటించగా.. రెండో అక్కగా నటించింది అశ్విని శ్రీ. ఈ సినిమాలో ట్రైన్ ఎపిసోడ్ హైలైట్ అనే చెప్పాలి. ఆ సీన్ లో అశ్విని కనిపిస్తుంది. ఈ విషయాన్నీ చాలా మంది నోటీస్ చేసి ఉండరు. ఇప్పుడు అశ్విని బిగ్ బాస్ పుణ్యమా అని క్రేజ్ తెచ్చుకోవడంతో ఆమె నటించిన సినిమా సీన్స్ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు నెటిజన్స్. ఇక ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. హాట్ హాట్ ఫోటోలు వీడియోలతో కుర్రకారును కవ్విస్తుంది అశ్విని. ఈ వారం నామినేషన్స్ అశ్విని కూడా ఉంది.



## చెత్తగా నటించావ్.. పోయి మానిటర్‌లో చూస్కోపో అని తిట్టడంతో ఏడ్చేశా..



విమర్శలు అందుకోని సెలబ్రిటీలు ఉండరు. ఏదో ఒక సందర్భంలో, ఏదో ఒక సినిమా రూపంలో వారు విమర్శలపాలవుతూనే ఉంటారు. హీరోయిన్ కీర్తి సురేశ్ కూడా అలా తిట్లు తినే ఇక్కడివరకు వచ్చిందట! ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ఉప్పు కప్పురంబు. సుహాస్ కీలక పాత్ర పోషించిన ఈ మూవీ అమెజాన్ ప్రైమ్‌లో జూలై 4న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో కీర్తి సురేశ్ తనను బాధపెట్టిన ఓ సంఘటనను చెప్పుకొచ్చింది.

### ఇప్పటికీ బాగా గుర్తు

కీర్తి మాట్లాడుతూ.. ప్రియదర్శన్ సర్ డైరెక్ట్ చేసిన మలయాళ చిత్రం(గీతాంజలి)తో కథానాయికగా నా జర్నీ మొదలైంది. అప్పుడు జరిగిన ఓ సంఘటన నాకు చాలా బాగా గుర్తుంది. ఓ సన్నివేశం షూటింగ్ అయ్యాక.. ఎంత చెత్తగా చేశావో తెలుసా? వెళ్లి మానిటర్ చూసుకోపో అని తిట్టాడు. నాకు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. నాకు అది మొదటి సినిమా కావడంతో ఏడ్చేశాను. ఆయన అందరినీ అలానే అనేస్తాడు. ఆయన కూతురు, నటి కళ్యాణి ప్రిదయర్శన్‌ను కూడా అలాగే తిట్టేవాడు.

### అంతదాకా తెచ్చుకోను

కానీ ఉప్పుకప్పురంబు డైరెక్టర్ అని శశి మాత్రం నటీనటులకు చాలా స్వేచ్ఛ ఇస్తాడు. ఈయన ఆవేశంతో తిట్టేవరకు పరిస్థితులు చేయిదాటిపోనివ్వను. అప్పటికే ఆయన చెప్పిన సీన్‌లో బాగా నటిస్తాను. ఇంకో విషయమేంటంటే.. ఈ డైరెక్టర్ మంచి నటుడు కూడా! చాలామంది డైరెక్టర్లు చెప్తారంతే.. కానీ ఈయన ఎలా యాక్ట్ చేయాలని చేసి చూపిస్తాడు అని కీర్తి సురేశ్ చెప్పుకొచ్చింది. గీతాంజలి చిత్రంతో హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టిన కీర్తి సురేశ్.. తెలుగులో నేను శైలజ, నేను లోకల్, మహానటి, రంగ్‌దే, దసరా, సర్కారువారిపాట వంటి పలు చిత్రాల్లో నటించింది. కల్కి 2898 ఏడీ చిత్రంలో ప్రభాస్ వాడే కారుకు వాయిస్ ఓవర్ ఇచ్చింది.



## ఎస్.జె.సూర్య దర్శకత్వంలో 'కిల్లర్'

దాదాపు పది ఏళ్ల విరామం తర్వాత మళ్లీ దర్శకుడిగా రీఎంట్రీ ఇవ్వడానికి ఎస్.జె. సూర్య సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో రూపొందు తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'కిల్లర్'. ఈ చిత్రంలో ఆయన హీరోగానే కాకుండా కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ కూడా సమకూరుస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ గొకులం మూవీస్ (గోకులం గోపాలన్ నేతృత్వంలో) ఎస్‌జె సూర్య సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తెలుగు, మలయాళ, కన్నడ తదితర భాషలలో విజయవంతమైన చిత్రాలను నిర్మించిన గొకులం మూవీస్ ఈ సినిమాతో తమిళ సినీ రంగంలోకి ఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా వి.సి.ప్రవీణ్, బైజు గోపాలన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కృష్ణమూర్తి వ్యవహరిస్తున్నారు. 'వాలి', 'ఖుషీ', 'న్యూ' వంటి క్లాసిక్ హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన ఎస్‌జె సూర్య ఈ సినిమాకు భారీ తారాగణాన్ని తీసుకొస్తున్నారు. అంతే కాదు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఐదు భాషలలో విడుదల కానున్న ఈ చిత్రం శుక్రవారం పూజా కార్యాక్రమాలతో ప్రారంభమైంది. హీరో కార్తీ హాజరై టీమ్‌ని అభినందించారు. 'కిల్లర్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకునే స్థాయి సినిమా ఇవ్వాలనే సంకల్పం మాది. దేశవ్యాప్తంగా ప్రతిభ గల నటులు, సాంకేతిక నిపుణుల భాగస్వామ్యంతో ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయే చిత్రంగా రూపొందించబోతున్నాం' అని నిర్మాతలు తెలిపారు.

# అన్న మృతి పై తోబుట్టువుల అనుమానం



వలిగొండ జూన్ 29(వుదయం ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి కి చెందిన సరికొండ శ్రీను ను (50) వలిగొండకు చెందిన ఊర్మిళ పది సంవత్సరాల క్రితం వివాహం చేసుకొని వలిగొండ లోనే నివాసం ఉంటున్నారు. ఈ నెల 9వ తేదీన సరికొండ శీను మృతి చెందాడు. అతని మృతి పట్ల శ్రీను తోబుట్టువులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. శ్రీను మృతదేహంపై గాయాలు ఉన్నాయని,శ్రీను భార్య ఊర్మిళనే హత్య చేసినట్టు అనుమానం ఉందని తోబుట్టువులు పల్లవి, సమ్మక్క, బోడాలు సారయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. అన్న శ్రీను మృతికి కారకులైన ఊర్మిళ ఆమెకు సహకరించిన వారికి శిక్ష వేసి మాకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఈ విషయం పై ఉన్నతాధికారులు చౌటుప్పల్ ఏసీబీ మధు సూదన్ రెడ్డికి కూడా ఫిర్యాదు చేసినట్లు వారు చెప్పారు.

**ఎస్ ఐ వివరణ**

ఈ విషయంపై స్థానిక ఎస్ఐ యుగేందర్ ను వివరణ కోరగా కేసు నమోదు చేశామని, ఫోరెన్సిక్ రిపోర్టు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.


# కత్తిపోట్ల కలకలం...



కోరుట్ల జూన్ 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ రవీంద్రా రోడ్ లో ఆదివారం పాత కక్షలతో ఇట్యాల సత్యనారాయణ అనే వ్యక్తిని ఇల్లుటపు గంగా నర్సయ్య అనే వ్యక్తి ని కత్తితో పొడవగా తీవ్రగాయం అయింది బాధితున్ని వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సంఘటన స్థలాన్ని కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తన బృందంతో కలిసి సందర్శించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# బిజెపి మండల నూతన కార్యవర్గ ఏర్పాటు...

**ఇట్టి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుంది...**
**భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి**


భారతీయ జనతా పార్టీ

మల్యాల మారుతి
మండల అధ్యక్షులు
సెల్: 9959810053

తేది:- 29/06/2025

[illegible]

Maruthi Malyala

కోరుట్ల జూన్ 29 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ కార్యవర్గాన్ని కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆదేశానుసారం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు మారుతి తెలిపారు ఉపాధ్యక్షులుగా ఆల్గోట్ ప్రమోద్ దండిక లింగం దయ లక్ష్మి జిల్లా సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా నరెడ్ల రవీందర్ రెడ్డి గడ్డం జీవన్ రెడ్డి కార్యదర్శులుగా కరిపిరమ పల్లె గంగాధర్ యాటకర్ల అశోక్ దేశవేని సునీల్ కోశాధికారిగా ఓడ్డాటి సునీల్ 33 మంది కార్యవర్గ సభ్యులను నియమించడం జరిగిందని ఇట్టి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని మల్యాల మారుతి తెలిపారు

# అత్యంత వైభవంగా జగన్నాథ రథయాత్ర...

**హరే రామ హరే రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ హరే హరే నామస్మరణతో మారు మ్రోగిన కోరుట్ల పట్టణం...**





కోరుట్ల జూన్ 29 (వుదయం ప్రతినిధి) బలబద్ర సుభద్రా సమేత శ్రీ జగన్నాథ రథయాత్ర కోరుట్ల పట్టణంలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు శ్రీమాన్ నరహరి ప్రభుజి నేతృత్వంలో మెట్పల్లి మండల పెద్దాపూర్ ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి రథయాత్ర స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మొదలై నంది చౌరస్తా కొత్త బస్టాండ్ మీదుగా కార్గిల్చావ్ గాంధీ రోడ్ నుండి తిరిగి వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు సాగింది వ్యక్తి రథయాత్ర అధ్యంతం హరే రామ హరే రామ రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ శ్రీకృష్ణ నామస్మరణతో కోరుట్ల పట్టణం మారు మ్రోగింది ఈ సందర్భంగా భక్తులు విన్యాసాలు చేస్తూ కృష్ణ నామస్మరణతో భక్తి పారవశ్యంలో మునిగిపోయారు

# మెగా జాబ్ మేళా...

75 కంపెనీల చెందిన ప్రతినిధులు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు...
జాబ్ మేళాలో 1756 మంది విద్యార్థులు హాజరు...
556 మంది యువతకు ఉపాధి అవకాశాలు...
ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల జూన్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో జాబ్ మేళా నిర్వహించారు ఇట్టి జాబ్ మేళాలో 556 మంది కోరుట్ల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు నవతరం యువతరం చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు ఆడవాళ్ళు మగవాళ్ళు అని భేదం లేకుండా ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను చాటుకుని ఉద్యోగాలు రాణించాలని తెలిపారు స్థానిక కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో 1756 మంది విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నవతరం యువతరం చేతిలోనే ఉందని ఆడవాళ్లు మగవాళ్ళు అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను చాటుకొని ఉద్యోగాల్లో రాణించాలని కోరారు పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా ద్వారా 556 మంది యువతకు ఉపాధి కల్పించడం జరిగిందని తెలంగాణలో యువతరం గలం ఎత్తితేనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు కొత్త తరం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రాఖ్యాతులు గడించేలా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం అన్నారు యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని తమ స్కిల్స్ ను ఉపయోగించి దేశ పున్న నిర్మాణానికి అవసరమైన మేదోసంపత్తిని పెంపొందించుకోవాలని కోరారు జాబ్ ప్రొఫైల్ రోజురోజుకు మారిపోతున్నాయని కృత్రిమ మేదస్సు ద్వారా సరికొత్త ప్రపంచం ఆవిష్కరణం కానుందని తెలిపారు. 30 ఏళ్ల క్రితం చైనా ఇండియా స్థూల ఉత్పత్తి లో తలసరి ఆదాయం సరి సమానంగా ఉండేవన్నారు కాలక్రమేనా చైనా అభివృద్ధి చెందిన దేశంగా వృద్ధి సాధించింది అన్నారు భారతదేశము అభివృద్ధి చెందుతున్న దేశం గానే మిగిలిపోయింది అని పేర్కొన్నారు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం అభివృద్ధి చెందాలంటే మహిళలు విద్య వైజ్ఞానిక ఉద్యోగ రంగాల్లో రాణించాలన్నారు జాబ్ మేళాలో ఏ ఉద్యోగం సాధించిన జాయిన్ కావాలని హైదరాబాదులో మహిళలకు ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలని సాయం అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సంజయ్ హామీ ఇచ్చారు తొలిమెట్టు నుంచే మల్లి మెట్టుకు చేరుకుంటామని ఉన్నత ఉద్యోగంలో స్థిరపడేందుకు ఉద్యోగ అనుభవం దోహదం చేస్తుందని తెలిపారు 75 కంపెనీలకు చెందిన ప్రముఖులు ప్రత్యేకంగా స్టార్స్ ఏర్పాటు చేసి కేటగిరీల వారిగా ఉద్యోగ యువతకు ఇంటర్వ్యూ నిర్వహించి ఐటి ఫార్మా ఫైనాన్స్ బ్యాంకింగ్ రంగాలకు చెందిన కంపెనీలు జాబ్ మేళాలో పాలుపంచుకున్నాయన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీకి కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు వివిధ కంపెనీల ప్రతినిధులు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు

# జులై 1నుండి పాలెం డిగ్రీ కళాశాలలో ఎప్ సెట్ ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ దృవపత్రాల పరిశీలన

**కౌన్సిలింగ్ చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు**



నాగర్ కర్నూల్ జూన్ 29(వుదయం ప్రతినిధి)జులై 1 నుండి 4 వరకు జిల్లాలోని

బిజినపల్లి మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(ఎ)లో ఎప్ సెట్- 2025 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ధృవపత్రాల పరిశీల ప్రారంభమవుతుందని ఆ కళాశాల ప్రిన్సిపల్, కౌన్సిలింగ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఎప్ సెట్- 2025 ప్రవేశ పరీక్ష రాసి అర్హత సాధించిన విద్యార్థులు ఆన్లైన్ లో స్లాట్ బుక్ చేసుకుని ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాలని తెలిపారు. ఈ దృపత్రాల పరిశీలనకు హాజరయ్యే విద్యార్థులు ఎప్ సెట్ 2025 ర్యాంక్ కార్డు, ఆధార్ కార్డు, ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హతల సర్టిఫికెట్, ఎస్ ఎస్ సి మార్కుల మెమో,4 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు బోనఫైడ్ సర్టిఫికెట్లు, టిసి, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కులం ధ్రువీకరణ పత్రం, స్థానిక ధ్రువీకరణ పత్రం అన్నీ రెండు జతల జిరాక్స్ పత్రాలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు తమ వెంట తీసుకురావాలని తెలిపారు.ఈ దృవపత్రాల పరిశీలన జులై 4 వరకు కొనసాగుతుందని అన్నారు.

# చెంగల సురేష్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటాం..

వర్ధన్నపేట ,జూన్ 29 ( వృదయం ప్రతినిధి ):మండలం కట్ర్యాల గ్రామం లో తాటి చెట్టు పై నుంచి పడి చనిపోయిన చెంగల సురేష్ గౌడ్ సంతాపసభ ఆయన స్వగృహంలో ఆదివారం నిర్వహించారు. ఈసంతాప సభకు గౌడ సంఘాల నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్,పులి మోహన్ గౌడ్, న్యాయవాది విక్రమ్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు చెంగల శ్రీనివాస్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. మొదట సురేష్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం సభలో పలువురు మాట్లాడుతూ సురేష్ గౌడ్ ఒక క్రమ శిక్షణ గల కార్యకర్తగా అంచలంచలుగా ఎదగడం అదే విదంగా గీత వృత్తిని నిర్వహిస్తూ గౌడ సంఘాలలో అంచె లంచెలుగా ఎదగడం గౌడ అభివృద్ధికి సురేష్ గౌడ్ ఎనలేని సేవలు అందించడం,చిన్న వయసులో పలువురి మన్ననలు పొందిన సురేష్ గౌడ్ మరణం తీరని లోటని, సురేష్ గౌడ్ కు ప్రభుత్వం దహన ఖర్చులు నిమిత్తం ఇచ్చే 25 వేలు, 10 లక్షలు ఎక్స్ గ్రేషియా కుటుంబానికి వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలని,గీత కార్మికుల మరణాలు ఆపాలంటే సేఫ్టీ మోకులు 33 జిల్లాలకు చెందిన గీత కార్మికులకు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే లు డా.టీ. రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్,రాష్ట్ర నాయకులు రావు పద్మ,హన్మకొండ జిల్లా అధ్యక్షులు కోలన్ సంతోష్ రెడ్డి, బీజేపీ నాయకురాలు మంజులా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రాములు పదవీ విరమణ మహోత్సవం



బెల్లంపల్లి, జూన్29 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని బారెపల్లి ప్రాథమిక పాఠశాలలో హెడ్ మాస్టర్ మాసాడి శ్రీ రాములు పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ మల్లేశం మాట్లాడుతూ 38 వసంతాల ఉపాధ్యాయ వృత్తి ప్రస్థానంలో ఎందరెందరో విద్యార్థులను జాతి గర్వించే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దిన శ్రీ రాములు విధి నిర్వహణను మించిన దేశసేవ లేదని తపించి సమయపాలన, అంకితభావంతో విధులు నిర్వహించి ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలిచారన్నారు.పీఆర్టీయు సంఘంలో అనేక పదవులు అనుభవించి,అధ్యక్షులుగా ఎనలేని సేవలందించారని అన్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య, వివిధ పార్టీల నాయకులు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు జర్నలిస్టులు సన్మానించిన వారిలో ఉన్నారు.

# అబద్దాలతో మసిబూసి మారేడు కాయ చేయాలని చూస్తున్నారు.

***-ర్యాలంపాడు రిజర్వాయర్ రిపేర్ల పై ఇంకా ఎన్ని రోజులు అబద్ధాలు చెబుతారు.***
***-సిట్టింగ్ హైకోర్టు చర్చిచే ఎంక్వయిరీ చేయించాలి..***
***-మాజీ ఎమ్మెల్యే డీకే భరత సింహారెడ్డి.***



(గద్వాల జూన్ 29 వుదయం ప్రతినిధి) ధరూర్ మండల కేంద్రంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, ర్యాలంపాడు రిజర్వాయర్ ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే భరత సింహారెడ్డి. ర్యాలంపాడు రిజర్వాయర్ పై ఇంకెన్ని రోజులు అబద్దాలు చెప్తారని మసిపూసి మారేడు కాయ చేసి అది చేస్తాం, ఇది చేస్తామంటూ రోజుకో అబద్దం చెబుతున్నారని ఆయన అన్నారు. గట్టు లిఫ్ట్ రివ్యూ మీటింగ్ వచ్చినప్పుడు ర్యాలంపాడు రిజర్వాయర్ కు రిపేర్లు చేస్తామని చెప్పిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మళ్లీ ఆరు నెలల తర్వాత వచ్చి మళ్లీ ఉత్త మాటలు చెప్పి రిపేర్లు చేస్తామంటూ కాకమ్మ కబుర్లు చెబుతున్నారని మండిపడ్డారు. ర్యాలంపాడు రిజర్వాయర్ నిర్మాణము కేవలం రెండు టీఎంసీలకు డిజైన్ చేయబడింది అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పుడు నాలుగు టీఎంసీల నీళ్లు ఆపాలన్నా, బుంగలు రిపేర్లు జరగాలన్న బండ్ మార్చాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. దీనిపై గతంలోనే తాము ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ అప్పటినుంచి మురళీధర్ రావు బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పుడు జరిగే అన్ని పరిణామాలపై గతంలోనే తాము స్పష్టంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. 300 పేజీల నివేదిక తమ దగ్గర ఉన్నదని ఇందులో ఏ ఒక్కటి అబద్ధమాన్ని తీర్చిన తాము రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. ర్యాలంపాడ్ రిజర్వాయర్ పై సిట్టింగ్ హైకోర్టు జడ్జిచే విచారణ చేయాలని డిమాండ్ చేశారు. జూరాల ప్రాజెక్టు పై నిజాలే చెప్పాను జూరాల ప్రాజెక్టుపై ముమ్మాటికి తాను మొత్తం నిజాలే మాట్లాడడం జరిగిందని, ఎవరిని భయభ్రాంతులకు గురి చేసినందుకు మాట్లాడలేదని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. లిఫ్టులు పనిచేయకపోయినా సిల్ట్ ను తొలగించామని చెప్పడం వారికే చెల్లుతుందన్నారు. స్వప్న కన్స్ట్రక్షన్ కంపెనీకి ఎలాంటి పనులు చేయకుండానే ఏటా నాలుగు కోట్లు ఇస్తున్నది వాస్తవం కాదా అనే విషయాన్ని ఆఫీసర్లు, అధికార పార్టీ నాయకులు బహిర్గతం చేయాలన్నారు. రోప్ లు తెగిపోయి నాలుగు గేట్లు ద్వారా నీళ్లు కూడా వదిలేయని పరిస్థితి ఉన్నదన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ ,బిజెపి సీనియర్ నాయకులు మిర్జాపురం రామచంద్రరెడ్డి, సంజీవ్ భరద్వాజ్, కృష్ణం రాజు, రఘు గౌడ్ తదితరులు ఉన్నారు..

# మునీర్ మెమోరియల్ ఉచిత వైద్య శిబిరానికి అశేష స్పందన



రామకృష్ణాపూర్ /జూన్ 29 (వుదయం ప్రతినిధి ) ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన సీనియర్ పాత్రికేయుడు మునీర్ యాదిలో పేరిట రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కేసిఓఏ క్లబ్ లో మాజీ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయింది. కరీంనగర్ లోని ప్రముఖ రేని హాస్పిటల్, మంచిర్యాల మేడి లైఫ్, శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరంలో పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. వైద్య పరీక్షలో సమస్యలు ఉన్న వారికి ఉచిత మందులు ఇవ్వడంతో పాటు అధిక సమస్యలు ఉన్నవారు ఆరోగ్య శ్రీ కార్డు, లేదా ఇన్సూరెన్స్ ఉన్నవారు తమ యొక్క ఆసుపత్రి యాజమాన్యం వారికి పూర్తి వివరాలు ఇవ్వాలని ప్రత్యేక వైద్య నిపుణులు సూచించారు.

ఈ వైద్య శిబిరంలో షుగర్, బీపీ, ఈసీజీ, 2డిఈకో, కంటి పరీక్షలు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో పట్టణ ఎస్సై రాజశేఖర్, కమిషనర్ రాజు తో పాటు పుర రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.